సప్తగిరి రియల్ ఎస్టేట్

న్యూస్-9®
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com

సప్తగిరి శ్రీనిలయ చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్

సంపుటి : 19 | సంచిక : 125 | వెల : 4 | ఆదివారం 20 ఏప్రిల్ 2025 | www.news9-india.com | హైదరాబాద్ | విశాఖపట్నం | పేజీలు : 12



- ఢిల్లీ పరిస్థితులు చూసి గుణపాఠం తెచ్చుకోవాలి
- మూసీరివర్ ఫ్రంట్ అభివృద్ధికి కొందరు అడ్డు
- జపాన్ తెలుగు సమాఖ్య సదస్సులో సిఎం రేవంత్

## అభివృద్ధిలో ప్రపంచంతోనే
# తెలంగాణ పోటీ

హైదరాబాద్,ఏప్రిల్19: అభివృద్ధిలో ప్రపంచంతోనే తెలంగాణ పోటీ అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రస్తుతం జపాన్ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్.. శనివారం జపాన్ తెలుగు సమాఖ్య కార్యక్ర మంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అన్ని రంగాల్లో తెలంగాణ అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. తెలంగాణ అభివృద్ధిలో జపాన్‌లోని తెలుగు వారు భాగం కావాలని పిలుపుని చ్చారు. తెలంగాణలో ఐటీ, ఫార్మా రంగంలో ప్రగతి సాధించామని.. రాష్ట్రంలో త్వరలోనే డ్రై పోర్ట్ ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. టోక్యోలో రివర్ ఫ్రంట్‌ను పరిశీలించామన్నారు. మూసీనది ప్రక్షాళనకు కొందరు అడ్డుపడుతున్నారని మండిపడ్డారు. ఢిల్లీ పరిస్థితి చూసి మనం గుణపాఠం నేర్చుకోవాలన్నారు. మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ, ఆర్ఆర్ఆర్, రేడియల్ రోడ్స్ తెలంగాణ పురోగతికి కీలకమని పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధిలో అందరి సహకారం అవసరమని.. ప్రపంచంతో

వివరాలు 2లో

## సమతుల ఆహారంతో పాటు, తగిన
# వ్యాయామంతోనే ఆరోగ్యం

- ఇవే ఆరోగ్యానికి శ్రీరామ రక్ష
- వరల్డ్ లివర్ డే కార్యక్రమంలో అమిత్ షా




/హైదరాబాద్,ఏప్రిల్19:సమతుల ఆహారంతో పాటు, తగిన వ్యాయామంతోనే ఆరోగ్యంగా ఉండగలమని కేంద్రహోంమంత్రి అమిత్ షా అన్నారు. ఇందుకు ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు పాటించాలని అన్నారు. దేశ యువత ఆరోగ్యంపై దృష్టిసారిం చాలని సూచించారు. దానివల్ల మరో 40-50 ఏళ్లు జీవించి, దేశ వృద్ధికి దోహదం చేసే అవకాశం ఉంటుందని చెప్పారు. వరల్డ్ లివర్ డే సందర్భంగా దిల్లీలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... తన వెయిట్ లాస్ జర్నీని వెల్లడించారు. తాను పాటిస్తోన్న జీవనశైలిని మంత్రి వెల్లడించారు. తగిన నిద్రపోవాలి. నీరు, శరీరానికి సరిపడే పౌష్టికాహారం తీసుకోవాలి. ఇక రోజూ చేసే వ్యాయామం నాకెంతో ఉపయోగపడింది. అందుకే నేను ఇప్పుడు మీ ముందు ఇలా నిల్చున్నాను.

వివరాలు 2లో

## నాన్న లేకున్నా..అమ్మ కష్టపడి
# చదివిస్తోంది

- అమ్మకోసం ఇకనుంచి మంచిగా చదువుకుంటా
- కన్నీళ్లు పెట్టించిన చిన్నారి సాత్విక ప్రసంగం
- భావోద్వేగానికి గురైన హరీష్ రావు



సిద్దిపేట,ఏప్రిల్19: ము క్కు పచ్చలారని ఓ చిన్నారి కథ విని మాజీ మంత్రి హరీశ్‌రావు భావోద్వే గానికి లోనయ్యారు. తండ్రి చనిపో యినా కష్టపడి చదువుతున్న ఆ చిన్నారి కథ విని కన్నీళ్లు పెట్టుకున్నారు. సిద్దిపేటలో స్కూల్ విద్యార్థులకు 'భద్రంగా ఉండాలి..

వివరాలు 2లో



## వరుసగా తొమ్మిదోసారి బిజెడి అధ్యక్షుడిగా నవీన్

- బిజెపి అసత్య కథనాలను నిలదీయాలని పిలుపు

భువనేశ్వర్,ఏప్రిల్ 19: ఒడిశా మాజీ ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ బిజెడి అధ్యక్షుడిగా వరుసగా తొమ్మిదవసారి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన శనివారం బిజెడి పార్టీ కార్యకర్తలకు బిజెపి తప్పుడు కథనాలను బయటపెట్టాలని పిలుపునిచ్చారు. బిజెడి రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో శంఖ భవన్‌లో జరిగిన రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో ఆ పార్టీ సంస్థాగత ఎన్నికల

వివరాలు 2లో

## చర్యలు అందరిపైనా..
# తనపైనేనా..

- మరోమారు స్మితా సబర్వాల్ పోస్ట్



/హైదరాబాద్,ఏప్రిల్19: తెలంగాణ రాష్ట్రంలో కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం ప్రస్తుతం రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతున్న విషయం తెలిసిందే. ఈ వ్యవహారంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై అన్ని వర్గాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఈ విషయంలో ప్రభుత్వం తీరును ప్రతిపక్ష పార్టీలు సహా పలువురు ప్రముఖులు, ప్రభుత్వ అధికారులు ఎండగడుతు న్నారు. ఈ వ్యవహారంలో తెలంగాణ రాష్ట్ర పర్యాటకశాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్ కు తెలం గాణ పోలీసులు నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. పోలీసులు పంపిన నోటీసులపై స్మితా సబర్వాల్ తాజాగా స్పందించారు. గచ్చిబౌలి పోలీసులకు తాను పూర్తిగా

వివరాలు 2లో



## తెలంగాణలో రెండ్రోజులు వర్షాలు

- ఉరుములు, మెరుపులతో పడే ఛాన్స్

/హైదరాబాద్,ఏప్రిల్19:తెలంగాణలో రానున్న రెండు రోజులు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ శనివారం హెచ్చరించింది. క్యుములోనింబస్ మేఘాల ప్రభావంతో మధ్యాహ్నం 2 గంటల తర్వాత వాతావరణంలో అకస్మాత్తుగా మార్పులు చోటు- చేసుకోనున్నట్లు- తెలిపింది. ఈ నేపథ్యంలో ఈదురుగాలులు, వడగండ్ల వానలు కూడా కురిసే అవకాశముందని పేర్కొంది. ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి

వివరాలు 2లో

# మరోమారు హైడ్రా దూకుడు

- ఎపి ఎమ్మెల్యే ఫామ్‌హౌజ్ కూల్చివేత
- మియాపూర్‌లోనూ ఆక్రమణల తొలగింపు



/హైదరాబాద్,ఏప్రిల్19: హైడ్రా మరోమారు దూకుడు పెంచింది.. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఆక్రమణలపై ఉక్కుపాదం మోపుతోంది. ఆక్రమణలకు పాల్పడింది ఎవరన్నది చూడకుండా కూల్చివేతలే టార్గెట్ గా వెళ్తున్న హైడ్రా ఇప్పుడు ఏపీ టీడీపీ ఎమ్మెల్యేకు భారీ షాక్ ఇచ్చింది. ఏపీలోని మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ కు చెందిన ఫామ్ హౌస్ ను కూల్చేశారు హైడ్రా అధికారులు. శనివారం కొండాపూర్ లోని సర్వే నంబర్ 79లో ఉన్న ఎమ్మెల్యే ఫామ్ హౌస్ ను కూల్చేశారు హైడ్రా అధికారులు.ప్రభుత్వ స్థలం ఆక్రమించి ఫామ్ హౌస్ తో పాటు ఆఫీస్ నిర్మించినట్లు అధికారులు తెలిపారు. సుప్రీం కోర్టులో కేసు పెండింగ్ లో ఉండగా ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ నిర్మాణాలు చేపట్టారని..సర్వే నెంబర్ 79 లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని సుప్రీంకోర్టు ఆదేశాలిచ్చినట్లు తెలిపారు అధికారులు. ఇకపోతే అక్రమ కట్టడాలపై హైడ్రా ఉక్కుపాదం మోపుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే మియాపూర్ వరల్డ్ వన్ స్కూల్ వెనుక ఉన్న అక్రమ నిర్మాణాలను

వివరాలు 2లో

## ధాన్యం ఉత్పత్తిపై
# తలో మాట!

- 127 లక్షల టన్నుల ఉత్పత్తి అన్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి
- 137 లక్షల టన్నులంటున్న పౌరసరఫరాల శాఖ
- కొనుగోళ్లలో కోతకే తేడాలా అన్న అనుమానాలు



/హైదరాబాద్,ఏప్రిల్19: యాసంగి ధాన్యం ఉత్పత్తిపై మంత్రి ఉత్తమ్ ఒక మాట చెప్తుంటే.. పౌరసరఫరాలశాఖ మరో మాట చెప్తున్నది. సివిల్‌సైప్లై భవన్‌లో శనివారం ధాన్యం కొనుగోళ్లపై సమీక్ష నిర్వహించిన మంత్రి.. ఈ యాసంగిలో 127.50 లక్షల టన్నుల దిగుబడి వస్తుందని అంచనా వేస్తున్నట్టు తెలిపారు. పౌరసరఫరాల శాఖ మాత్రం ఈ సీజన్‌లో 137.10 లక్షల టన్నుల దిగుబడిని అంచనా వేస్తున్నట్టు పేర్కొంది.

వివరాలు 2లో

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## అభివృద్ధిలో ప్రపంచంతోనే తెలంగాణ పోటీ

(మొదటి పేజీ తరువాయి)

పోటీ-పడేలా తెలంగాణను అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. తెలంగాణలో ఐటీ-, ఫార్మా రంగంలో సాధించా ల్సినంత ప్రగతి సాధించామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ, రీజనల్ రింగ్ రోడ్, రేడియల్ రోడ్స్ తెలంగాణ పురోగతికి కీలకం. తెలంగాణ కు పెట్టుబడులు రావాలి.. పరిశ్రమలు పెర గాలి. ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెంచాలనేదే ప్రభుత్వ ఉద్దేశం. రాష్ట్ర అభివృద్ధిలో అందరి సహకారం అవసరం. మీ తోడ్పాటు-తో ప్రపంచంతోనే మనం పోటీ- పడొచ్చు. ఆలోచనలను రాష్ట్ర ప్రభుత్వంతో పంచుకోండి. సొంత ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవడంలో ఉన్న ఆనందం మీకు తెలుసని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.

## వరుసగా తొమ్మిదోసారి బిజెడి అధ్యక్షుడిగా నవీన్

(మొదటి పేజీ తరువాయి)

రిటర్నింగ్ అధికారి పి.కె దేబ్.. నవీన్ పట్నాయక్‌ను ఆ పార్టీ అధ్యక్షుడిగా ప్రకటించారు. ఆయన అధ్యక్షుడిగా ఎన్ని-కై-న తర్వాత పార్టీ కార్యకర్తలనుద్దేశించి మాట్లాడుతూ.. గత అసెంబ్లీ ఎన్నికల్లో మన పార్టీకి ఎక్కువ ఓట్లు- వచ్చినప్పటికీ మనం స్వల్ప తేడాతో ఓటమిని అంగీకరించాము. ఎందుకంటే బిజెపి చేసిన తప్పుడు కథనాలను సమర్థవంతంగా ఎదుర్కొనలేకపోయాము. ఈ తప్పుడు కథనాల్ని బయట పెట్టడంలో మనం సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండాలి. సోషల్ మీడియాను మెరుగుపరచుకోవాలి. టెక్నాలజీ సహాయంతో ప్రజలకు నిజం చెప్పాలి. -టె-క్నాలజీ లేకుండా ప్రజలకు చేరువ కాలేము' అని ఆయన అన్నారు. ??నాకు బిజెడి కార్యకర్తలపై నమ్మకం ఉంది. వారే మన సేవా సందేశాన్ని ప్రతి గ్రామానికి చేరవేస్తారు అని పట్నాయక్ అన్నారు. తన తండ్రి బిజు పట్నాయక్ భావజాలం బిజెడికి మార్గదర్శక సూత్రంగా కొనసాగుతోందని అన్నారు.

## చర్యలు అందరిపైనా..తనపైనేనా..

(మొదటి పేజీ తరువాయి)

సహకరించినట్లు- చెప్పారు. చట్టాన్ని గౌరవించే వ్యక్తిగా పోలీసులు అడిగిన ప్రశ్నలకు వివరణ ఇచ్చినట్లు- తెలిపారు. ఆ పోస్టును తాను రీపోస్టు చేసినట్లే 2 వేల మంది షేర్ చేసినట్లు పేర్కొన్నారు. వాళ్లందరిపైనా ఇలాంటి చర్య తీసుకుంటారా..? చట్టం అందరికీ సమానమా.. ? ఎంపిక చేసిన వారినే టార్గెట్ చేస్తున్నారా.. అని ప్రశ్నించారు. దీనిపై స్పష్టత కోరినట్లు- స్మితా సబర్వాల్ తెలిపారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. కంచ గచ్చిబౌలి భూములకు సంబంధించి మార్చి 31న 'హాయ్ హైదరాబాద్' అనే ట్విట్టర్ హ్యాండిల్ నుంచి పోస్ట్ చేసిన గిబ్లి తరహాలో ఉన్న ఇమేజ్‌ని స్మితా సబర్వాల్ రీటీవట్ చేశారు. సేవ్ హైదరాబాద్, సేవ్ హెచ్‌సీయూ బయోడైవర్సిటీ- అని పేర్కొన్నారు. ఆ పోస్టులో మష్రూమ్ రాక్ ఎదుట భారీ సంఖ్యలో బుల్డోజర్లు మోహరించగా, బుల్డోజర్లకు ఎదురుగా నెమలి, జింకలు ఉన్నాయి. దీనిపై విచారణ చేపట్టిన పోలీసులు ఇది ఫేక్ ఫొటో అంటూ అభియోగాలు మోపారు. ఈ మేరకు బీఎన్‌ఎస్ 179 సెక్షన్ కింద స్మితా సబర్వాల్‌కు పోలీసులు నోటీ-సులు పంపారు. ఈ వ్యవహారంలో ఇప్పటికే పలువురికి నోటీసులు జారీ చేసిన పోలీసులు విచారణకు పిలుస్తున్నారు.

## తెలంగాణలో రెండ్రోజులు వర్షాలు

(మొదటి పేజీ తరువాయి)

భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, నాగర్‌కర్నూల్, వనపర్తి, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు పడే సూచనలు ఉన్నాయి. ఇక హైదరాబాద్ నగరంలో, నిన్నటితో పోలిస్తే నేడు వర్ష తీవ్రత కొంత తక్కువగానే ఉంటు-ందని 'తెలంగాణ వెదర్ మ్యాన్' అంచనా వేశారు. అయితే నగర పరిధిలోని ఘట్‌కేసర్, కీసర, దమ్మాయిగూడ ప్రాంతాల్లో ఉరుములతో కూడిన వర్షం పడే అవకాశముందని తెలిపారు. కాప్రా, సైనిక్‌పురి, నాచారం, మల్లాపూర్, ఈసీఐఎల్, చెర్లపల్లి, నారపల్లి, బోడుప్పల్, నేరేడ్‌మెట్, యాప్రాల్ వంటి ప్రాంతాల్లో వచ్చే రెండు గంటల్లో వర్ష ప్రభావం కనిపించే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు.

## హిందీ జబర్దస్తీ కుదరదు: ఉద్ధవ్

ముంబయి: మహారాష్ట్రంలో హిందీని బలవంతంగా రుద్దడాన్ని సహించేది లేదు. అనుమతించేది లేదని శివసేన (యు) నేత బాలాసాహెబ్ థాకరే కేంద్రాన్ని హెచ్చరించారు. మహారాష్ట్రలోని ప్రభుత్వం ఇటీవలే 1 వ తరగతి నుంచి 5వ తరగతి వరకూ విద్యార్థులకు తప్పనిసరి మూడో లాంగ్వేజ్‌గా చేసింది. దీనిపై ఉద్ధవ్ స్పందించారు. స్థానికంగా ఆయన భారతీయ కామ్‌గార్ సేన కార్యక్రమంలో శనివారం మాట్లాడారు. ఉద్ధవ్ పార్టీకి ఇది వర్కర్ల విభాగంగా ఉంది. తమకు హిందీ అంటే అయిష్టత లేదని, అయితే హిందీని బలవంతం చేయడానికి

## సమతుల ఆహారంతో పాటు, తగిన వ్యాయామంతోనే ఆరోగ్యం

(మొదటి పేజీ తరువాయి)

నేను ఎలాంటి అల్లోపతి మందులు, ఇన్సులిన్ తీసుకోవడం లేదు. 2020 నుంచి కొనసాగుతోన్న ఈ తరహా వెయిట్ లాస్ జర్నీలో.. నిద్ర, వ్యాయామం అత్యంత కీలకం. వాటిని అంతా సీరియస్‌గా తీసుకోవాలి. శరీరం కోసం రెండు గంటల వ్యాయామం, మెదడు ఆరోగ్యం కోసం ఆరు గంటల నిద్ర ఉండాలి. ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది. నా అనుభవం నుంచి ఇదంతా చెప్తున్నానని మంత్రి వెల్లడించారు. ఇదివరకు ప్రధాని మోదీ కూడా ఇలాంటి సూచనలే చేసిన సంగతి తెలిసిందే. తమ అదనపు బరువును తగ్గించుకోవాలని ప్రజలకు మోదీ సూచించారు. అనేక వ్యాధులకు ఊబకాయమే ప్రధాన కారణమని పేర్కొన్నారు. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం ద్వారా, వంటనూనెల వినియోగాన్ని 10 శాతం తగ్గించడం ద్వారా శరీరంలోని అధిక కొవ్వును కరిగించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మన జీవనశైలితో ముడిపడిన వ్యాధులతో మన ఆరోగ్యానికి భారీ ముప్పు పొంచిఉంది. ఊబకాయం వాటిల్లో ఒకటి. ఇది అనేక వ్యాధులకు మూలకారణంగా నిలుస్తోంది. 2050 నాటికి దేశంలో ఊబకాయుల సంఖ్య 44 కోట్లకు చేరుతుందని ఓ నివేదిక పేర్కొంది. ఈ సంఖ్య చాలా పెద్దది..భయపెట్టేది. నివేదికలోని అంశం వాస్తవరూపం దాలిస్తే..ప్రతిముగ్గురిలో ఒకరు ఊబకాయంతో బాధపడతారు. ఈ పరిస్థితి తలెత్తకుండా ప్రజలు తమ ప్రయత్నాన్ని ప్రారంభించాలి. అదేవిధంగా వంటనూనెల వాడకాన్ని 10 శాతం తగ్గించాలని గతంలోనే సూచించా. వంటనూనెల కొనుగోలును 10 శాతం తగ్గిస్తామంటూ ప్రతిఒక్కరూ ప్రతిజ్ఞ చేయాలి. క్రమం తప్పకుండా చేసే వ్యాయామం, సైక్లింగ్‌తో ఊబకాయం దూరమవుతుంది' అని మోదీ పేర్కొన్న సంగతి తెలిసిందే.

## నాన్న లేకున్నా..అమ్మ కష్టపడి చదివిస్తోంది

(మొదటి పేజీ తరువాయి)

భవిష్యత్‌లో ఎదగాలి' అనే అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఓ చిన్నారి మాట్లాడుతూ.. నా పేరు సాత్విక.. నేను ఇక్కడికి రావడానికి మా అమ్మే కారణం.. నేను సెకండ్ క్లాస్‌లో ఉన్నప్పుడు మా నాన్న చనిపోయాడు. అప్పటినుంచి మా అమ్మే నన్ను మంచిగా చూసుకుంటుంది. కానీ నేనే ఊరికే తిడుతుండేదాన్ని. నేను ఇప్పటినుంచి మా మమ్మీని మంచిగా చూసుకుంటాను. మా మమ్మీకి మంచి పేరు తీసుకువస్తాను. ధన్యవాదాలు అని ఆ చిన్నారి వలవలా ఏడ్చేసింది. ఇక ఆ చిన్నారి చెప్పిన మాటలకు.. హరీశ్‌రావు కూడా కన్నీరు పెట్టుకున్నారు. సాత్వికను దగ్గరకు చేరదీసి ఏడ్వొద్దని చెప్పారు. తన పక్కన కూర్చో బెట్టుకుని ఆ పాపను ఓదార్చారు. హరీశ్‌రావు మాట్లాడుతూ.. అమ్మనాన్నల గౌరవాన్ని తమకు అర్థమయ్యేట్టు- చెప్పి, వాళ్ల విలువ తెలిసేటట్టు- చెప్పి, మనందరికి కళ్లు తెరిపించినటువంటి పిల్లలను చప్పట్లతో అభినందించాలి. ఈ పిల్లల బాధలు విని ప్రతి ఒక్కరూ రియలైజ్ కావాలి. తల్లిదండ్రుల విలువ ఏంటో అర్థమైందని అనుకుంటున్నా.. ఐ లవ్ మై పేరెంట్స్, ఐ లవ్ మై టీచర్స్ అని ప్రామిస్ చేయండి.. జీవితాంతం తల్లిదండ్రులు, టీచర్లను ప్రేమించాలి. అమ్మ కంటే మంచి కోరుకునే వారు ఈ భూమ్మీద ఎవరూ ఉండరు. ఫోన్లు చూస్తూ టైమ్ వేస్ట్ చేయొద్దు. అమ్మ మాట వినండి.. గౌరవించండి.. ఇవాళ్టి నుంచి మీ అందరిలో మార్పు వస్తుందని ఆశిస్తున్నా అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## ధాన్యం ఉత్పత్తిపై తలోమాట!

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి, అధికారుల మధ్య ఏకంగా 10 లక్షల టన్నుల ధాన్యం తేడా ఉండటం గమనార్హం. ధాన్యం కొనుగోళ్లలో కోత పెట్టేందుకే దిగుబడిని తక్కువగా అంచనా వేస్తున్నారా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.సమీక్షలో మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో యాసంగి సీజన్‌లో రికార్డ్‌స్థాయిలో ధాన్యం ఉత్పత్తి అవుతుందని పేరొన్నారు. ఇందుకు తగ్గట్టుగానే మొత్తం ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు పూర్తిచేసినట్టు తెలిపారు. ఈ యాసంగి సీజన్‌లో 57 లక్షల ఎకరాల్లో వరి సాగు కాగా 127.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అవుతుందని అంచనా వేస్తున్నామని అన్నారు. ఇందులో 70.13 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా పెట్టుకున్నట్టు వెల్లడించారు. ఈ సంవత్సరం వానకాలం, యాసంగి సీజన్‌లు కలిపి 281 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అవుతుందని చెప్పారు.శుక్రవారం నాటికి 8.51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు చేరగా ఇప్పటికే 5.77 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసిందని వెల్లడించారు. ఇందులో సన్నరకాలు 3.79 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉండగా 1.98 లక్షల మెట్రిక్ టన్నులు దొడ్డు రకాలని వివరించారు. కొనుగోలు కేంద్రాల్లో 2.74 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సిద్ధంగా ఉందని చెప్పారు. 8,329 కేంద్రాలను ప్రారంభించాలని నిర్ణయించగా, ఇప్పటికే 7,337 కేంద్రాలను ప్రారంభించామని తెలిపారు. 17.5 కోట్ల గన్నీ బ్యాగులు అవసరం ఉండగా 9.45 కోట్లు కొత్తవి, 8.05 కోట్లు పాతవి ఏర్పాటుచేస్తున్నామని అన్నారు.

## ప్రజలకు అండగా గులాబీ జెండా

- సన్నాహక సమావేశంలో నిరంజన్ రెడ్డి

జోగులాంబ గద్వాల,ఏప్రిల్19: ప్రజలకు అండగా గులాబీ జెండా ఎల్లప్పుడూ ఉంటుందని, ప్రతి కార్యకర్తను పార్టీ కాపాడుకొంటుందని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. ఈనెల 27న వరంగల్‌లోజరిగే రజతోత్సవ సభకు భారీగా జన సమీకరణలో భాగంగా శనివారం కేటి దొడ్డి మండలం పా గుంట గ్రామం వెంకటేశ్వర స్వామి ఆలయ ఆవరణలో ఏర్పాటు-చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి గ్రామం నుంచి గులాబీ జాతరకు దండుగా కదలి రావాలని పిలుపునిచ్చారు. సభకు వచ్చే ముందు ప్రతి గ్రామంలో గులాబీ జెండా ఎగురవేయాలన్నారు. రాష్ట్ర ఏర్పాటు- నుంచి ఇప్పటివరకు రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పాటు-పడ్డారని వివరించారు. రాష్ట్ర ఏర్పాటు- కోసం పదవులను సైతం లెక్కచేయక చావు దాక వెళ్లి తెలంగాణను సాధించిన గొప్ప వ్యక్తి కేసీఆర్ అని కొనియాడారు. ?కొట్లాడి సాధించుకున్న రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని లక్ష్యంతో అధికారంలో ఉన్న పది సంవత్సరాల కాలంలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని తెలిఈపారు. 25 సంవత్సరాల బీఆర్‌ఎస్ ప్రస్థానాన్ని రజతోత్సవ సభ ద్వారా భావితరాలకు స్ఫూర్తి కలిగించేందుకు సభను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కేసీఆర్ విలువ బీఆర్‌ఎస్ అవసరం ప్రస్తుతం ప్రజలకు తెలిసి వచ్చిందన్నారు. ఉమిత్యాల తండాకు చెందిన కొంతమంది యువకులు మాజీ మంత్రి సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. నాయకులు బాస్ హనుమంతు నాయుడు, నాగరిదొడ్డి వెంకట రాములు, కురువ పల్లయ్య ,చక్రధరరావు, శ్రీరాములు , మోనేష్ తదితరులు పాల్గొన్నారు.

## 23నుంచి భారత్ అమెరికా వాణిజ్య చర్చలు

- టారీఫ్ విధింపుల దశలో అత్యంత కీలకం
- డీల్ ఖరారుకు అగర్వాల్ బృందం కసరత్తు



న్యూఢిల్లీ :ఏప్రిల్19: భారత్ అమెరికా మధ్య వాణిజ్య చర్చలు ఈ నెల 23వ తేదీ నుంచి జరుగుతాయి. ట్రంప్ భారీ స్థాయి సుంకాలు , ప్రపంచవ్యాప్త వాణిజ్య ప్రచ్ఛన్న పోరు దశలో ఇరుదేశాల మధ్య సంప్రదింపులు కీలక పరిణామం అయ్యాయి. ట్రంప్ 2 దశలో కూడా అమెరికా భారతదేశంతో పటిష్ట వాణిజ్య బంధానికి ఉత్సాహం చూపుతోంది. ఇప్పటికే అమెరికా ఈ దిశలో భారత్‌తో వాణిజ్య ఒప్పంద సంబంధిత నియమ నిబంధనలు ( టిఎంఆర్) ఖరారుకు సిద్ధం అవుతోంది. ం ఇందులో భాగంగా టారిఫ్‌లు, నాన్ టారీఫ్ విషయాలు, కస్టమ్స్ సరళీకృతం వంటి పలు అంశాలతో మొత్త 19 అధ్యాయాల ఒప్పందం కుదురుతుందని భావిస్తున్నారు.

## మరోమారు హైడ్రా దూకుడు

(మొదటి పేజీ తరువాయి)

హైడ్రా నేలమట్టం చేస్తోంది. షెడ్లను జెసిబిల సహాయంతో కూల్చివేసింది. భారీ పోలీసు బందోబస్తు మధ్య కూల్చివేతలు కొనసాగాయి. గతంలో సంబంధిత వ్యాపారులకు నోటీసులు ఇచ్చిన స్పందించక పోవడంతో అధికారులు ఈ చర్యలు తీసుకున్నారు. ఈ క్రమంలోనే తుర్కయంజాల్ మున్సిపాలిటీ లోని సర్వే నెంబర్ 213, 214 ,215 ,216 లో స్కూప్స్ ఐస్ క్రీమ్ కంపెనీ రోడ్డుకు అడ్డంగా నిర్మించిన నిర్మాణాలను హైడ్రా కూల్చివేసింది. దీంతో శ్రీరంగపురం కాలనీ, సుందరయ్య కాలనీ, లక్ష్మి నగర్ కాలనీ, ఇందిరమ్మ కాలనీ లతో పాటు- సుమారు 7, 8 కాలనీ స్థానికులు హైడ్రా అధికారుల పనితీరుపై హర్షం వ్యక్తం చేశారు. రహదారి కబ్జా చేసి చుట్టూ కొంతమంది వ్యక్తులు ప్రహరీ గోడ నిర్మించడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడ్డామని వాపోయారు. అక్రమ కట్టడాలపై ఎన్నోసార్లు ఫిర్యాదులు చేసిన పట్టించుకున్న నాధుడే లేడని.. కానీ, ముత్యాలమ్మ అనే మహిళ ఒంటరి పోరాటం చేస్తూ హైడ్రాకు ఇచ్చిన ఫిర్యాదుతో హైడ్రాధికారులు స్పందించి అక్రమంగా నిర్మించిన ప్రహరీ గోడను కూల్చివేయడం సంతోషంగా ఉందన్నారు. సమస్యను పరిష్కరించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్ కి బాధిత కాలనీవాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## సినిమాలపై నెగెటివ్ కామెంట్స్ సరికాదు

- మీకు ఇష్టం లేకపోతే సినిమా చూడకండి
- ఎందరో జీవితాలు దీనితో ముడిపడి ఉన్నాయి
- సన్నాఫ్ వైజయంతి సక్సెస్ మీట్‌లో విజయశాంతి



హైదరాబాద్,ఏప్రిల్19:సినిమాలకు నెగటివ్ పబ్లిసిటీ చేసేవారికి నటి విజయశాంతి సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. సినిమాలు బాగలేకపోతే ఫెయిల్ కావడం కామన్. కానీ కొందరు దుష్ట శక్తులు కావాలని పనిగట్టుకుని దుష్ప్రచారం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. కొందరు సినిమాను ఖూనీ చేస్తూ పైశాచిక ఆనంద పొందుతున్నారని మండిపడ్డారు. బాగున్న సినిమాను బాగలేదని..బాగలేని సినిమాను బాగుందని ప్రచారం చేయడం కరెక్ట్ కాదని సూచించారు. అర్జున్ సన్నాఫ్ వైజయంతి సినిమా సక్సెస్ మీట్ లో మాట్లాడిన విజయశాంతి.. థియేటర్ లో సినిమాను చూసిన ప్రేక్షకులు బాగుందంటున్నారు కానీ కొందరు సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని చెప్పారు. సినిమాను చంపే హక్కు లేదని..సినిమాల వెనుక చాలా మంది జీవితాలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నేటితరం ఎన్నో ఆశలు పెట్టుకుని సినిమాల్లోకి వస్తున్నారని అన్నారు. సినిమా నచ్చకుంటే చూడొద్దన్నారు. ఎవరైతే మిమ్మల్ని గెలుకుతారో మీ మైండ్ వాష్ చేస్తారో అలాంటి వాళ్లు.. వాళ్ల దగ్గరకు వెళ్లి చెంచాగిరి చేసుకోవాలని వ్యాఖ్యలు చేశారు. సినిమాను నాశనం చేద్దామనుకునే వాళ్లను అసలు క్షమించొద్దని మండిపడ్డారు. అందరి సినిమాలు ఆడాలని కోరుకున్నారు. విజయశాంతి కళ్యాణ్ రామ్ హీరోగా నటించిన అర్జున్ సన్నాఫ్ వైజయంతి మూవీలో కీలక పాత్ర పోషించారు.ప్రదీప్ చిలుకూరి డైరెక్షన్ చేసిన ఈ సినిమా ఏప్రిల్ 18న థియేటర్లలో రిలీజ్ అయ్యింది.

## కేంద్రమంత్రి బండి సంజయ్ మతి తప్పి మాట్లాడుతున్నారు

- త్యాగాల గాంధీ కుటుంబం మీద బండి సంజయ్
- చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

/హైదరాబాద్,ఏప్రిల్19:త్యాగాల గాంధీ కుటుంబం మీద బండి సంజయ్ చేసిన వ్యాఖ్యల ను తీవ్రంగా ఖండిస్తున్నామని, కేంద్రమంత్రి బండి సంజయ్ మతి తప్పి మాట్లాడుతున్నారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆరోపించారు. దేశం కోసం త్యాగం చేసిన చరిత్ర గాంధీ కుటుంబానిదని, ఆ కుటుంబాన్ని పట్టుకొని డూప్లికేట్ గాంధీ కుటుంబం అని కామెంట్ చేయడం దారుణమన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ దేశం కోసం నెహ్రూ జైలుకు వెళ్లారని, తన ఆస్తి అంతా ధారపోశారని, ఇందిరాగాంధీ దేశం కోసం ప్రాణాలు ఇచ్చారని ఆయన అన్నారు.రాజీవ్



గాంధీ దేశం కోసం బలిదానం అయ్యారని, సోనియా గాంధీ ప్రధాని పదవిని త్యాగం చేశారని, రాహుల్ గాంధీ నిస్వార్థంగా దేశం కోసం పనిచేస్తున్నారని, బిజెపి నాయకులు ఈ దేశం కోసం చేసింది ఏమిటో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన ఒక్క బిజెపి నాయకుడిని బండి సంజయ్ చూపించాలని, దేశం పేరు చెప్పుకొని బతకడం తప్ప బిజెపి చేసింది ఏమిటనీ ఆయన ప్రశ్నించారు. అసలు ఈ దేశంలో ఇప్పుడున్నది నకిలీ బిజెపి అని ఆయన ఆరోపించారు. వాజపేయి, ఎల్ కె అద్వానీ, మురళీ మనోహర్ జోషి లాంటి వాళ్లతోనే అసలు బిజెపి పోయిందని, నకిలీ బిజెపిలో ఇప్పుడున్నదంతా నకిలీ నాయకులేనని ఆయన పేర్కొన్నారు.కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా ఉన్న బండి సంజయ్ రాష్ట్రంలో శాంతిభద్రతలు దెబ్బతిన్నాలని కోరుకుంటున్నారన్నారు. రాష్ట్రంలో అల్లర్లు జరిగే అవకాశం ఉంటే కేంద్రమంత్రిగా ఆయనే ముందు అధికారికంగా సమాచారం ఇవ్వాలన్నారు. మజ్లిస్‌ను బూచీగా చూపించి ఇంకెంత కాలం బ్రతుకుతారని ఆయన ప్రశ్నించారు. సోనియా గాంధీ, ఖర్గే నాయకత్వంలో కాంగ్రెస్ ముందుకు వెళుతోందని, 400 సీట్లు గెలుస్తామని హడావుడి చేసిన బిజెపి కేవలం 240

## చిరు ప్రాణానికి తృణ ధాన్యాలతో ఎదుగుదల:సామాజిక వేత్త,డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్



**మిర్యాలగూడ 19 ఏప్రిల్,( న్యూస్ : 9 )** పౌష్టిక ఆహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉండవచ్చునని,అదేవిధంగా వారి చిరు ప్రాణానికి ఎదుగుదల ఉంటుందని డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ అన్నారు. నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని సీతారాంపురం సెక్టర్ బంగారుగడ్డ 3వ,అంగన్వాడి సెంటర్ నందు సిడిపిఓ మమత ఆదేశానుసారం పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా ముఖ్యఅతిథిగా మిర్యాలగూడ సేవా తత్పరులు స్నేహశీలి మృదు స్వభావం కలిగిన డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్, పాల్గొని మాట్లాడుతూ గర్భిణీలైన బాలింతలతో పాటుగా ఆరు సంవత్సరాల వారి సంతానంకు అధిక ప్రోటీన్ గల పోషణ ఉండే ఆహార పదార్థాలు ఇవ్వాలని అలాగే పండ్లు తినడం వల్ల కలిగే అనేక ప్రయోజనాల గురించి తెలియజేయడం జరిగింది.అదేవిధంగా పుట్టిన పసిపిల్లలకు తల్లిపాలు ఇవ్వడం వారికి వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని తద్వారా పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని, పిల్లలకు బయటి జంక్ ఫుడ్ ఆహార పదార్థాలను అలవాటు చేయకుండా ఇంట్లోనే పిల్లలకు చిరుధాన్యాలతో వండి పెట్టడం వల్ల పిల్లలకు రోగ నిరోధక శక్తి పెంపుందని వారన్నారు.మన ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంటే ఎలాంటి వ్యాధులు ప్రబలకుంట ఉంటాయని ఆరోగ్యమే మహా బలమనీ ఈ సందర్భంగా వారన్నారు.ఈ కార్యక్రమంలో మెప్మా అధికారి బక్కయ్య వెంకటేశ్వర్లు, అంగన్వాడీ టీచర్ మల్లీశ్వరి,కలమ్మ కామేశ్వరి ,వరమ్మ,లక్ష్మీదేవి,చాంద్ సుల్తానా,షాహిద్, ఆర్.పిలు సైదమ్మతో పాటుగా పాల్గొన్నారు.

## ఇతర రాష్ట్రాల వరి ధాన్యంకు తెలంగాణలో విక్రయ అనుమతి లేదు



తెలంగాణ రాష్ట్రంలో ఎం.ఎస్.పి2030/- తో పాటుగా బోనస్ 500/-ప్రకటించడంతో ఏపీ నుండి ధాన్యంతో భారీగా వాహనాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ నిబంధనల మేరకు తిరిగి వెనక్కి పంపిస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు



**దామరచర్ల 19 ఏప్రిల్,( న్యూస్ : 9 )**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వరి ధాన్యంకు 2320/- ఎంఎస్పి ధరతో పాటుగా అదనంగా ఒక క్వింటాల వరి ధాన్యంకు 500/- రూపాయలు చొప్పున బోనస్ ప్రకటించడంతో అధిక ధరకు విక్రయించుకోవచ్చు అనే ఉద్దేశంతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన రైతులు మరియు వ్యాపారవేత్తలు తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు రవాణా చేస్తున్నారు.కానీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇతర రాష్ట్రాలకు చెందిన వరి ధాన్యం ప్రవేశించి విక్రయించ కూడదనే నిబంధనలు తీసుకోవడం మూలంగా తెలంగాణ సరిహద్దు జిల్లాలైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పల్నాడు జిల్లా,గుంటూరు, కృష్ణ,నెల్లూరు తదితర మొదలగు ప్రాంతాల నుండి అంతర్రాష్ట్ర సరిహద్దు అయిన నల్లగొండ జిల్లా దామరచర్ల మండలం వాడపల్లి - పొందుగల గ్రామాల అంతర్రాష్ట్ర తనిఖీ కేంద్రం వద్ద తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అధికారులు రైతులను మరియు వ్యాపారస్తుల ధాన్యంతో కూడిన వాహనాలను తిరిగి వెనక్కి పంపడం జరుగుతుంది.తిరిగి వెళ్లడం వల్ల రవాణా ఖర్చులు భరించాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని బాధపడుతూ తిరిగి వెళుతున్న సంఘటనలు ఎదురవుతున్నాయి... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన ఈ నిబంధనలు ఉన్న సంగతి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన రైతులు మరియు వ్యాపారస్తులు ఈ అంశాలను గమనించి వరి ధాన్యంని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి తీసుకురావద్దని సంబంధిత ప్రభుత్వ ఉన్నతాధికారి డిప్యూటీ తహసిల్దార్ సైదులు నల్లగొండ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన రైతులకు మరియు వ్యాపారస్తులకు, వాహనదారుల యాజమాన్యాలకు ఈ సందర్భంగా తెలియజేస్తున్నారు.కావున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాలకు ఒక రాష్ట్రాలకు చెందిన రైతులు తదితరులు సహకరించగలరని తెలియజేయడం జరిగింది.

## రన్ ఫర్ జీసస్ కార్యక్రమం



**విస్సన్నపేట : న్యూస్-9(ప్రతినిధి కమలాకర్)**విస్సన్నపేట మండలంలో రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్నీ నిర్వహించటం జరిగింది, ఆరాధన ఛానల్ మరియు విస్సన్నపేట క్రిస్టియన్ ఫెలోషిప్ నిర్వహణలో స్థానిక సెయింట్ థెరిసా పాఠశాల నుండి సిఎస్ఐ టౌన్ చర్చి వరకు పెద్ద సంఖ్యలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం ఈస్టర్ పండుగను పురస్కరించుకుని నిర్వహించడం జరిగిందని తెలియచేశారు ఈ కార్యక్రమంలో అన్ని క్రైస్తవ సంఘాల సభ్యులు పాస్టర్లు వివిధ పార్టీల నాయకులు విశ్వాసులు ఇమ్మాన్యుయేల్,రాజకుమార్,జాన్ బాబు,హవిల్ కుమార్,విజయబాబు,జెర్మియా,డాక్టర్ కిరణ్ వీర్ల,బట్టగాని సుధీర్,దీపు నిర్వహణలో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు.

## పేద ప్రజల సొంతింటి కలను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిజం చేస్తుందన్న గౌరవ వర్ధన్నపేట ఎమ్మెల్యే శ్రీ కేఆర్ నాగరాజు గారు..

**వరంగల్ జిల్లా...**పర్వతగిరి మండలం కేంద్రం లోని ఎస్సీ కాలనీ నందు ఇందిరమ్మ ఇళ్ళకు ముగ్గుపోసి,భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్న గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు గారు....ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు గారు మాట్లాడుతూ...సొంతింటి కల సహకారం కోసం ప్రజలు పదేళ్లుగా ఎదురు చూశారని, ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభించామని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల ఇళ్ల నిర్మాణానికి, మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తుందన్నారు..బడుగు వర్గాల ఆత్మగౌరవం ఇందిరమ్మ ఇల్లు అని, వీటి పట్టాల పేరు మహిళల పేరు మీదనే ఉంటాయని అన్నారు.పనులు జరుగుతున్న క్రమంలో నిధులు విడుదల చేయడం జరుగుతుందని త్వరగా పనులు పూర్తిచేయాలని లబ్ధిదారులకు తెలియజేశారు..అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరుచేస్తామని ఇండ్ల కోసం ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, విడతల వారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు మంజూరు




అవుతాయన్నారు...ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్ వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, మండల ఎస్టీ సెల్



అధ్యక్షుడు బానోతు భాస్కర్ నాయక్, మండల మహిళా అధ్యక్షురాలు మాసాని సువార్త, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గొడుగు వినయ్, మాజీ ఎంపీటీసీ బోట్ల మహేంద్ర మండల, గ్రామ, స్థాయి నాయకులు, కార్యకర్తలు,అధికారులు తదితరులు పాల్గొన్నారు....

## జేఈఈ మెయిన్స్ లో శ్రీ నిధి జూనియర్ కాలేజీ విద్యార్థుల ఆల్ టైం రికార్డ్ జాతీయస్థాయి ప్రతిభ



**విస్సన్నపేట : న్యూస్-9(ప్రతినిధి కమలాకర్)**స్థానిక శ్రీ నిధి జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్.టి.ఏ) పరీక్ష ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే జేఈఈ మెయిన్స్ జాతీయస్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన ఎ.కార్తిక్ 1860,ఎ.వెనిల్ 2448 సాధించారని కళాశాల ప్రిన్సిపల్ శ్రీ వి శ్రీనివాసరావు తెలిపారు,అలాగే గ్రామీణ ప్రాంత విద్యార్థుల సైతం అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు అభినందనలు తెలియజేశారు,శ్రీ నిధి అధ్యాపక బృందం మరియు సిబ్బంది ఈ చిన్నారులకు అభినందనలు తెలియజేశారు.గత వారం ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాలలో రాష్ట్రస్థాయిలో ఎ.కార్తిక్ 989 ఎ.వెనిల్ 972 మార్కులను సాధించి ఘనతను చాటారు.ఇంత గొప్ప ఖ్యాతి జాతీయ స్థాయిలో ర్యాంకులు సాధించినటువంటి విద్యార్థిని విద్యార్థులకు తిరువూరు పట్టణ ప్రముఖులు పలువురు అభినందనలు తెలియజేసినారు అలాగే శ్రీ వాహిని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రంగా నాగేంద్రబాబు,చైర్మన్ శ్రీ పసుమర్తి వెంకటేశ్వరరావు,సెక్రటరీ శ్రీ ఊటుకూరు సుబ్రహ్మణ్యం,కరస్పాండెంట్ శ్రీ పోట్రు నాగేశ్వరరావు,ట్రెజరర్ శ్రీ ముత్యాల కిషోర్ బాబు మరియు విద్యార్థిని విద్యార్థులు ర్యాంకర్లను అభినందించారు.

## దళిత మహిళ ధర్మారపు మల్లేశ్వరి హత్యకు కారకులను శిక్షించాలి

### బహుజన్ ముక్తి పార్టీ నల్లగొండ జిల్లా కమిటీ డిమాండ్

**మిర్యాలగూడ 19 ఏప్రిల్,( న్యూస్ : 9 )**నల్లగొండ జిల్లా నిడమనూరు మండలం బక్కమంతలపాడు గ్రామానికి చెందిన దళిత బిడ్డ ధర్మారపు మల్లేశ్వరి హత్యకు కారకుడైన జాన్ రెడ్డి పై వెంటనే హత్య కేసు తో పాటుగా ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని బహుజన్ ముక్తి నల్లగొండ జిల్లా కమిటీ ముఖ్య శ్రేణి నాయకులు తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వజ్రగిరి అంజయ్య,రాష్ట్ర సహాయ కార్యదర్శి శిరీషాల శ్రీనయ్య, నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి కోల కృష్ణ,నల్లగొండ జిల్లా మహిళా అధ్యక్షురాలు చెన్నబోయిన వెంకట నరసమ్మ,మిర్యాలగూడ పట్టణ అధ్యక్షులు సయ్యద్ మోసిన్,ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశానికి స్వతంత్రం వచ్చి 78 సంవత్సరాలు కావస్తున్న... అలాగే భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి నేటికీ



76 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఇంకా దళితులపై దాడులు, ఎన్ని చట్టాలు ఉన్నా ఇంకా ఆగని ఈ అఘాయిత్యాలు ఇంకెప్పుడు ఆగుతాయని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను సూటిగా ప్రశ్నిస్తూ దోషులను వెంటనే గుర్తించి శిక్షించి మృతురాలి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేయడం జరిగిం ది.ధర్మారపు మల్లేశ్వరుని పెళ్లి చేసుకుంటానని నమ్మించి, వంచి ంచి శారీరకంగా, మానసికంగా మోసం చేశాడమే కాకుండా ఆమె ఆత్మహత్యకు గల కారుకులైన వారిపై చర్యలు తీసుకోవాలని తీవ్రంగా ఆవేదన చెందుతూ ..సహజీవనం చేసి వేరే పెళ్లి చేసుకున్న బాధితుడుతో పాటుగా మరో పెళ్లికి సహకరించిన వారి కుటుంబ సభ్యులపై కూడా హత్యా నేరం కింద కేసు నమోదు చేసి వెంటనే బాధ్యులను నాన్ బైబుల్ అరెస్టు చేసి వెంటనే వారిని కోర్టులో రిమాండ్ చేయాలని ఆగ్రహం వ్యక్తం చేశారు.అగ్రకుల అహంకారానికి బలైపోయిన ధర్మపురి మల్లేశ్వరి కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు బహుజన్ ముక్తి పార్టీ నుండి మా పోరాటం కొనసాగిస్తామని తెలిపారు.నిందితుడ్ని కాపాడేందుకు రెడ్డి సామాజిక వర్గం తీవ్రంగా ప్రయత్నం చేస్తున్నారని ఈ సందర్భంగా మండిప డ్డారు.న్యాయం జరిగేంతవరకు మా పోరాటం ఆగదని తీవ్రంగా హెచ్చరించారు

## "పసి ప్రాణమా.. పోనీ" అంటూ తప్పుడు కథనాన్ని ప్రచురించిన నమస్తే తెలంగాణను బ్యాన్ చేయాలి - ములుగు డిసిసి అధ్యక్షులు పైడాకుల అశోక్

ధరణి ముసుగులో దొరలు చేసిన భూ అక్రమాల గురించి వెంకటాపూర్ వేదికగా మాట్లాడిన మంత్రి సీతక్క గారిని టార్గెట్ చేస్తూ దొరల పత్రిక నమస్తే తెలంగాణ తప్పుడు రాతలు రాస్తుంది. దొరలు చేసిన దొంగ పనులకు, భూ దందాలకు భూభారతితో చెక్ పెట్టే సరికి... దాన్ని జీర్ణించుకోలేక కారు కూతలు కూస్తోంది. కాన్పు సమయంలో ఓ శిశువు మరణిస్తే పట్టించుకోకుండా మంత్రులు రోడ్ షో చేశారని నమస్తే తెలంగాణ లో పచ్చి అబద్ధాలు రాశారు.శిశువు మరణం తెలిసిన వెంటనే డిస్టిక్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ నేతృత్వంలో మంత్రి సీతక్క గారు త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేశారు. వైద్యుల నిర్లక్ష్యం ఉందని తెలితే సంబంధిత వైద్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని బాధిత కుటుంబానికి మంత్రి సీతక్క హామీ ఇచ్చారు.రైతుల కార్యక్రమం ముగిసిన తర్వాత స్వయంగా వచ్చి బాధిత కుటుంబాన్నీ కలిసి పూర్తి న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. తన కుమారుడు, కాంగ్రెస్ నాయకుడు సూర్య గారు బాధిత కుటుంబాన్నీ కలసి అండగా నిలిచారు.ఈ విషయాలను దాచిపెట్టి, కనీస పత్రికా విలువలను పాటించకుండా నమస్తే తెలంగాణ తప్పుడు వార్త ను వండి వార్చింది. వాస్తవాలతో నిమిత్తం లేకుండా కేవలం రాజకీయ పరమైన దురుద్దేశంతోనే సదరు పత్రిక పార్టీ కరపత్రం మాదిరిగా విషం చిమ్ముతుంది.గత పదేళ్ళలో ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులపై దాడులు జరిగినా, చెట్లకు కట్టేసి పోలీసులు కొట్టినా పట్టించుకోని సదరు పత్రిక శిశువు మరణాన్ని రాజకీయం చేయడం ఏ రకమైన జర్నలిస్టు విలువలు..?పదేళ్ల కేసీఆర్ పాలనలో గిరిజనులు విష జ్వరాలు వచ్చి చనిపోతే ఒక్క వార్త కూడా రాయని ఈ పత్రిక ప్రసవ సమయంలో మరణాన్ని మంత్రులకుఅంటగట్టడం ద్వంద్వ నీతి కాదా..?నీలోఫర్ లో శిశువుల మరణాల గురించి, పదుల సంఖ్యలో నవజాత శిశువులను నిర్లక్ష్యంతో పొట్టన పెట్టుకున్న కేసీఆర్ ప్రభుత్వ నిర్లక్ష్యం గురించి ఒక్క లైన్ వార్త కూడా రాయని పత్రిక ములుగు చిన్నారి గురించి మొసలి కన్నీరు కార్చడం ఫక్తు రాజకీయమే. "ఏపీ వాహనమా.. వేసేయి పన్ను" అని 2014లో ఆంధ్రజ్యోతిలో ఒక కథనం వస్తే దాన్ని పట్టుకొని %ఖఎఅ% ఆంధ్రజ్యోతిని గత ప్రభుత్వం బ్యాన్ చేసింది. అదే విధంగా "పసి ప్రాణమా.. పోనీ" అంటూ తప్పుడు కథనాన్నిరాసిననమస్తేతెలంగాణనుబ్యాన్చేయా

## రాజ్యాంగ పరిరక్షణ యాత్రలో భాగంగా మహాత్మా గాంధీ బాపూ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.




**హనుమకొండ జిల్లా.** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్



కాజీపేట దర్గా 48వ డివిజన్ నందు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో నిర్వహించిన భారత రాజ్యాంగ పరిరక్షణ యాత్రకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన జై బాపూ, జై భీమ్, జై సంవిధాన్ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ శ్రీ పెరమల్ విశ్వనాథన్ గారిని శాలువాతో సత్కరించి జై బాపూ, జై భీమ్, జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్రలో వరంగల్ ఎంపి శ్రీమతి కడియం కావ్య గారితో కలిసి పాల్గొన్న గౌరవ వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపిఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు గారు..ఈ కార్యక్రమంలో చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి, నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, వరంగల్ జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ - వరదరాజేశ్వరరావు, హనుమకొండ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్, కార్పొరేటర్లు డివిజన్ నాయకుల కార్యకర్తలు పాల్గొన్నారు.....

## భద్రకాళి అమ్మ వారిని దర్శించుకున్న న్యాయమూర్తి

**వరంగల్ జిలా** తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ సభ్య కార్యదర్శి మరియు జిల్లా సెషన్స్ న్యాయమూర్తి సి.హెచ్. పంచాక్షరి శనివారం ఉదయం భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. వరంగల్ లో నిర్వహిస్తున్న కమ్యూనిటీ మీడియేటర్స్ మూడు రోజుల శిక్షణ కార్యక్రమాల నిమిత్తం నగరానికి వచ్చిన న్యాయమూర్తి ఇతర శిక్షకులతో కలిసి అమ్మ వారిని మరియు ఆలయంలోని ఇతర ఉపాలయాలను దర్శించుకున్నారు. ఆలయ అధికారులు, అర్చకులు ఆయనకు స్వాగతం పలికి అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## కారంపూడి లో 300 మందికి భోజనాల పంపిణీ

**పల్నాడు జిల్లా ప్రతి నిధి:-**పల్నాడు జిల్లా కారంపూడి పట్టణంలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం వద్ద ప్రతి శనివారం దాతల సహాయంతో శ్రీ వాసవి సేవ అన్నప్రసాద కమిటీ పర్యవేక్షణలో 300 మందికి అన్నప్రసాద భోజనాల పంపిణీ. ఈ వారం దాతలుగా పాగాల బాల సోమయ్య ధర్మపత్ని శశిదేవి, గొల్లపల్లి అనంతశివ) ధర్మపత్ని అలివేలు మంగమ్మ, కొల్లి హనుమంతరావు ( ధర్మపత్ని అరుణ, బండ్ల శేషయ్య ధర్మపత్ని శ్రీదేవి, రేళ్ళ శ్రీనివాసరావు ధర్మపత్ని వెంకట నరసమ్మ, ఉన్నం చిన్న పూర్ణయ్య ధర్మపత్ని అన్నపూర్ణమ్మ మనవళ్లు నరేంద్ర భూపతి, శివాజీ వీరందరి సహకారంతో 300 మందికి అన్నప్రసాద భోజనాలు పంపిణీ చేయడం జరిగినది నారాయణ సేవ కార్యక్రమంలో అన్న ప్రసాద కమిటీ ఫౌండర్: భవిరిశెట్టి రామారావు, ఉన్నం రామయ్య, లింగాల శ్రీనివాసరావు, అన్న ప్రసాద మహిళా కమిటీ సభ్యులు మాడిశెట్టి పుష్పలత, భవిరిశెట్టి



సీతామహాలక్ష్మి, సూరే ధనలక్ష్మి, చింతల శారద, గుండా మహేశ్వరి, దేవరకొండ శైలజ, చింతా సుశీల, ఊటుకూరి వాణి, చిన్ని అనంతలక్ష్మి, సూరే గీత,పల్లా పద్మ, ఊటుకూరి వెంకాయమ్మ తదితరులు ఈ నారాయణ సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## చెత్తను ఊడుద్దాం, పరిశుభ్రతను పాటిద్దాం స్వర్ణాంధ్ర సాధిద్దాం: వైద్యాధికారిని సిరి చందన

**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-** స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం పురస్కరించుకొని ప్రతి నెల మూడో శనివారం స్వచ్ఛత దినోత్సవం సందర్భంగా పల్నాడు జిల్లా క్రోసూరు మండలం క్రోసూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సిరి చందన మాట్లాడుతూ చేయి చేయి కలుపుదాం స్వచ్ఛ క్రోసూరు మండలమును నిర్మిద్దాం, మంచి ఆలోచనలు, ఆరోగ్యవ ంతమైన శరీరం, స్వచ్ఛమైన వాతావరణం మండలంలో ఉన్నప్పుడు స్వర్ణాంధ్రప్రదేశ్ సాధించడం సాధ్యం అని అన్నారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని, ప్రతి ఒక్కరూ పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా




శాంసన్ మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ సందర్భంగా ఈరోజు ఈ బిచెక్ అనే థీమ్ తో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో హెల్త్ సూపర్వైజర్ శివుడు, హెల్త్ ప్రొవైడర్ హరిప్రియ, ఫార్మసిస్ట్ ఫాతిమా, ఆరోగ కార్యకర్తలు,ఆశాకార్యకర్తలు,పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# దళిత బిడ్డ ధర్మారపు మల్లేశ్వరి హత్యకు కారకుడైన నిందితుడిని శిక్షించేదాకా.

**మా పోరాటం ఆగదు ధర్మసమాజ్ పార్టీ దామరచర్ల మండల అధ్యక్షులు గద్దల సైదులు**



**దామరచర్ల 19 ఏప్రిల్ ( న్యూస్ : 9 )**నల్లగొండ జిల్లా నిడమనూరు మండలం బక్కమంతల పాడు గ్రామానికి చెందిన దళిత బిడ్డ ధర్మారపు మల్లేశ్వరి హత్యకు కారకుడైన జాన్ రెడ్డి పై వెంటనే మర్డర్ కేసు తో పాటుగా ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ధర్మసమాజ్ పార్టీ దామరచర్ల మండల అధ్యక్షులు గద్దల సైదులు మహారాజ్ శనివారం డిమాండ్ చేశారు.ధర్మారపు మల్లేశ్వరుని పెళ్లి చేసుకుంటా నని నమ్మించి, వంచించి శారీరకంగా,వ ానసికంగా మోసం చేశాడని తీవ్రంగా ఆవేదన చెందుతూ ..సహజీవనం చేసి వేరే పెళ్లి చేసుకున్న బాధితుడుతో పాటుగా మరో పెళ్లికి సహకరించిన వారి కుటుంబ సభ్యులపై కూడా అత్యా నేరం కింద కేసు నమోదు చేసి వెంటనే బాధ్యులను నాన్ బైబుల్ అరెస్టు చేసి వెంటనే వారిని కోర్టులో రిమాండ్ చేయాలని ఆగ్రహం వ్యక్తం చేశారు.అగ్రకుల అహంకారానికి బలైపోయిన ధర్మపురి మల్లేశ్వరి కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు ధర్మ సమాజ్ పార్టీ నుండి మా పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. నిందితుడ్ని కాపాడేందుకు రెడ్డి సామాజిక వర్గం తీవ్రంగా ప్రయత్నం చేస్తున్నా రని మండిపడ్డారు.న్యాయం జరిగేంతవరకు మా న్యాయమైన పోరాటం ద్వారా రాష్ట్రం మొత్తం నిరాహార దీక్షలతో పాటుగా ధర్నాలు చేపడతారని తీవ్రంగా హెచ్చరించారు.

# పరిశుభ్రతను పాటిద్దాం, చెత్తను ఉడుద్దాం, స్వర్ణాంధ్ర సాధిద్ధం



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**ఈరోజు కారంపూడి మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలలో ప్రతి నెల మూడో శనివారం స్వచ్ఛ్ ఆంధ్ర డే సందర్భంగా స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈరోజు" ఈ వేస్ట్ మేనేజ్మెంట్" అనగా ఎలక్ట్రానిక్, ఎలక్ట్రికల్, కంప్యూటర్ సంబంధిత వ్యర్థాల నిర్వహణ కు సంబంధించి అవగాహన నిర్వహించడం జరిగింది. స్థానిక మండల పరిషత్ కార్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఉన్నటువంటి ఈ వేస్ట్ ను స్థానిక పంచాయతీ క్లాప్ మిత్రాలకు, ఎంపీడీవో గంట శ్రీనివాసరెడ్డి, పిహెచ్సి వైద్యులు రమ్య ఈ వేస్ట్ అందజేస్తూ, ఈ వ్యర్థాలను స్థానిక పంచాయతీకి అందజేసి పర్యావరణాన్ని కాపాడాలని, అలాగే స్థానికంగా ఉన్నటువంటి షాపుల యజమానులు కూడా, వారంలో ఒకరోజు ఈ వ్యర్థాలను అందజేసి రసీదు పొందాలని తెలియజేశారు, అనంతరం ప్రభుత్వ కార్యాలయాల్లోని కంప్యూటర్లు సంబంధిత విభాగాలను శుభ్రం చేయడం జరిగింది, ఈ యొక్క కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, ఈవో పి ఆర్ అండ్ ఆర్ డి, వెలుగు సిసి మల్లేశ్వరరావు, హౌసింగ్ ఏఈ, స్థానిక ప్రభుత్వ వైద్యశాల డాక్టర్, ఆయుర్వేద డాక్టర్, ఆశ వర్కర్లు, ఎంపీటీసీ సభ్యులు గాడిపర్తి రమాదేవి పూర్ణయ్య, ఆయా కార్యాలయాల సిబ్బంది పాల్గొనగా, ఈ కార్యక్రమం మొత్తాన్ని స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ కే సుబ్బారావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.

# డి.ఎం. డి.సి.ఎస్.ఓ.లో కంట్రోల్ రూం ఏర్పాటు

**టోల్ ఫ్రీ నెంబర్ 9347416178.**
**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**



**ములుగు ప్రతినిధి ఏప్రిల్ 19 :** జిల్లాలో ప్రస్తుత వేసవిలో ధాన్యం అమ్మకాలలో రైతులకు కొనుగోలు కేంద్రాల వద్ద ఇబ్బందులు నెలకొని ఉంటే, వారు ఫిర్యాదులు చేసేందుకు వీలుగా జిల్లా మేనేజర్, పౌర సరఫరాల శాఖ అధికారి కార్యాలయం లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా దివాకర టి.ఎస్. శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 9347416178 కు ఫోన్ చేసి సమస్యలు తెలుపవచ్చని అన్నారు. కంట్రోల్ రూమ్ కార్యాలయాల పని దినాలలో ప్రతి రోజు ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు అందుబాటులో ఉంటుందని, నిర్ణీత వేళల్లో టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేసి ధాన్యం అమ్మకాలలో ఏమైనా సమస్యలు ఉంటే తెలుపవచ్చని సూచిం చారు.వచ్చిన ఫిర్యాదులను స్వీకరించి తక్షణమే వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లేందుకు వీలుగా కంట్రోల్ రూమ్ లో ప్రత్యేకంగా సిబ్బందిని నియమించామని అన్నారు. ధాన్యం అమ్మకాలలో ఇబ్బందులు ఉంటే సెల్ నెంబర్ :934741 6178 కు వాట్సాప్ ద్వారా సమాచారం అందించవచ్చని కలెక్టర్ సూచించారు.జిల్లాలోని రైతుల సౌకర్యార్థం నెలకొ ల్పిన కంట్రోల్ రూమ్ సేవలను వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. రేషన్ కార్డులు లేనివారు కొత్త రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవచ్చని, రేషన్ కార్డులు లో పేరు అదనంగా జత చేయడానికి మీసేవ నందు దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఫిబ్రవరి 7, 2025 నుండి ఈ ప్రక్రియ కొనసా గుతుందని మీ సేవ నందు వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి అర్హులను గుర్తించి వారికి రేషన్ కార్డు ఇచ్చే ప్రక్రియ కొనసా గుతుందని అన్నారు.జిల్లా ప్రజలు కొత్త రేషన్ కార్డు కోసం మీసేవ నందు దరఖాస్తు చేసుకోవచ్చనీ ఆ ప్రకటనలో కలెక్టర్ పేర్కొన్నారు.

# మల్కాజ్‌గిరి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వీడుకోలు సమావేశం




**ఉప్పల్, ఏప్రిల్ 19(న్యూస్ 9):** మల్కాజ్‌గిరి బార్ అసోసియేషన్ అధ్యక్షులు నేవూరి అమరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బదిలీపై వెళ్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి. బాలాభాస్కర్ రావు, పోక్సో కోర్టు జడ్జి కిరణ్ మరియు రెండవ అదనపు సీనియర్ సివిల్ న్యాయమూర్తి మురళి మోహన్ లకు బార్ అసోసియేషన్ వీడుకోలు సమావేశం ఏర్పాటు చేసి వారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి బాపి రెడ్డి, ఉపాధ్యక్షులు మాధవి, ఇతర కార్యవర్గ సభ్యులు, సీనియర్ న్యాయవాదులు మరియు మహిళా న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మిర్యాలగూడ క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం పై సంబంధిత ప్రభుత్వ ఉన్నతాధికారులతో.



**సమీక్ష సమావేశం నిర్వహించిన స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మిర్యాల గూడ పట్టణం తెలంగాణ రాష్ట్రంలో అన్ని పట్టణాలకు రోల్డ్ మోడల్ గా నిలవాలి..**

**మిర్యాలగూడ 19 ఏప్రిల్,( న్యూస్ : 9 )**మిర్యాలగూ డ మున్సిపల్ కార్యాలయంలో శనివారం మున్సిపల్ సిబ్బంది మరియు సంబంధిత ఉన్నతాధికారులతో 2వ,రోజు మిర్యాలగూడ పట్టణంలోని మున్సిపాలిటీ పరిధిలో గల పరిశు భ్రత పురోగతి పనులపై సమీక్ష సమావేశంను స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి సంబంధిత అధికారులతో కలిసి మాట్లాడుతూ రెండు రోజుల్లో సేకరించిన మున్సిపల్ సమస్యలు ఏంటని వాటికి సంబంధించిన రిపోర్ట్ అడిగి తెలుసుకున్నారు.ప్రతీ రోజు సేకరించిన ప్రజా సమస్యలు తదుపరి రోజు సమావేశం ఏర్పాటు చేసేలోపు పరిష్కారం అయ్యే విధంగా పనిచేయాలని తెలియజేశారు. అలాగే ( డే బై డే )48 గంటలకు ఒకసారి రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేస్తామని తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా ఆయా వార్డులకు సంబంధించిన జవాన్ లు,వార్డ్ ఇంచార్జ్ లతో మాట్లాడుతూ ప్రతిరోజూ తమ వార్డ్ లో తిరిగి పరిశుభ్రతకు సంబంధించిన ప్రజా సమస్యలు సేకరించి వాట్సప్ గ్రూప్ లో అప్డేట్ చేయాలని తద్వారా ఆ సమస్యల పరిష్కారం కోసం ఆయా సంబంధిత అధికారులకు మేము వెంటనే తెలియజేస్తామని దానిద్వారా సమస్యను పరిష్కరించడానికి సులభతరం అవుతుందని తెలియజేయడం జరిగింది. అలాగే ప్రజల నుంచి ప్రతిరోజూ ఎటువంటి సమస్యలనైనా సేకరిస్తున్నామని సేకరించిన ఆ సమస్యలను వీలైనంత త్వరగా ఒక్కొకటిగా పరిష్కరిస్తామని తెలియజేస్తూ మిర్యాలగూడ మున్సిపాలిటీ తెలంగాణ రాష్ట్రంలోని అన్ని పట్టణాలకు ఒక రోల్ మోడల్ తీర్చి దిద్దేందుకు తగు ప్రయత్నం చేస్తున్నామని దానికి అధికారులు, మున్సిపల్ సిబ్బంది,పట్టణ ప్రజల సహాయ సహకారాలు అందజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆయనతోపాటుగా సంబంధిత ప్రభుత్వ ఉన్నతాధికారులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

# సన్న బియ్యం పథకం పేదలకు వరం: బొంతు శ్రీదేవి



**ఉప్పల్, ఏప్రిల్ 19(న్యూస్ 9):** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సన్న బియ్యం పథకం పేదలకు నిజమైన వరమని చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ అన్నారు. జమ్మిగడ్డ విరాట్ నగర్ కాలనీలోని లబ్ధిదారు నిర్మల ఇంట్లో భోజనం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, సామాన్యులతో కలిసి మెలగడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతిగా ఈ పథకాన్ని ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని ఆమె కొనియాడారు. ప్రజలు కూడా ఈ పథకం తమకు ఎంతో ఉపయోగకరంగా ఉందని సంతోషం వ్యక్తం చేస్తున్నారని శ్రీదేవి అన్నారు.

# గీత కార్మికులను సాంఘిక బహిష్కరణ చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**రాజ్యాంగ విరుద్ధమైన( వి డి సి)విలేజ్ దేవాల్ప్ కమిటీ లను నిషేధించాలీ**
**కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు పులి రమేష్ గౌడ్.**
**మండల అధ్యక్షులు గునిగంటి శోభన్ గౌడ్**



**ములుగు ప్రతినిధి ఏప్రిల్ 19(** :వెంకటాపూర్ (రామప్ప ):కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కమిటీ పిలుపు మేరకు నిజామాబాద్ జిల్లా తాళ్ల రాంపూర్ గ్రామంలో గీత కార్మికులను సాంఘిక బహిష్కరణ చేసి, శ్రీరామనవమి నాడు గుడిలోకి వచ్చిన మహిళలను గెంటివేసి అవమానపరిచి, ఉపాధి కల్పించే ఈత చెట్లను తగులబెట్టిన వీడీసీ కమిటీ సభ్యులను తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కల్లు గీత కార్మిక సంఘంములుగు జిల్లా కమిటీ సభ్యులు పులి రమేష్ గౌడ్. మండల అధ్యక్షులు గునిగంటి శోభన్ గౌడ్ లుప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వెంకటాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రం లోని తాళ్లపాడు కల్లుమండువా దగ్గర గీత కార్మిక సంఘం సొసైటీఅధ్యక్షులు కోటగిరి సురేందర్ గౌడ్అధ్యక్షతన గీత కార్మికుల తో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడు తు నిజామాబాద్ జిల్లా తాళ్ల రాంపూర్ లో జరిగినసంఘటన పైన అక్కడి వీడీసీ కమిటీ పెద్దల ను తక్షణమే అరెస్ట్ చేయాలనీ అన్నారు.నిజామాబాద్ జిల్లా తాళ్ల రాంపూర్ లో రాజ్యాంగ విరుద్ధంగా ఏర్పాటు చేసిన వీడీసీ కమిటీ ల అరాచకాలు రోజు రోజు కు ఎక్కువ అవుతున్నా యనిఅన్నారు. తాళ్ల రాంపూర్ లో తాళ్లు ఎక్క తు న్నందుకు వీడీసీ కమిటీ కి డబ్బులు ఇవ్వలేదనే కక్ష తోనే కల్లు గీత వృత్తి నే నమ్ముకునీ జీవనం కొనసాగి స్తున్నగీత కార్మికులను తాళ్లు ఎక్కద్దని కల్లు ఎవరు తాగద్దని చాటింపు వేయడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. పైగా ఈనెల 6 న శ్రీరామ నవమిపండుగ సందర్భంగా గౌడ మహిళలుగుడి కి వస్తే మీరు గుడికి రావద్దు అని బయటకు పంపిబహిష్కరణ చేసిన వీడిసి కమిటీపై చట్ట రిత్య చర్యలు తీసుకోవాలని,గీత కార్మికులు వృత్తి చేయకుండా ఈత చెట్ల ను సైతం కాలబెట్టడంహేమమైన చర్యఅని వారు అన్నారు..నిజామాబాద్ జిల్లాలో వివిధ వృత్తులు చేస్తున్న కుర్మ, యాదవులు, ముదిరాజ్, బెస్త, వడ్డెర, నాయి బ్రాహ్మణ, నేత, దళితులు తదితరచేతి వృత్తి దారుల ను సాంఘిక బహిష్కరణ చేస్తున్న వీడీసీ కమిటీలను శాశ్వతంగా లేకుండా నిషేధించాలని అన్నారు.. ఈ కార్యక్రమం. దొమ్మటి రాజ సమ్మయ్య గౌడ్.బుర్ర సాంబయ్య గౌడ్.మునిగాల మహేందర్ గౌడ్. గుర్రం సురేష్ గౌడ్. మునిగాల బాబు గౌడ్ మునిగాల రవి గౌడ్. దొమ్మటి రాజు గౌడ్. మంద రవి గౌడ్.మునిగాల వెంకటేష్. తడుక బిక్షపతి గౌడ్. దేశిని శ్రీను గౌడ్. గాజర్ల సతీష్ గౌడ్. మునిగాల శంకర్ గౌడ్. తో పాటు 20మంది గీత కార్మికులు పాల్గొన్నారు మండల అధ్యక్షులు గునిగంటి శోభన్ గౌడ్

# నిర్బంధాలను అమలుపరిచిన కల్వకుంట్ల నిరంకుశ దొరల మాటలను ఇంకా ప్రజలు నమ్మే పరిస్థితి లేదు





**కూరపాటి వెంకటనారాయణ**
**తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర కమిటీ చైర్మన్**

**ములుగు ప్రతినిధి ఏప్రిల్ 19** ములుగు జిల్లా కేంద్రం నమ్మి నాన పోస్తే పుచ్చి బుర్రలైనట్లు తెలంగాణ సెంటిమెంట్ తో రెండుసార్ల అధికారమిస్తే చంద్రశేఖర రావు తెలంగాణ ప్రజలపై తీవ్ర నిర్బంధాలను అమలుపరచాడని విశ్రాంత ప్రొఫెసర్ కూరపాటి వెంకట్ నారాయణ ధ్వజమెత్తారు. ఈరోజు ములుగు పట్టణంలో విలేకరుల సమావేశంలో దళారి వ్యాపార రాజకీయ పార్టీల నుండి తెలంగాణ రాష్ట్రాన్ని కాపాడుకుందాం అనే కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కల్వకుంట్ల చంద్రశేఖర రావు తన వారసత్వ, నిరంకుశ, ఆధిపత్య, దొరల పాలనలో తన సామాజిక వర్గానికి చెందిన విశ్రాంత అధికారులను మళ్లీ అత్యున్నత పదవులలో నియమించుకొని ప్రతినెల వందల కోట్ల రూపాయల జీత బత్తాలు ఇచ్చి ప్రజలపై నిర్బంధాలు అమలు చేశారు. రాష్ట్రములోని అత్యున్నత పదవులు తన సామాజిక వర్గానికి పంచి ఇచ్చారు. వందల ఎకరాల భూములను ఫామ్ అవుతులను కార్పొరేట్ వ్యాపారాలను సమకూర్చారు. అంకుశ పాలనను స్థిరీకరించుకోవడానికి ఫోన్ టాపింగ్ కుట్ర ద్వారా రాజకీయ పార్టీల నాయకుల, సంపన్నుల, సినిమా యాక్టర్ల , ఇతర వ్యాపారుల వ్యక్తిగత సమాచారాలను సేకరించి వారిపై నిర్బంధాలు మోపడం జరిగింది. ఎన్నికలలో గెలవడానికి తన సామాజిక వర్గానికి సంబంధించిన అధికారులను ఉపయోగిం చుకొని భూ దందాలు, అన్ని రకాల అక్రమాలను అమలు చేయడం జరిగిందని అన్నారు. అక్రమ ఇసుక వ్యాపారం చేస్తున్న కల్వకుంట్ల చంద్రశేఖర రావు బంధువులను ప్రశ్నించినందుకు సిరిసిల్ల నేరెళ్లలో దళిత యువకులను చిత్రహింసలకు గురీ చేశారు. ఖమ్మంలో రైతుల చేతులకు బేడీలు వేయించాడు. మరియమ్మను లాకప్ మరణానికి గురి చేశారు. తెలంగాణ సాధన కొరకు ఉపయోగించిన ధర్నా చౌక్ ను మూసివేశారు. అప్రకటిత నిషేజాజ్ఞలు అమలు చేశారు. పోలీసు రాజ్యం వికార్ల అనధికారుల అవినీతి రాజ్యం విస్తరింపజేశారన్నారు. ప్రజల డబ్బుతో నిర్మించిన 600 కోట్ల రూపాయల ప్రగతి భవనం లో ఉండి ప్రజలకు బాధిత ప్రజలకు, మంత్రులకు ఎమ్మెల్యేలకు ఇతర ఉద్యమకారులకు కలవడానికి కూడా సమయం ఇవ్వలేదు. కుటుంబ సభ్యులందరికీ ఫామ్ హౌస్ లు వందల ఎకరాల భూములు సమకూర్చారు. ఆస్తులు తెలంగాణలోనే కాకుండా దుబాయ్ లండన్ వరకు విస్తరించాయన్నారు. గంజి రఘు, తీన్మార్ మల్లన్న లాంటి అనేకమంది మీడియా మిత్రులను చెర పట్టారు. తనకు వత్తాసు పలకని మీడియా సంస్థలను అడ్వర్టైజ్మెంట్ అవకాశాలు ఇవ్వకుండా అణిచివేశారు. రాష్ట్రంలో ఎక్కడ కూడా సభలు సమావేశాలు పెట్టుకోకుండా రజాకార్ల రాజ్యాన్ని చూపించి స్వేచ్ఛ స్వాతంత్రాలను నిషేధించారు. తొమ్మిది సంవత్సరాల పాటు అప్రకటిత ఎమర్జెన్సీని ఆధిపత్య పాలనను అమలుచేసి రాష్ట్రాన్ని దోచుకొని కుటుంబ సభ్యులకు దగ్గర బంధువులకు తాబేదారులకు కార్పొరేట్ సంస్థల యజమానులకు పాలుపంచాడు. బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ ప్రజలను తీవ్ర అణిచివేతకు దోపిడికి గురి చేశాడు. పేదలు చదువుకునే పాఠశాల జూనియర్ డిగ్రీ కళాశాలలను విశ్వవిద్యాలయాలను నిధులు లేకుండా చేసి తీవ్ర ఔక్షోభంలోకి నెట్టి మూసివేతకు దగ్గర తీసుకొచ్చారు.పోడు భూములకు పట్టాలు ఇవ్వకుండా ఆదివాసీలను గిరిజనులను పేద వర్గాలను అభివృద్ధికి నోచుకోకుండా చేశాడు. గిరిజన ఆదివాసి రైతులను ఫారెస్ట్ అధికారులతో నిర్బంధాలకు గురి చేశారు. తొమ్మిది సంవత్సరాల పాలనలో 8000 మంది రైతులు రైతు కూలీలు కౌలు రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. రాష్ట్రానికి ఎనిమిది లక్షల కోట్ల రూపాయల అప్పుచేసి ఉత్త యంత్రాంగంలో అవినీతిని, బంధుప్రీతిని కులప్రీతిని పెంచి పోషించాడు. ధరణి పోర్టల్ ద్వారా లక్షల ఎకరాల ప్రభుత్వ పేద రైతుల భూములను తిరిగి భూస్వాములకు, జమీందారులకు అప్పచెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో ఆదివాసీలకు గిరిజనులకు పోడు పట్టాలు వస్తాయని ఆశపడి మోసపోయారు.ములుగు, మంతెన ఆసిఫాబాద్ మహబూబాబాద్, దేవరకొండ మహబూబ్నగర్, జనగాం, హుస్నాబాద్ హుజూరాబాద్ మొదలగు ప్రాంతాలను అభివృద్ధి కేవలం కుటుంబ నియోజకవర్గాలైన గజ్వేలు సిద్దిపేట సిరిసిల్ల మొదలగు తన సామాజిక వర్గపు దొరల ప్రాంతాలను వేలకోట్ల నిధులతో అభివృద్ధి చేసి ఉత్తర తెలంగాణను భ్రష్టు పట్టించాడనీ ప్రొఫెసర్ కూరపాటి వెంకట్ నారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో కూరపాటి వెంకట్ నారాయణతో పాటు తెలంగాణ ఉద్యమకారుల వేదిక నాయకులు శానబోయిన అశోక్, ఇనుముల సుధాకర్, మంకిడి రమేష్, మీసాల చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు. కూరపాటి వెంకటనారాయణ తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర కమిటీ చైర్మన్

# బీసీలంతా ఐక్యంగా పోరాడితేనే బీసీ బిల్లు సాధ్యం

**-వేముల మహేందర్ గౌడ్**



**మొగుళ్ళ పల్లి ఏప్రిల్ 19** కులాలకతీతంగా, పార్టీలకతీతంగా బీసీలం తా ఏకమై ఐక్యంగా పోరాడితేనే పార్లమెం టులో బీసీ బిల్లు సాధ్యమవు తుందని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ అన్నారు. శనివారం ఆయన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో తీర్మానం చేసి విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల కోటాలో బీసీలకు కల్పించిన 42 శాతం రిజర్వేషన్ల బిల్లును పార్లమెంటు లో ఆమోదించి, 9వ షెడ్యూల్లో చేర్చాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అడుక్కుంటే వచ్చేది బిచ్చం.. పోరాడితే సాధించుకునేది మన వాటా అని అన్నారు. బీసీలు ఉవ్వెత్తున ఉద్యమాలు చేసినప్పుడే రాజ్యాధికారం సాధించుకుంటామన్నారు. బీసీలంతా ఐక్యంగా ఉన్నప్పుడే బీసీ బిల్లుకు న్యాయం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బీసీల పక్షపాతేన న్నారు.దేశంలో బీసీ వాదం బలంగా ఉందని,బీసీలు అగ్గిరాల్చితే అందరూ భయపడతారన్నారు. తమిళనాడులో దివంగత జయలలిత మాదిరిగా మనం కూడా మిలిటెంట్ పోరాటాలు చేయాలన్నారు. రాజ్యాంగ స్వరూపాన్ని మార్చైన మన రిజర్వేషన్లను సాధించుకోవాలని, బీసీ బిల్లు కోసం పార్లమెంట్ సభ్యులతో చర్చించాలని, బీసీలు అంటే ఓట్లు వేసే యంత్రాలు, పార్టీల జెండాలు మోసే కార్యకర్తలుగా మిగలవద్దన్నారు. బీసీలు బిచ్చగాళ్లు కాదు..రాజ్యాధికారం వైపు పయాణించే బ్రిలియంట్ క్యాస్ట్ అని తెలిపారు.

# ఉద్యమకారుల ప్లీనరికి తరలిరాండి



**ములుగు ప్రతినిధి ఏప్రిల్ 19** :ఈ నెల 21 న హైదరాబాద్ లో జరిగే తెలంగాణ ఉద్యమ కారుల ప్లేనరికి ములుగు జిల్లా లోని ఉద్యమకారులు అధిక సంఖ్య లో తరలి రావాలని జిల్లా ఉద్యమ కారుల ఫోరం ప్రధాన కార్యదర్శి చంటి భద్రయ్య పిలుపునిచ్చారు. శనివారం ములుగు లోని అంబేద్కర్ సెంటర్ వద్ద ప్లీనరీలో చెందిన పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చంటి భద్రయ్య మాట్లాడుతూ జిల్లాలోని ఉద్యమ కారులు అందరు తప్పనిసరిగా ప్లీనరీకి హాజరు కావాలని కోరారు.ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని రాష్ట్ర ప్రభుత్వం పై ఒత్తిడి పెంచేందుకు ప్లీనరిణి నిర్వహించడం జరుగుతుందని అన్నారు. గతంలో ఇచ్చిన హామీలను ప్రతి ఉద్యమ కారుడికి గుర్తింపు కార్డు, 250 గజాల ఇంటి స్థలం, 25000 పింఛను, బస్ పాస్, ట్రెయిన్ పాస్, సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు బత్తుల రాణి, సీనియర్ ఉద్యమకారులు కొండి రమేష్ నర్ర భద్రయ్య, జాజా నర్సింహులు, చిగురు దేవేందర్, అన్న సాంబయ్య, రెడ్డి.సంధ్య రెడ్డి,యాస పూలమ్మ,యాస కమలమ్మ, సామ సరోజన, యేనాల ఉపేంద్ర, సామ సమ్మక్కరేగుల మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నేడు నిర్వహించే ప్రవేశ పరీక్షకు ఎప్పట్లుపూర్తి..ఎంజెపి ప్రిన్సిపాల్ జి విజయ.

**లింగాల బాలికల గురుకుల పాఠశాలో194 రాయనున్న విద్యార్థులు.**



**రేగొండ,ఏప్రిల్19:**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ సంక్షేమ గురుకుల పాఠశాలలో 7,8,9 తరగతుల ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కోసం నేడు (ఆదివారం) నిర్వహించే ప్రవేశ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు రేగొండ మండలం లింగాల ఎంజెపి పాఠశాల ప్రిన్సిపాల్ జి విజయ పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం బీసీ గురుకులాల్లో వచ్చే విద్యా సంవత్సరం కోసం 7,8,9 తరగతిలో ఖాళీగా ఉన్న సీట్లు భర్తీ కోసం ఈ నెల 20న నిర్వహించే ప్రవేశ పరీక్ష(బ్యాక్ లాగ్ )కు మండల కేంద్రంలోని లింగాల పరీక్ష కేంద్రంలో పరీక్ష రాయనున్న విద్యార్థులకు అను కూలంగా అన్ని సౌకర్యా లను కల్పించినట్లు తెలిపారు.లింగాల ఎం జె పి గురుకుల పాఠశాలలో 194 విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని, పరీక్షలు రాసే విద్యార్థుల కోసం అనుకూలంగా అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామని, ప్రవేశ పరీక్షకు హాజరయే విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రానికి రావాలని ప్రిన్సిపాల్ జి విజయ సూచించారు.విద్యార్థులు పరీక్ష కేంద్రానికి పరీక్ష సమయానికి ముందే చేరుకొని, పరీక్షలు రాయాలని ప్రిన్సిపాల్ విజయ కోరారు.

## నిందితుడి అరెస్ట్..రిమాండ్ కు తరలింపు

**మొగుళ్ళ పల్లి ఏప్రిల్ 19 :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని ఇస్సిపేట గ్రామానికి చెందిన యార అనంత్ అనే నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు ఎస్ఐ బి అశోక్ తెలిపారు. ఎస్ఐ కథనం ప్రకారం నిందితుడు యార అనంత్ ఏడాది క్రితం అదే గ్రామానికి చెందిన పెండ్లి పద్మ ఇంటికి వెళ్లి తన పెద్ద కూతురితో అసభ్యంగా ప్రవర్తించడంతో నిందితునిపై మొగుళ్లపల్లి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయింది. దాన్ని దృష్టిలో పెట్టుకున్న నిందితుడు ఈనెల 18న రాత్రి 7:30 గంటలకు తలుపులు పెట్టుకొని నిద్రిస్తున్న పెండ్లి పద్మ ఇంటికి వెళ్లి..బలవంతంగా తలుపులను తన్నుకుంటూ.. అక్రమంగా ఇంట్లోకి ప్రవేశించి..పెండ్లి పద్మ చేతులు పట్టుకొని లాక్కుంటూ..అసభ్యంగా ప్రవర్తించడంతో..పెండ్లి పద్మ తన పెద్ద కూతురు గట్టిగా అరచుకుంటూ బయటికి వెళ్లడంతో.. చుట్టూ ప్రక్కల వారు గుమిగూడారు. దీంతో వారిని చూసిన నిందితుడు పారిపోగా..పెండ్లి పద్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తులో భాగంగా 24 గంటల లోపు నిందితున్ని పట్టుకొని..అరెస్ట్ చేసి..రిమాండ్ కు తరలించినట్లు ఎస్ఐ అశోక్ తెలిపారు.

## చిన్నారి మృత్యువుకు అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపిన మంత్రి ధనసరి అనసూయ సీతక్క

**వెంకటాపూర్ మండల పార్టీ అధ్యక్షుడు చెన్నోజు సూర్యనారాయణ**



**ములుగు ప్రతినిధి ఏప్రిల్ 19 :** ప్రభుత్వ వైద్యుల నిర్లక్ష్యమైతే తప్పు కుండా కుటుంబ సభ్యులకు న్యాయం చేస్తామని మంత్రి సీతక్క స్పందిస్తూ హామీ ఇవ్వడం జరిగింది బిఆర్ఎస్ & బీజేపీ చిల్లర, శవరాజ కీయాలు మానుకోవాలి కావాలనే బిఅర్ఎస్ పార్టీ నాయకులు కుట్ర రాజకీయాలు ప్రేరేపిస్తు న్నారు రాజకీయ లబ్దికోసం బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి గారు తప్పుడు ఆరోపణలు మానుకోవాలి మంత్రి సీతక్క ను సీతమ్మ అంటున్నావు నైతిక విలువలు తెలియని మీరేమి నాయకురాలు ఇప్పటికే చిన్నారి కుటుంబ సభ్యులను పమర్శించిన సీతక్క తనయుడు సూర్య బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాజకీయ లబ్ది కోసం చిన్నారి మరణాన్ని రాజకీయం చేస్తున్నారు మంత్రి సీతక్క విచారణ కమిటీ వేసి విచారణ చేపడుతున్నారు ప్రజా సమస్యలు తెలిసిన వ్యక్తి సీతక్క,కరోనా కష్ట కాలంలో ప్రజల ప్రాణాల కోసం తన ప్రాణాలు సైతం లెక్కచేయని గొప్ప మహోన్నత వ్యక్తి సీతక్క ధరణి పోర్టల్ తో దగ చేపట్టి, భూభారతి తీసుకురావడం తో బిఆర్ఎస్ పార్టీ నాయకులు జిర్ణించుకోలేక పోతున్నారుసభలతో ఆడంబరాలు చేసేది మేము కాదు రజతోత్సవ సభలంటూ మీ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆడంబరాలు చేసేది చెన్నోజు సూర్యనారాయణ

# వేసవిలో మామిడి పండ్ల జ్యూస్ తాగేవారికి అలెర్ట్!

వేసవి సీజన్లో మామిడి పండ్లు అంటే ఇష్టపడిన వారు ఎవరు ఉండరు. అటువంటి మామిడి పండ్లలో ఫుల్ పోషకాలు ఉంటాయి. మామిడి పండ్లు కేవలం రుచి మాత్రమే కాదు ఎన్నో సుగుణాలతో ఎన్నో పోషకాలతో నిండి ఉంటాయి. అటువంటి మామిడి పండ్లను తినే విషయంలో కాస్త జాగ్రత్తలు పాటించాలి. బాగా పోషకాలు ఉన్నాయని ఎక్కువగా తిన్నా, ఎక్కువ జ్యూసులు తాగినా అనవసరంగా ఇబ్బందులు పడాల్సి వస్తుంది.మామిడి పండ్లతో ఆరోగ్యం మామిడిపండ్ల లో విటమిన్ ఏ, విటమిన్ సి, ఫైబర్ తోపాటు అనేక రకాల పోషకాలు ఉంటాయి. మామిడి పండు రోగనిరోధక శక్తిని పెంపొందించడానికి ఎంతగానో దోహదం చేస్తుంది. మామిడిపండు మన జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. చర్మ సౌందర్యాన్ని పెంచు తుంది.ఇక ఇటువంటి మామిడిపండును చాలామంది జ్యూస్ గా చేసుకుని తాగుతూ ఉంటారు. మామిడి జ్యూస్ వీళ్ళు తాగొద్దు మామిడి పండుతో మిల్క్ షేక్ తయారు చేసుకుని తాగే వారు కూడా లేకపోలేదు. వేసవిలో చాలామంది మామిడిపండు జ్యూస్ ను ఇష్టంగా తాగుతారు. అయితే కొన్ని రకాల అనారోగ్య సమస్యలతో బాధపడేవారు మ్యాంగో జ్యూస్ తాగకుండా ఉంటేనే మంచిది. ఎందుకంటే మామిడిపండ్ల లో సహజ చక్కెర ఉంటుంది. ఇక జ్యూస్ గా చేసుకున్నప్పుడు అందులో మరింత చక్కెరను యాడ్ చేస్తారు.

# మేము చేసినట్టు పెయింటింగ్ పైనే బిఆర్ఎస్ పార్టీ రాయించడం ఎంతవరకు సమంజసం..

**మాపై నిందలు వేయడం మాజీ ఎమ్మెల్యే అవివేకం..**
**కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నరసయ్య ప్రకటన విడుదల.**








**రేగొండ,ఏప్రిల్ 19 :** బిఆర్ఎస్ పార్టీ వారు తాము కాంగ్రెస్ సంక్షేమ పథకాల వివరాలు బాల్ రైటింగ్ రూపంలో తెలియపరిచేందుకు వేస్తున్న వైట్ పెయింటర్ పై మాజీ ఎమ్మెల్యే గండ్ర నినాదాలు రాయించడం ఎంతవరకు సమంజసమని ఉమ్మడి రేగొండ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య ఆరోపిస్తూ ప్రకటన విడుదల చేశారు. శనివారం రేగొండ మండలం లోని గంగరాయ చెరువు దగ్గర ఉన్న ఇరువైపులా మోరీలకు మా కాంగ్రెస్ పార్టీ నాయకులు భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రజా పాలన ప్రజా సంక్షేమ పథకాల ప్రచారంలో భాగంగా (కాంగ్రెస్ పార్టీ) మేము మోరీలకు వైట్ పెయింట్ వేయగా మేము వేసిన వైట్ పెయింట్ మీద టిఆర్ఎస్ పార్టీ నాయకులు వాల్ రైటింగ్ చేసి మమ్మల్ని నిందించే విధంగా భూపాలపల్లి మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకటరమణ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేసి,బెదిరించి మా పార్టీ శాసనసభ్యుల పైన ఆరోపణలు చేయడం పైశాచిక ఆనందం పొందడం సరైనది కాదని ఆయన విమర్శించారు. మేము వేసిన పెయింట్ పైన మీరు వాల్ రైటింగ్ రాసి మమ్మల్ని నిందించడం మీయొక్క శాడిస్ట్ విధానాన్ని ఖండిస్తున్నామని, మేము తప్పులు చేయము.. మీరు చేసే తప్పులు చేసి మా పైన రుద్దకండి కాబట్టి ప్రజలు మేధావులు గమనించాలని పార్టీ అధ్యక్షులు నరసయ్య ప్రకటనలో కోరారు.మేము మొదటగా వేసినటువంటి వైట్ పెయింట్ మోరిని మీ ముందు ఉంచుతున్నామని ఫోటోలు పంపించి ప్రకటన విడుదల చేశారు. ఏది ఏమైనా ఇరు పార్టీలు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడం రేగొండ మండలంలో శనివారం మొదలు కావడంతో ఎంత దూరం వెళతారో లేచి చూడాల్సిందే మరి..... ఇరు పార్టీల వారు ఆరోపించుకోవడం తప్ప ఫిర్యాదు ఎవరు చేయలేనట్టు సమాచారం.

# గ్రామాల వారీగా కులగణన లెక్కలు ప్రకటించాలి

**స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్స్ ఇవ్వాలి.**
**పులి దేవేందర్ ముదిరాజ్**
**మెపా వ్యవస్థాపక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు.**
**అచ్చునూరి కిషన్ ముదిరాజ్**
**మెపా ములుగు జిల్లా అధ్యక్షుడు.**




**ములుగు ప్రతినిధి ఏప్రిల్ 19 :** ములుగు జిల్లా కేంద్రంలో మెపా (ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రోఫెషినల్స్ అసోసియేషన్) జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు అచ్చునూరి కిషన్ ముదిరాజ్ అధ్వర్యంలో ముఖ్య నాయకుల అత్యవసర సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మెపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్ విచ్చేసి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు మేనిఫెస్టో లో ప్రకటించిన కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ను వెంటనే అమలు చేసి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలిని, మేమెంతో మాకు అంతా వాటా అన్ని రంగాల్లో కల్పించాలి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.అలాగే మెపా ములుగు జిల్లా అధ్యక్షుడు, గౌరవ అధ్యక్షుడు అచ్చునూరి కిషన్ ముదిరాజ్, బండి రాజు ముదిరాజ్ సంయుక్తంగా మాట్లాడుతూ...స్వాతంత్ర్య వచ్చినప్పటి నుంచి అగ్ర వర్ణాల చేతి'లో, వారి మోసపూరిత మాటలకు బీసీ'లు అన్ని రంగాల్లో అణిచివేతకు, అవమా నాలకు, అభివృద్ధి' కి, వెనుక బాటు గురి అవుతునే ఉన్నారు.కానీ వారి బతుకు ల్లో ఎక్కడ మార్పు కనబడ దం లేదు కావున ఈ మధ్య కాలంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కులగణన లెక్కలను గ్రామాల వారీగా ప్రకటించి, కులగణన ఆధారంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్స్ ఇవ్వాలని, లేనియెడల ప్రతి జనరల్ స్థానాల్లో బీసీలు అత్యధిక స్థానాల్లో పోటో చేసి బీసీల సత్తా ఏంటో నిరూపిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెపా ములుగు జిల్లా గౌరవ అధ్యక్షుడు బండి రాజు ముదిరాజ్, మెపా ములుగు జిల్లా అధ్యక్షుడు అచ్చునూరి కిషన్ ముదిరాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కల నాగరాజు ముదిరాజ్, జిల్లా ఉపాధ్యక్షుడు భూమ నరేష్ ముదిరాజ్, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ ముదిరాజ్, మహబూబాబాబ్ జిల్లా అధ్యక్షుడు దుండి అశోక్ ముదిరాజ్, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు పోలుదాసరి రాము ముదిరాజ్, వెంకటాపూర్ మండల అధ్యక్షుడు మేకల రమేష్ ముదిరాజ్,చోప్పరి రాజేందర్ ముదిరాజ్, మల్లెబోయిన వెంకటేష్




ముదిరాజ్, మల్లికార్జున్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పొలాల్లో ఇసుక మేటలు

**ఇబ్బందులు పడుతున్న రైతులు**
**-ఇసుక మేటలను బయటకు తీసేందుకు అనుమతులివ్వండి**
**-కలెక్టర్ గారూ జర రైతుల మొర ఆలకించండి**
**-ములుగు జిల్లా కలెక్టర్ కు లక్ష్మీదేవి పేట, బూరుగుపేట రైతుల విజ్ఞప్తి**





**ములుగు ప్రతినిధి ఏప్రిల్ 19** గత వర్షాకాలంలో కురిసిన భారీ వర్షాల కారణంగా లక్ష్మీదేవి పేట, బూరుగుపేట గ్రామాల మధ్యలో గల మారేడుగొండ చెరువు కట్ట పూర్తిగా తెగిపోవడంతో చెరువు చుట్టుపక్కల గల వ్యవసాయ భూముల్లో ఇసుక మేటలు పెట్టాయి. దీంతో వరి పంటను వేసుకునే రైతులు ఆ ఇసుక మేటల కారణంగా..పంటలు పండించలేక ఇబ్బందులు పడుతున్నారు. ఆ ఇసుక మేటలను బయటకు తీసేందుకు అనుమతులివ్వాలని, ములుగు జిల్లా కలెక్టర్ కు బాధిత రైతులు మొరపెట్టుకుంటున్నారు.వారి మొరను ఆలకించి..వెంటనే కలెక్టర్, సంబంధిత అధికారులు స్పందించి ఇసుక మేటలను తీసేందుకు అనుమతులిచ్చి..రైతులు వారి భూములల్లో పంటలను పండించుకునేందుకు అవకాశం కల్పించాలని ఆ రెండు గ్రామాల రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతోనే షార్ట్ సర్క్యూట్

**-రైతు వేసిన తోటలో షార్ట్ సర్క్యూట్ కారణంగా కాలిపోయిన మొక్కలు**
**-మొక్కలకు, చెట్లకు నష్టపరిహారం ఉండదంటూ విద్యుత్ అధికారుల నిర్లక్ష్యపు సమాధానాలు**
**-చట్టపరంగా తేల్చుకుంటానంటున్న మహిళా రైతు పాలెపు మాధవి**



**మొగుళ్ళ పల్లి ఏప్రిల్ 19 :** విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతోనే తన పంట చేనులో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగిందని,దీంతో వేసిన పంట మొత్తం పూర్తిగా దగ్ధమైపోయిం దని మహిళా రైతు పాలెపు మాధవి ఆందోళన చెందుతుంది. ఈ సందర్భంగా శనివారం ఆమె జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్ర ంలో నిర్వహించిన విలేకరులతో సమావేశంలో మాట్లాడింది. తనకు మండలంలోని ముచినిపర్తి గ్రామ శివారులో ఉన్న 1.20 ఎకరాలలో పండ్ల తోటను సాగు చేశానని, అయితే గత మూడు రోజులుగా ఈదురు గాలులతో కురిసిన భారీ వడగండ్ల వాన కారణంగా తన భూమిలో ఉన్న విద్యుత్ స్తంభం వైర్లు తెగి కింద పడడంతో అందులో వేసిన పంట అగ్నికి ఆహుతి అయిందన్నారు. దీంతో తనకు 20 లక్షల ఆస్తి నష్టం జరిగిందన్నారు.

ఆరు సంవత్సరాలుగా కష్టపడి పండించినటు వంటి పంట బూడిద పాలు కావడంతో తాను బోరున విలపించింది.ఇట్టి విషయమై విద్యుత్ శాఖ అధికారు లను సంప్రదించగా..వారు నిర్లక్ష్యమైన సమాధానం చెబుతున్నా రని ఆవేదనను వ్యక్తం చేసింది. మొక్కలకు, చెట్లకు నష్టపరిహారం ఉండదంటూ నిర్లక్ష్యంగా చెప్పిన సమాధానం ఆమెను కంట నీరు పెట్టేటట్లు చేసింది.ఇట్టి విషయంలో విద్యుత్ శాఖ అధికారుల తీరుపై చట్టపరంగాతేల్చుకుంటానని ఆమె విలేకరులకు తెలిపింది

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# బారువా తీరంలో తాబేళ్ల పండుగ

## కేంద్ర మంత్రి రామ్మోహన్ చేతుల మీదుగా ప్రారంభం



**సోంపేట శ్రీకాకుళం జిల్లా** :సర్దార్ గౌతు లచ్చన స్ఫూర్తితో బారువా బీచ్‌ను ప్రత్యేక చర్యలతో మరో గోవా తరహాలో టూరిజం స్పాట్‌గా తీర్చిదిద్దుతామని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. శ్రీకాకుళం జిల్లా సోంపేట మండలంలోని సుందర బారువ సాగర తీరంలో మే 2, 3 తేదీల నుంచి బీచ్ ఫెస్టివల్స్ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. బారువా తీరం ఒక అద్భుత వేడుకకు వేదిక కానుందని, ఇది రెండో గోవా రీతిలో తలపించేట్టుగా అన్ని రకాల హంగులతో అభివృద్ధి చేస్తామని అన్నారు. స్థానికుల సహకారంతో ప్లాస్టిక్ రహిత బీచ్‌గా తీర్చిదిద్ది, అన్ని రాష్ట్రాల ప్రజలకు గొప్ప పర్యాటక కేంద్రంగా బారువ సముద్రతీరాన్ని తీర్చిదిద్దటమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అన్నారు.ప్లాస్టిక్ రహితంగా చేస్తే మరింత అభివృద్ధి..స్థానిక ప్రజలు ప్లాస్టిక్ రహిత బీచ్‌గా తీర్చిదిద్దినప్పుడే ఈ ప్రాంతానికి సీఎం చంద్రబాబుని తీసుకువచ్చి అన్ని విధాలుగా అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికతో చర్యలు తీసుకుంటామని కేంద్ర మంత్రి రామ్మోహన్ అన్నారు. ఉదయం ఒలివ్ రిడ్లీ తాబేలు ఉత్సవంలో పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో తాబేలు పిల్లలను సముద్రంలోకి విడిచిపెట్టి ప్రకృతి ప్రేమికులకు, పర్యావరణ కార్యకర్తలకు ప్రత్యేక అనుభూతిని పరిచయం చేశారు.

# కర్నూలు క్యాన్సర్ ఆస్పత్రిలో అత్యాధునిక సేవలు

## మంత్రి సత్యకుమార్



**కర్నూలు** : రాష్ట్రంలోనే ఎక్కడా లేనివిధంగా కర్నూల్ క్యాన్సర్ హాస్పిటల్ లో అత్యాధునిక సేవలు ప్రజలకు అందుబాటులో తెచ్చినట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ వెల్లడించారు. శనివారం కర్నూలు జిజిహెచ్ లో రూ.120కోట్లతో ఏర్పాటు చేసిన క్యాన్సర్ హాస్పిటల్ ను ఆయన పరిశీలించారు. హాస్పిటల్ తో పాటు అందులో రూ.20కోట్లతో ఏర్పాటు చేసిన పరికరాలు, వార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ కర్నూలులో రూ.120కోట్లతో స్టేట్ క్యాన్సర్ హాస్పిటల్ ప్రారంభించినట్లు తెలిపారు. ఆసుపత్రిలో అత్యధికంగా దాదాపు రెండు ఎకరాల్లో ఈ ఆసుపత్రి నిర్మించామని, ఏ ప్రభుత్వ ఆసుపత్రి లేని విధంగా కాన్సర్ ప్రభుత్వ ఆసుపత్రి ఏర్పాటు చేశామని మంత్రి వెల్లడించారు. రూ.20కోట్ల విలువైన యంత్రాంగాలను ఇందులో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రూ.10కోట్ల మౌళిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేశామన్నారు.ప్రపంచంలో అత్యంత సేవలను కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. క్లిష్టమైన సర్జరీలు కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగిన విషయాన్ని గుర్తు చేశారు. ఈసంవత్సరంలో రోజూ మార్పులు తీసుకొచ్చిన సిబ్బందిని మంత్రి అభినందించారు. అధునాతనమైన టెక్నాలజీతో సేవలు ఉచితంగా అందిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో 40శాతం ప్రభుత్వ డాక్టర్ల కొరత ఉందన్నారు.

# వైసిపి చేజారిన విశాఖ మేయర్ పీఠం కూటమి ఘన విజయం



**విశాఖపట్నం:**విశాఖపట్నం వైజాగ్ మేయర్ పై కూటమి ప్రవేశ పెట్టిన అవిశ్వాసం తీర్మానం లో కూటమి విజయం సాధించింది.. మహా విశాఖ నగర పాలక సంస్థ (జీవీఎంసీ) మేయర్ గొలగాని హరివెంకటకుమారిపై కూటమి కార్పొరేటర్లు అవిశ్వాస తీర్మానం నోటీస్ ఇవ్వడంతో శనివారం కౌన్సిల్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు.. జీవీఎంసీ ఇన్‌చార్జి కమిషనర్, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి కూటమికి చెందిన 74 మంది సభ్యులు హాజరయ్యారు.. వైసిపి సభ్యులు ఈ సమావేశాన్ని బహిష్కరించారు. కాగా అవిశ్వాస తీర్మానం గెలవాలంటే 74 మంది సభ్యులు అవసరం కాగా, ఆ బలం కూటమికి ఉండటంతో ఈ తీర్మానంలో కూటమి విజయం సాధించింది.. దీంతో ప్రస్తుతం మేయర్ హరివెంకటకుమారి పదవిని పోగొట్టుకున్నారు..అవిశ్వాస పరీక్ష ఇలా జరిగింది.అవిశ్వాస తీర్మాన పరీక్షకు విశాఖ నగరపాలక సంస్థ కార్యాలయంలో శనివారం కౌన్సిల్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి 74 మంది కూటమి సభ్యులు హాజరయ్యారు. విశాఖ ఇన్‌ఛార్జి కమిషనర్, కలెక్టర్ అధ్యక్షతన సమావేశం జరిగింది. జీవీఎంసీ కౌన్సిల్ సమావేశంలోకి ఇతరులను అనుమతించలేదు. కార్పొరేటర్లు హాల్‌లోకి రాగానే ఫోన్లు ఫ్లైట్ మోడ్‌లో పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఉదయం 11 గంటలకు హెడ్ కౌంట్ అనంతరం అందరి వద్ద సంతకాలు తీసుకున్నాక ఓటింగ్ జరిగింది. విశ్వాస పరీక్షకు ఏర్పాట్లను ముందు నుంచీ జిల్లా కలెక్టర్, జీవీఎంసీ ప్రత్యేక అధికారి హరేంధిరప్రసాద్ దగ్గరుండి పర్యవేక్షించారు.

# మా వోళ్లు ఓటేయరు బీఆర్ ఎస్ సంచలన ప్రకటన

**హైదరాబాద్** :హైదరాబాద్ స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ప్రధాన ప్రతిపక్షం బీఆర్ ఎస్ సంచలన నిర్ణయం తీసుకుంది. తమ పార్టీకి చెందిన కార్పొరేటర్లు ఎవరూ కూడా.. ఎన్నికల ప్రక్రియలో పాల్గొన బోరని తెలిపింది. ఈ మేరకు పార్టీ తరఫున ఓటింగుకు ముందు రోజు విప్ జారీ చేయనున్నట్టు వివరించిం ది. దీంతో తాము ఎమ్మెల్సీ ఎన్నికల్లో తటస్థంగా ఉన్నట్టని ప్రకటించింది. ఈ మేరకు తాజాగా.. ఈ నెల 23న ఒకే ఒక్క ఎమ్మెల్సీ స్థానానికి ఎన్నిక జరగనుంది. ఈ ఎన్నికల్లో బీఆర్ ఎస్ పార్టీ దూరంగా ఉంది. బీజేపీ, ఎంఐఎంలు మాత్రమే పోటీ పడుతున్నాయి. ఈ విషయంపైనా బీఆర్ ఎస్ క్లారిటీ ఇచ్చింది. తమకు చాలినంత బలం లేనందుకే.. పోటీకి దూరంగా ఉన్నామని స్పష్టం చేసింది. అదేసమయంలో వేరే పార్టీకి మద్దతు ఇవ్వబోమని.. అందుకే ఓటింగుకు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నామని ప్రకటిం చింది. దీంతో బీజేపీ, కాంగ్రెస్, ఎంఐఎంల సభ్యులు మాత్రమే ఓటింగ్‌లో పాల్గొననున్నారు.ఇదిలావుంటే.. ఎంఐఎంతో పోల్చుకుంటే.. బీజేపీకి సభ్యుల కొరత ఉంది. ఎంఐఎంకు 49 మంది కార్పొరేటర్లు ఉన్నారు. అదేవిధంగా హైదరాబాద్ ఎంపీ కూడా ఎక్స్ అఫిషియో సభ్యుడిగా పోలింగ్‌లో పాల్గొనే అవకా శం ఉంది. మొత్తంగా ఈ సీటు విషయంలో బీజేపీ చేస్తున్న పోరాటం కేవలం నామమాత్రంగానే మిగిలి పోనుంది. మరోవైపు.. ముందుగానే కాంగ్రెస్‌కు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎంఐఎం సహకరించిం ది. ఈ క్రమంలో ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ కార్పొరేటర్లు.. ఎంఐఎంకు అనుకూలంగా ఓటేసే అవకాశం ఉంది. ఫలితంగా ఎంఐఎం విజయం తథ్యమని అంటున్నారు.

# ఉక్రెయిన్ లో భారత ఫార్మా సంస్థపై క్షిపణి దాడి



**రష్యా** :షెడ్యూల్ ఖరారైతే సరిగ్గా నెల రోజుల్లో భారత ప్రధాని మోదీ రష్యాలో పర్యటిం చనున్నారు. ఆ దేశ విక్టరీ డే పరేడ్ కు హాజరవ నున్నారు. సహజంగా మోదీ ఏ దేశానికి వెళ్లినా భారత సంతతి ప్రజలు ఆయనకు స్వాగతం పలుకుతుంటారు. కాగా, రష్యా మూడేళ్ల రెండు నెలలుగా ఉక్రెయిన్ పై యుద్ధం చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఆ దేశ మౌలిక వసతులను కూడా ధ్వంసం చేస్తోంది. ఉక్రెయిన్ రాజధాని కీవ్ ను కూడా వదలడం లేదు.తాజాగా కీవ్ లోని భారత ఫార్మా సంస్థ గోదాంపై క్షిపణి దాడి జరిగింది. ఇది ఎవరు చేశారనేది మాత్రం బయటపడడం లేదు. ఉక్రెయిన్ ఏమో రష్యా పనే అని ఆరోపిస్తోంది. రష్యన్ రాయబార కార్యాలయం మాత్రం.. ఉక్రెయిన్ వైమానిక దళం చేసిందని చెబుతోంది.

# ఏఐ దెబ్బ వ్యవసాయ భూములే నిజమైన ఆస్తి

**హైదరాబాద్** :ప్రస్తుతం ఏఐ వేగంగా అన్ని రంగాల్లోనూ విస్తరిస్తోంది. దీంతో అనేక రంగాల్లో ఉద్యోగాలు ఊడిపోతున్నాయి. ఎన్ని ఏఐలు వచ్చినా దెబ్బతినని ఒకే ఒక్క రంగం వ్యవసాయ రంగం. ఏఐ మన ఉద్యోగాలను మింగేసినా, ప్రతి ఒక్కరికీ తిండి కావాల్సిందే కదా. వ్యవసాయం చేసే వాళ్లకు త్వరలోనే బాగా డిమాండ్ పెరిగే అవకాశాలు ఉన్నట్లు నిపుణులు చెబుతున్నారు.ప్రపంచంలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్(ఏఐ) అనేక రంగాల్లో దూసుకుపోతున్న తీరు చూస్తే, ఇక ఉద్యోగాల సంగతి అంతే అని చాలా మంది అనుకుంటున్నారు.కానీ చాలా మంది దీనిని మాత్రం పెద్దగా పట్టించుకోవడం లేదు. ఏం కాదు.. అంత సీన్ ఏం ఉండదు లే అని లైట్ తీసుకుంటున్నారు. ఆందోళన చెందుతున్న వాళ్లంతా పిరికి వాళ్లని కొట్టి పారేస్తున్నారు.కానీ వాస్తవం మాత్రం చాలా సీరియస్ గా ఉంది. ఇవాళ చాలా మంది సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు, బాగా సంపాదించే వాళ్లు కోట్లు పెట్టి లగ్జరీ విల్లాలు, గేటెడ్ కమ్యూనిటీల్లో భారీగా



పెట్టుబడుతు పెడుతున్నారు. కానీ ఏఐ బాగా పెరిగిపోతే ఇవన్నీ వేస్ట్ పెట్టుబడులుగా మారే ప్రమాదం ఉంది. చాలా మందికి ఉద్యోగాలు ఊడిపోతే అంతంత అద్దెలు కట్టడానికి లేదా ఆ ఇళు కొనడానికి ఎవరూ ముందుకు రాకపోవచ్చు.ఏఐ చాలా ఉద్యోగాలను తీసుకున్నా ఎప్పటికీ విలువ తగ్గనిది ఒక్కటే.. అదే వ్యవసాయం. ప్రతి మనిషికీ తిండి ఎప్పుడూ ముఖ్యమే కదా. కానీ బాధాకరమైన విషయం ఏంటంటే..చివరికి ఏఐ చాలా పరిశ్రమలను ఆక్రమించినా బతికేది వ్యవసాయ రంగం మీదనే. అందుకే ఇప్పుడు చాలా మంది ఎకనామిస్టులు లగ్జరీ ఇళ్లకు బదులు మంచి భూమిలో లేదా ఫామ్‌హౌస్‌లలో పెట్టుబడి పెట్టాలని సలహా ఇస్తున్నారు. రేపు ఉద్యోగాలు ఊడిపోతే మనంతట మనమే పండించుకుని బతకగలిగితే అదే పెద్ద ఆస్తి అవుతుంది.ఆహారానికి ఎల్లప్పుడూ డిమాండ్ ఉంటుంది. ఒకవేళ అందరికీ ఉద్యోగాలు పోతే, కనీసం తిండి పెట్టడానికి అయినా గవర్నమెంట్లు కదలాల్సి ఉంటుంది. అందుకే వ్యవసాయ భూమి కొనడం చాలా తెలివైన పని. రాబోయే రోజుల్లో ఈ భూముల ధర గేటెడ్ విల్లాల కంటే కూడా భారీగా పెరిగిపోవచ్చు. వ్యవసాయం ఒక్కటే అందరినీ నిలబెట్టే బిజినెస్ కావచ్చు. అందుకే ఈ తరంలోని వాళ్లు వీలైనంత ఎక్కువ వ్యవసాయంలో పెట్టుబడి పెడితే, ఏఐ రాజ్యం వచ్చినా మన పిల్లలకు మనం ఇచ్చే గొప్ప ఆస్తి అదే అవుతుంది.

# తణుకు.. పొలిటికల్ వణుకు



**గోదావరి:**ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని తణుకు నియోజకవర్గంలో రాజకీయ రచ్చ చోటు చేసుకుంది. గత నాలుగు రోజులుగా ఇక్కడ పాలిటిక్స్ హెటెక్కినా.. ఇప్పుడు మాత్రం మరింత పెరిగింది. ఒకరకంగా చెప్పాలంటే కాక రేపుతోంది. అధికార టీడీపీ వర్సెస్ ప్రతిపక్ష వైసీపీ నాయకుల మధ్య దుమ్మురేపేలా మాటల యుద్ధం సాగుతోంది. వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావును ఉద్దేశించి.. టీడీపీ ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ పరుషంగానే వ్యాఖ్యానించారు. హెచ్చరించారు. నియోజకవర్గంలో తిరగకుండా చేస్తామని వార్నింగ్ ఇచ్చారు.దీంతో ఇరు పక్షాల రాజకీయ యుద్ధం పీక్ స్టేజ్‌కు చేరింది. కొన్నాళ్ల కిందట.. కారుమూరి మీడియాతో మాట్లాడుతూ.. నియోజక వర్గంలో ప్రజలకు ఎవరూ అందుబాటులో ఉండడం లేదని అధికార పార్టీ నాయకులను ఉద్దేశించి తీవ్ర పదజాలంతో దూషించారు. అప్పట్లోనే కారుమూరిపై టీడీపీ నాయకులు ఫైరయ్యారు. దీనికి ముందు తణుకు వైసీపీ కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో కారుమూరి రెచ్చిపోయారు. ఎందుకూ పనికిరాని ఒక వ్యక్తి ఇక్కడ గెలిచాడని వ్యాఖ్యానించారు. ఈ క్రమంలో ఆయన దూషణలకు కూడా దిగారు. ఈ వ్యాఖ్యలపై ఎమ్మెల్యే ఆరిమిల్లి స్పందిస్తూ.. ఘాటుగా వ్యాఖ్యానించారు.మరోవైపు.. సోషల్ మీడియాలో కారుమూరి బ్యాచ్ మరింత రచ్చ చేసింది. ఎమ్మెల్యే ఆరిమిల్లిపై తప్పుడు ప్రచారానికి దిగిందని ఆయన వర్గం నిప్పులు చెరుగుతోంది. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి పొద్దుపోయాక.. మరోసారి రాధాకృష్ణ కారుమూరికి వార్నింగ్ ఇచ్చారు.ఇప్పుడు మాటలు మాట్లాడుతూ తప్పుడు వ్యవహారాలు చేసిన కారుమూరి నాగేశ్వరరావును నియోజకవర్గంలో ఇకపై తిరగనివ్వబోం. నోటి దురద కంట్రోల్ చేసుకోకుండా మాట్లాడుతున్నాడు. నూకలు చెల్లిస్తాం అని తీవ్రంగా విమర్శలు గుప్పించారు.దీనికి కౌంటర్‌గా వెంటనే స్పందించిన కారుమూరి.. నూకలు చెల్లిస్తాం అంటే, తనను హత్య చేసేందుకు కుట్ర పన్నుతున్నారని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు.నాకు నూకలు చెల్లుతాయని ఎమ్మెల్యే ఆరిమిల్లి చెప్పడం చూస్తుంటే.. హత్య చేయాలని చూస్తున్నాం అని వ్యాఖ్యానించారు. ఎంపీటీసీ ఎన్నికల్లో తన ఇంటిని ముట్టడి చేయడం అందులో భాగమన్నారు. రోజుకి నాలుగు గంటలు తన గురించే ఆలోచిస్తూ ఎమ్మెల్యే ఆరమిల్లి బీపీ పెంచుకుంటున్నారని, చదువుకున్న అజ్ఞానితో తాను ఇక, మాట్లాడేది లేదని.. తనకు సంస్కారం ఉందని వ్యాఖ్యానించారు. మొత్తానికి తణుకు రాజకీయం ఒకరకంగా ఇరు పక్షాల మధ్య వణుకు పుట్టిస్తోంది.

# తెలంగాణ ఇంటర్ ఫలితాలు ఆ రోజే ప్రభుత్వ ప్రకటన

**హైదరాబాద్** :తెలంగాణ ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. ఇంటర్ ఫలితాల కోసం వేచి చూస్తున్న విద్యార్థుల కు బిగ్ అప్డేట్ ఇచ్చింది. ఇంటర్ ఫలితాల కోసం పెద్ద సంఖ్యలో విద్యార్థులు వేచి చూస్తున్నారు. అటు ఏపీలో ఇంటర్ ఫలితాలు గత వారం విడుదల చేసారు. పదో తరగతి ఫలితాలు 23న విడుద ల చేయాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. కాగా, ఇప్పుడు తెలంగాణలో ఇంటర్ ఫలితాల విడుదల పైన ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది.తెలంగాణలో ఇంటర్ పరీక్షలు రాసిన విద్యార్థులు ఫలితాల కోసం వేచి చూస్తున్నారు. విద్యార్థుల ఉత్కంఠకు తెర దించుతూ ఈ నెల 22న ఫలితాల విడుదల చేయనున్నట్ల ప్రభుత్వం ప్రకటన చేసింది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఈ ఫలితాలను ప్రకటించనున్నారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్ సెకండ్ ఇయర్ ఫలితాలను ఒకేసారి విడుదల చేయనున్నారు. నాంపల్లిలోని ఇంటర్మీడియట్ బోర్డు కార్యాలయంలో 22న



ఉదయం 11 గంటలకు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ఫలితాలను విడుదల చేస్తారు. ఈ కార్యక్రమంలో ఇంటర్ బోర్డు సెక్రటరీ కృష్ణ ఆదిత్య సహా అధికారులు పాల్గొననున్నారు. ఇంటర్ ఫలితాలు నేరుగా ఇంటర్మీడియట్ బోర్డు అధికారిక వెబ్‌సైట్ కాగా, మార్చి 5వ తేదీ నుంచి 1532 కేంద్రాల్లో ఇంటర్ పరీక్షలను నిర్వహించారు. మొత్తంగా రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్ పరీక్షలకు 9, 96,971 మంది విద్యార్థులు హాజరయ్యారు. వీరంతా రిజల్ట్స్ కోసం ఆత్రుతగా ఎదురు చూస్తున్నారు. మార్చి 18 నుంచే స్పాట్ వాల్యుయేషన్ను 19 కేంద్రాల్లో ప్రారంభించిన ఇంటర్ బోర్డు అనుకున్న సమయానికే ఫలితాలు ఇచ్చేలా పకడ్బందీ ఏర్పాట్లు చేసింది. తొలిసారిగా రాండమ్ రీవాల్యుయేషన్ సైతం నిర్వహించి ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా ఇంటర్మీడియట్ బోర్డ్ జాగ్రత్తలు తీసుకుంది. దీంతో రెండు దశల్లో పరిశీలన చేసిన తర్వాతే ఫలితాల వెల్లడికి ఇంటర్ బోర్డు సిద్ధమైంది. సిజిజి ఆమోద ము ద్రలతో ప్రభుత్వం అనుమతి తీసుకొని ఈనెల 22న ఫలి తాలు వెల్లడించనున్నట్లు అధికారులు తెలిపారు. ఫలితాల వెల్లడి త ర్వాత రీకౌంటింగ్, రీవాల్యుయేషన్‌కు సైతం అవకాశం ఇవ్వనున్నారు.

# బట్టేబాజ్ విజయసాయిరెడ్డి.. రాజ్ కసిరెడ్డి సంచలన ఆడియో



**అమరావతి:**మద్యం స్కాంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న రాజ్ కసిరెడ్డి సంచలన ఆడియో విడుదల చేశారు. తనపై వైసీపీ మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి చేసిన ఆరోపణలు ఖండిస్తూ తగిన సమయంలో విజయసాయిరెడ్డి బాగోతం బయటపెడతానంటూ హెచ్చరించారు. మద్యం స్కాంలో తనకు పోలీసులు నోటీసులు ఇచ్చారని, ఆ నోటీసులపై న్యాయ పోరాటం చేస్తున్నానని వివరించారు. కోర్టు తీర్పు తర్వాత విచారణకు సహకరిస్తానని ఆ వీడియోలో రాజ్ కసిరెడ్డి స్పష్టం చేశారు.ఏపీ లిక్కర్ స్కాంపై సిట్ విచారణ ఓ వైపు కొనసాగుతుండగా, మరోవైపు కేసులో పాత్రధారులు, సూత్రధారులుగా చెబుతున్న వారి మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. ప్రధానంగా మద్యం స్కాంలో కర్త, కర్మ, క్రియా అంతా మాజీ ఐటీ సలహాదారు రాజ్ కసిరెడ్డి అంటూ మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి చెబుతున్న విషయం తెలిసిందే. గత నెలలో ఒకసారి ఈ విషయాన్ని చెప్పిన విజయసాయిరెడ్డి.. శుక్రవారం సిట్ విచారణ అనంతరం మళ్లీ అదే మాట చెప్పారు. మరోవైపు సిట్ విచారణకు రాకుండా పరార్ అయిన రాజ్ కసిరెడ్డిపై మరిన్ని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.దీంతో మద్యం స్కాంలో తన పాత్ర లేదని, విజయసాయిరెడ్డి చెప్పిన మాటలను వింటూ మీడియా ఒకే రకమైన వాదన వినిపిస్తోందని రాజ్ కసిరెడ్డి తన ఆడియో సందేశంలో ఆరోపించారు. తన వాదనను కూడా మీడియా ప్రచారం చేయాలన్నారు. మద్యం స్కాంపై తనను సాక్షిగా పేర్కొంటూ విచారణకు రమ్మని పోలీసులు నోటీసిచ్చారని చెప్పారు. అయితే తన న్యాయవాదులు సలహా మేరకు ఆ నోటీసులపై హైకోర్టు, ఆ తర్వాత సుప్రీంకోర్టును ఆశ్రయించానని రాజ్ కసిరెడ్డి తెలిపారు. అదేవిధంగా ముందస్తు బెయిల్ పిటిషన్ కూడా దాఖలు చేశానని వెల్లడించారు. నోటీసులు ఇచ్చిన సమయంలో తాను విచారణకు వచ్చే సమయంలో ఏమైనా రికార్డులు తేవాలా? అని కూడా సిట్ అధికారులను కోరినట్లు చెప్పారు.కానీ, వైసీపీ మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి మాత్రం పదేపదే తన పేరు చెబుతుండటం,
దాన్ని మీడియా అంతే ప్రాధాన్యమిస్తూ ప్రచారం చేయడంపై రాజ్ కసిరెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. "బట్టేబాజ్ విజయసాయిరెడ్డి" అంటూ తన ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. విజయసాయిరెడ్డి వ్యవహారాలన్నీ తనకు తెలుసుని, తగిన సమయంలో ఆయన బాగోతం బయటపెడతానని తేల్చిచెప్పారు.

# శబరి ఎక్స్‌ప్రెస్‌పై తాజా సమాచారం

## : అయ్యప్ప స్వాములకు సౌకర్యం

**సికింద్రాబాద్** :వేసవి సెలవుల్లో రైల్వేకు ప్రయాణికుల తాకిడి అధికంగా ఉంటుంది. వివిధ పుణ్యక్షేత్రాలు, పలు పర్యాటక ప్రాంతాలను సందర్శించడానికి, దూర ప్రాంతాలకు రాకపోకలు సాగిం చాలనుకునే వాళ్ల రద్దీ ఎక్కువగా కనిపిస్తుంటుంది సీజన్‌లో. వాళ్లంతా కూడా రైళ్ల మీదే ఎక్కువగా ఆధారపడుతుంటారు.ఈ రద్దీని దృష్టిలో ఉంచుకుని రైల్వే అధికారులు పలు ప్రత్యేక రైళ్లను ప్రవేశపెట్టడం ఆనవాయితీగా వస్తోంది. సికింద్రాబాద్ ప్రధాన కేంద్రంగా కార్యకలాపాలను నిర్వహిస్తోన్న దక్షిణ మధ్య రైల్వే అధికారులు- పలు ప్రత్యేక రైళ్లను అందుబాటులోకి తీసుకుని రానున్నట్లు ఇదివరకే ప్రకటించారు.అదే సమయంలో సికింద్రాబాద్- తిరువనంతపురం మధ్య నడిచే శబరి ఎక్స్‌ప్రెస్‌పై తాజా సమాచారాన్ని వెల్లడించారు రైల్వే అధికారులు. ఈ ఎక్స్‌ప్రెస్‌కు



కొత్తగా ఎల్‌హెచ్‌బీ బోగీలను అమర్చారు. ఈ ఎల్‌హెచ్‌బీ కోచ్‌లు ఈ ఎక్స్‌ప్రెస్‌కు అందుబాటులోకి రావడం ఇదే తొలిసారి కావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. జర్మనీకి చెందిన లింకె-హాఫ్మన్- బుష్క్ సంస్థ డిజైన్ చేసిన బోగీలు ఇవి. చెన్నై, పంజాబ్‌లోని కపుర్తలా, రాయ్‌బరేలీల్లో గల రైల్వే కోచ్ ఫ్యాక్టరీల్లో ఇవి తయారవుతాయి. ఐసీఎఫ్ రూపొందించిన బోగీలతో పోల్చుకుంటే ఈ ఎల్‌హెచ్‌బీ కోచ్‌లు మరింత సౌకర్యంగా, విలాసవంతంగా ఉంటాయి.గరిష్టంగా 160 కిలో మీటర్ల వేగానికి అనుగుణంగా ఎల్‌హెచ్‌బీ కోచ్‌లు రూపొం దాయి. యాంటీ టెలిస్కోపిక్, అడ్వాన్స్‌డ్ న్యూమాటిక్ బ్రేక్ సిస్టమ్, యాంటీ కొలిషన్ అవాయిడ్ సిస్టమ్ ఇన్- బిల్ట్‌గా ఉంటాయి.

## డెడ్లీ రెయిన్ ఒక్క వాన దెబ్బకు హైదరాబాద్ బ్లాక్ అవుట్



**హైదరాబాద్:**అకాల వర్షానికి హైదరాబాద్.. అతలాకు తలమైంది. అల్లకల్లోలానికి గురైంది. ఏకబిగిన కుండపోతగా కురిసిన అతి భారీ వర్షం దెబ్బకు చివురుటాకులా వణిక ి పోయింది. లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. పలు నివాసాల్లో వర్షపునీరు చేరింది. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడటం వల్ల జనం అంధకారంలో గడిపారు.మహారాష్ట్ర నుండి మన్నార్ గల్ఫ్ వరకు మరాఠ్వాడ, కర్ణాటక, రాయలసీమ, తమిళనాడు మీదుగా సముద్ర మట్టానికి కిలో మీటర్ ఎత్తులో ఏర్పడిన అల్పపీడన ద్రోణి ఏర్పడింది. దీని ప్రభావంతో ఈ బెల్ట్‌లో తేలిక పాటి నుంచి భారీ వర్షాలు కురుస్తోన్నాయి. వర్ష తీవ్రత నేడు కూడా ఉంటుందని భారత వాతావరణ కేంద్రం తెలిపింది.ఈ ద్రోణి ప్రభావంతో దాదాపు రెండు గంటలపాటు హైదరాబాద్‌లో భారీ వర్షం దంచికొట్టింది. ఈదురు గాలులు వీచాయి. వర్షం ధాటికి నగర రోడ్లన్నీ చెరువులను తలపించాయి. వరద నీరు రోడ్లపై పోటెత్తింది. ప్రవాహాన్ని తలపించింది. ఫలితంగా పలు ప్రాంతాల్లో వాహనాల రాకపోకలు స్తంభించిపోయాయి. వాహనదారులు గంటల కొద్దీ పడిగాపులు పడాల్సొచ్చింది.టోలీచౌకి, షేక్‌పేట్, రాయదుర్గం, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఫిల్మ్ నగర్, నానల్ నగర్, లంగర్ హౌజ్, గోల్కొండ, పాతబస్తీ, మాసబ్ ట్యాంక్, ఖైరతాబాద్, ట్యాంక్‌బండ్, రాజ్‌భవన్ రోడ్, లక్డీకాపూల్, పంజాగుట్ట, సోమాజిగూడ, ప్రకాష్ నగర్, మెట్టుగూడ, ఉప్పల్, సికింద్రాబాద్, రాణిగంజ్, నాంపల్లి, కోటి, అబిడ్స్, మొజాంజాహీ మార్కెట్, అఫ్జల్ గంజ్ తదితర ప్రాంతాలు జలమయం అయ్యాయి.శుక్రవారం రాత్రి 10 గంటల సమయానికి నగరంలోని వివిధ ప్రాంతాల్లో 60కి పైగా చెట్లు నేలకూలాయి. ఈ మేరకు హైడ్రాకు ఫిర్యాదులు అందాయి. విద్యుత్ సిబ్బంది, పోలీసులు, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఉద్యోగుల సహాయంతో హైడ్రా చెట్లను తొలగించే పనులను చేపట్టింది.నల్లకుంట, సరూర్‌నగర్, విజయనగర్ కాలనీ, దారుస్సలాం, హైకోర్టు, బీఎన్ రెడ్డి నగర్, ఫలక్‌నుమా, సుల్తాన్ బజార్, కాచిగూడ, సింధి కాలనీ, మెథడిస్ట్ కాలనీ వంటి ప్రాంతాల్లో చెట్లు నేలకూలినట్లు హైడ్రా వెల్లడించింది. అబిడ్స్‌లో ఓ భారీ క్రేన్ సైతం విరిగి పడటం వర్షాలు, ఈదురు గాలులు తీవ్రతకు అద్దం పట్టింది.మేడ్చల్-మల్కాజ్‌గిరి, వికారాబాద్, సిద్దిపేట, మెదక్ జిల్లాల్లో కూడా తేలికపాటి వర్షాలు కురిశాయి. ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, హైదరాబాద్, యాదాద్రి భువనగిరి జిల్లాల్లోని ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడే అవకాశం ఉంది.

## పాకిస్థానీ చేతిలో ఇద్దరు తెలంగాణ వాసుల హత్య



**దుబాయ్ :**దుబాయ్‌లో హత్యకు గురైన ఇద్దరు తెలంగాణ వాసుల మృత దేహాలను త్వరగా భారత్‌కు తరలించాలని కోరుతూ తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి.. దుబాయ్‌లోని ఇండియన్ కాన్సులేట్‌కు, ఢిల్లీలోని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు లేఖలు రాశారు. మృతుల కుటుంబసభ్యులకు ఔట్ సోర్సింగ్‌లో ఉద్యోగాలు ఇవ్వాలని జపాన్ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.నిర్మల్ జిల్లా సోన్ మండల కేంద్రానికి చెందిన అష్టపు ప్రేమ్ సాగర్‌తో పాటు, జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం దమ్మన్నపేటకు చెందిన స్వర్గం శ్రీనివాస్‌ల శవ పేటికల రవాణాకు ప్రభుత్వం ఉచిత అంబులెన్స్‌లు ఏర్పాటు చేసింది. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం ఎన్నారై అడ్వయిజరీ కమిటీ, అంబాసిడర్ డా. బీఎం వినోద్ కుమార్, ఐఎఫ్ఎస్ (రిటైర్డ్) వెల్లడించారు.బతుకుదెరువు కోసం దుబాయ్‌కి వెళ్లిన స్వర్గం శ్రీనివాస్, అష్టపు ప్రేమ్ సాగర్‌లను పాకిస్థాన్ దేశానికి చెందిన యువకులు దారుణంగా హత్య చేశారు. వివరాల్లోకి వెళితే.. దుబాయ్‌లోని ఓ బేకరీలో పాక్ యువకులతో కలిసి వీరు పనిచేస్తున్నారు. శ్రీనివాస్, ప్రేమ్ సాగర్ ల మృతితో వారి వారి కుటుంబాలతోపాటు గ్రామాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి. శ్రీనివాస్‌కు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. శ్రీనివాస్, ప్రేమ్ సాగర్ మృత దేహాలు స్వగ్రామాలకు తీసుకొచ్చేందుకు సహకరించాలంటూ కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్‌ను కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కోరారు. మరోవైపు, ప్రేమ్ సాగర్ కుటుంబసభ్యులను కేంద్రమంత్రి బండి సంజయ్ పరామర్శించారు. బాధితుల కుటుంబాలకు అండగా చెప్పారు.

## తాజా పరిణామాల వేళ టీటీడీ ఛైర్మన్ నిర్ణయం



**తిరుమల:**తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. సర్వ దర్శానానికి 24 గంటల సమయం పడుతోంది. వారాంతం తో పాటుగా వరుస సెలవులతో రద్దీ పెరిగింది. అటు టీటీడీ గోశాల కేంద్రం గా కొద్ది రోజులుగా రాజకీయ రభస సాగుతోంది. ఆవుల మరణం పైన రాజకీయ సవాళ్లు - ప్రతి సవా ళ్లు చోటు చేసుకున్నాయి. మాజీ రాజ్యసభ సభ్యుడు సుబ్రమణ్య స్వామి సైతం తీవ్రంగా ఈ అంశం పైన స్పందించారు. దీంతో, ఇప్పుడు టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు కీలక నిర్ణయం తీసుకున్నారు.వివాదాల వేళటీటీడీ నిర్వహించే గో శాలలో అవుల మరణాల పైన వైసీపీ నేత భూమన చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారాయి. ఇందులో నిజాలు లేవని టీటీడీ ఛైర్మన్ తో సహా.. కూటమి నేతలు చెబుతూ వచ్చారు. రెండు రోజుల క్రితం భూమన - టీడీపీ నేతల మధ్య ఇదే అంశం పైన తిరుపతి కేంద్రంగా సవాళ్లు చోటు చేసుకున్నాయి. ఇక, ఈ ఘటన పైన స్పందించిన సుప్రీంకోర్టు న్యాయవాది సుబ్రమణ్యస్వామి టీటీడీ ఇచ్చిన ఖండన పైన కీలక వ్యాఖ్యలు చేసారు. గతంలో టీటీడీలో శ్రీవారి లడ్డూలో కల్తీ నెయ్యి వ్యవహారంలోనూ సుబ్రమణ్య స్వామి సుప్రీంకు వెళ్లారు. ఇక, సుబ్రమణ్య స్వామి వ్యాఖ్యల పైన టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు ఆగ్రహం వ్యక్తం చేసారు.వైసీపీ హయాంలో గోవుల గడ్డిని ఆరోపించారు.

## అన్యమత ఉద్యోగులకు టీటీడీ షాక్



**తిరుమల:**ఏపీలో తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు (టీటీడీ బోర్డు) పరిధిలో అన్యమతస్తులు పనిచేయకుండా తొలగిస్తామని గతంలో సీఎం చంద్రబాబు చేసిన ప్రకటన అమల్లోకి వచ్చింది. ఈ మేరకు టీటీటీ పరిధిలో ఉన్న సంస్థల్లో పనిచేస్తున్న అన్యమతస్తుల్ని తొలగించే ప్రక్రియను టీడీడీ ప్రారంభించింది. ఇందులో భాగంగా ఇవాళ ఓ విద్యాసంస్థలో ప్రిన్సిపాల్ స్థాయిలో పనిచేస్తున్న ఉద్యోగిని బదిలీ చేస్తూ టీటీడీ ఉత్తర్వులు ఇచ్చింది.తిరుమల వెంకన్నకు ఉన్న పవిత్రతను దృష్టిలో ఉంచుకుని టీడీడీ పరిధిలో అన్యమత ఉద్యోగులు లేకుండా చూస్తామని గతంలో సీఎం చంద్రబాబు ప్రకటించారు. దీంతో టీటీడీ ఆ మేరకు తమ పరిధిలో పనిచేస్తున్న అన్యమత ఉద్యోగుల్ని బదిలీలు చేసే ప్రక్రియ ప్రారంభించింది. ఇందులో భాగంగా ఇవాళ పద్మావతీ మహిళా పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ గా పనిచేస్తున్న జి.అసుంతను బదిలీ చేస్తూ నిర్ణయం తీసుకుంది.

## వాల్ రైటింగ్ లపై మున్సిపల్ సిబ్బంది సున్నంబి ఆర్ ఎస్ ఆగ్రహం




**మంచిర్యాల :** భారత రాష్ట్ర సమితి ఈనెల 27న వరంగల్ లో నిర్వహించే రజతోత్సవ సభకు సంబంధించి వేసిన వాల్ రైటింగ్ లపై మున్సిపల్ సిబ్బంది సున్నం వేయడంపై చెన్నూర్ మున్సిపల్ కార్యాలయంలో బీఆర్ఎస్ నాయకులు శనివారం నిరసనకు దిగారు. వాల్ రైటింగ్ లపై సున్నం వేయడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ కమిషనర్ కాంగ్రెస్ పార్టీకి, ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామికి తొత్తుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.బాల్క సుమన్ ఖండనబిఆర్ఎస్ పార్టీకి రోజు రోజుకి పెరుతున్న ఆదరణ చూడలేక ఇలా తమ వాల్ రైటింగ్స్ పై సున్నాలు వేస్తున్నారని మండిపడ్డారు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్.. ఇటువంటి చర్యలు మానకుంటే ప్రజలు తగిన విధంగా బుద్ధిచెబుతారన్నారు.. ఇది ఇలా ఉంటే బిఆర్ఎస్ పార్టీ సైతం ఈ ఘటనపై తీవ్రంగా స్పందించింది..

# తమ భాగస్వాములతో ప్రైవేట్‌గా గడిపేందుకు స్పెషల్ రూమ్స్



**ఇటలీ:**ప్రేమకు హద్దుల్లేవు.. జైలు గోడలు కూడా ప్రేమకు అడ్డురాదు.. ఈ మాటలకు సరిగ్గా సరిపోయే విధంగా ఇటలీలో ఖైదీల కోసం సరికొత్త శకం మొదలైంది. ఇకపై తమ జీవిత భాగస్వాములతో గోప్యంగా కలుసుకునే అవకాశం వారికి లభించనుంది. ఈ మార్పు ఇటలీతో పాటు ప్రపంచంలోని పలు దేశాల జైళ్లలో సరికొత్త చర్చకు దారి తీసింది. ఇంతకీ ఏం జరిగిందంటే..ఇటలీలోని జైలు అధికారులు ఖైదీల కోసం ప్రత్యేకంగా ఏకాంత గదులను సిద్ధం చేశారు. అవును చదువుతున్నది నిజమే. తమ భార్యలు లేదా ప్రియురాళ్లతో ఏకాంతంగా సమయం గడిపేందుకు వీలుగా అక్కడి జైలు అధికారులు స్పెషల్ రూమ్స్‌ను ఏర్పాటు చేశారు. ఖైదీలకు తమ భాగస్వాములతో వ్యక్తిగతంగా కలుసుకునే హక్కు ఉందని గతేడాది అక్కడి ఉన్నత న్యాయ స్థానం తీర్పు ఇవ్వడంతో ఈ సంచలన నిర్ణయం తీసుకున్నారు.మధ్య ఇటలీలోని ఉంబ్రియా ప్రాంతంలో ఉన్న ఒక జైలులో సరికొత్త సదుపాయం ఈ శుక్రవారం నుంచి అందుబాటులోకి వచ్చింది. ఈ విషయం తెలిసిన ఖైదీల హక్కుల కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అయితే, ఈ గదులను ఉపయోగించే ఖైదీల వ్యక్తిగత గోప్యతకు ఎలాంటి భంగం కలగకుండా చూడాలని వారు కోరుతున్నారు. ఖైదీలకు తమ జీవిత భాగస్వాములు లేదా ఎక్కువ కాలం సహజీవనం చేస్తున్న వారిని ఎలాంటి ఆటంకాలు లేకుండా ములాఖత్ సమయంలో కలుసుకునే హక్కు ఉందని, ఆ సమయంలో జైలు సిబ్బంది కూడా అక్కడికి రాకూడదని ఇటలీ రాజ్యాంగ న్యాయస్థానం గతేడాది తీర్పు ఇచ్చింది. ఈ తీర్పునకు అనుగుణంగానే జైలు అధికారులు ప్రత్యేక ఏర్పాటు చేశారు. నిజానికి ఇలాంటి సౌకర్యం యూరప్‌లోని అనేక దేశాల్లో ఎప్పటి నుంచో ఉంది. ఫ్రాన్స్, జర్మనీ, స్పెయిన్, నెదర్లాండ్స్, స్వీడన్‌లోని కొన్ని జైళ్లలో ఖైదీల కోసం ప్రత్యేకంగా ఏకాంత గదులు అందుబాటులో ఉన్నాయి.యూరప్ లోనే అత్యధిక ఖైదీలు ఉన్న దేశాలలో ఇటలీ కూడా ఒకటి. అధికారిక లెక్కల ప్రకారం ఇక్కడ 62వేల మందికి పైగా ఖైదీలు వివిధ నేరాలకు గాను శిక్షలను అనుభవిస్తున్నారు. జైళ్ల సామర్థ్యం కంటే ఈ సంఖ్య దాదాపు 21 శాతం ఎక్కువ. అంతేకాదు, గత కొంతకాలంగా ఇటలీ జైళ్లలో ఖైదీల ఆత్మహత్యలు కూడా భారీగా పెరుగుతున్నాయి. మానసిక ఒత్తిడితో చాలా మంది ఆత్మహత్యలకు పాల్పడ ుతున్నారని నివేదికలు చెబుతున్నాయి. ఈ పరిస్థితులను చక్కదిద్దేందుకు అధికారులు ఇది వరకే అనేక చర్యలు తీసుకున్నారు. ఖైదీలు తమ కుటుంబ సభ్యులతో ఎక్కువసార్లు ఫోన్‌లో మాటాడేందుకు కూడా జైలు అధికారులు అవకాశం కల్పించారు. ఇప్పుడు తాజాగా తమ భాగస్వాములతో ఏకాంతంగా కలుసుకునేందుకు అనుమతిస్తున్నారు. ఈ నిర్ణయం ఖైదీల మానసిక స్థితిని మెరుగుపరుస్తుందని నిపుణులు చెబుతున్నారు.

# బిగ్ బాస్ ఎవరు విజయసాయికి తెలియదంట



**అమరావతి:**"లిక్కర్ స్కాంలో బిగ్ బాస్ ఎవరో తెలియదు.. బిగ్ బాస్ కోసం మీడియా చెబితే నాకు తెలుసుకోవాలని ఉంది. అంతేకాదు లిక్కర్ స్కాంలో వేల కోట్ల రూపాయలు ఎవరికి అందాయో కూడా తెలియదు" అంటూ వైసీపీ మాజీ ఎంపీ విజయ సాయిరెడ్డి చేసిన వ్యాఖ్యలు చర్చనీయాం శమవుతున్నాయి. లిక్కర్ స్కాంలో కర్త, కర్మ, క్రియ అంతా రాజ్ కసిరెడ్డి అంటూ గతంలో చెప్పిన విజయసాయి.. తనను పోలీసులు అడిగితే మరిన్ని వివరాలు చెబుతానంటూ గతంలో ప్రకటించారు. అయితే శుక్రవారం జరిగిన విచారణలో పలు కీలక అంశాలను ఆయన దాట వేశారంటూ సిట్ పోలీసులు చెబుతున్నారు. విజయసాయిరెడ్డి వివరణలపై సంతృప్తి చెందని సిట్ అధికారులు ఆయనను మరోసారి విచారించే అవకాశం ఉందంటున్నారు.లిక్కర్ స్కాంలో బిగ్ బాస్ పై అడిగిన ప్రశ్నకు మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి దాటవేసినట్లు చెబుతున్నారు. విచారణ అనంతరం మీడియాతో మాట్లాడినప్పుడు కూడా తనకు బిగ్ బాస్ ఎవరో తెలియదంటూ విజయసాయిరెడ్డి వ్యాఖ్యనించారు. అంతేకాకుండా బిగ్ బాస్ ఎవరో చెబితే తాను తెలుసుకుంటానని విజయసాయిరెడ్డి చెప్పడం కూడా చర్చకు దారితీస్తోంది. వైసీపీ హయాంలో పెద్దల ప్రమేయం లేకుండా రాజ్ కసిరెడ్డి ఒక్కరే మద్యం స్కాం నెట్ వర్కును నడిపించారా? అన్న ప్రశ్నకు విజయసాయిరెడ్డి పై విధంగా స్పందించారు. రాజ్ కసిరెడ్డి వెనుక ఎవరున్నారో తనకు తెలియదని, తెలిస్తే సంతోషిస్తానన్నారు.దీంతో లిక్కర్ స్కాంలో ఎవరినో కాపాడటానికి విజయసాయి ప్రయత్నిస్తున్నారని ప్రభుత్వ వర్గాలు అనుమానిస్తున్నాయి. స్కాం మొత్తం రాజ్ కసిరెడ్డి మెడకు చుట్టి మిగిలిన వారిని సురక్షితంగా బయట పడేయాలనే ప్రయత్నాలు చేస్తున్నారా? అని సిట్ అధికారులు సందేహిస్తున్నారు. దీంతో విజయసాయిరెడ్డిని మరో ప్రశ్నించాలని భావిస్తున్నట్లు చెబుతున్నారు. స్కాం వెనుక మాస్టర్ మైండ్ రాజ్ కసిరెడ్డి అంటున్న విజయసాయిరెడ్డి.. ఆయన అనుచరులు పాత్రను, వారి పేర్లను ముద్దు పేర్లతో సహా వెల్లడించడం విశేషంగా చెబుతున్నారు.
ఇదే సమయంలో బిగ్ బాస్ తెలియదనడంతోపాటు ఎంపీలు వైఎస్ అవినాశ్ రెడ్డి, మిథున్ రెడ్డి పాత్ర లేదని చెప్పుకురావడంపై విజయసాయిరెడ్డి తీరును సిట్ వర్గాలు అనుమానిస్తున్నట్లు చెబుతున్నారు. ఒకవైపు వైసీపీ నేతలను వెనకేసుకువస్తున్న విజయసాయిరెడ్డి ఆ పార్టీలోని కొందరిపై తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు చెబుతున్నారు.

# విశాఖలో వైసీపీ పరాజయం సంపూర్ణం



**అమరావతి:**వైసీపీకి ఇపుడు ఉన్న ఆ ఏకైక అధికారం కూడా చేజారిపోయింది. టీడీపీ కూటమి పకడ్బందీగా వేసిన ఎత్తులతో వ్యూహాలతో వైసీపీ చిక్కుకుని చిత్తు అయింది జీవీఎంసీలో వైసీపీ మేయర్ సీటుని కోల్పోవడం స్వయంకృతం అని అంటున్నారు. నాయకులు అంతా ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా వ్యవహరించారు.పార్టీకి బాధ్యులుగా ఉన్న వారు సైతం కూటమి దూకుడుని అడ్డుకోలేపోయారు. దిగ్గజ నేతలు సీనియర్లు ఉన్నా కూడా సీరియస్ గా అవిశ్వాసాన్ని తీసుకోలేదని అంటున్నారు. అందువల్లనే 74 మంది కార్పోరేటర్లను టీడీపీ కూటమి సంపాదించగలిగింది అని అంటున్నారు.ఇక 2021 ఎన్నికలలో వైసీపీ మొత్తం 98 మంది కార్పోరేటర్లకు గానూ 58 మందిని గెలిపించుకుని స్పష్టమైన ఆధిక్యతను సాధించింది. మరో ముగ్గురు ఇండిపెండ్ల మద్దతుతో కలుపుకుని వైసీపీ బలం 61 మందికి చేరింది. అయితే ఆ బలాన్ని ఇపుడు సగానికి సగం కోల్పోయినట్లుగా అవిశ్వాసానికి అనుకూలంగా పడిన ఓట్లు చెబుతున్నాయి. టీడీపీ నుంచి 2021లో 30 మంది గెలిస్తే ఒక కార్పోరేటర్ కరోనాతో చనిపోయారు. దానికి ఉప ఎన్నిక జరిగితే ఆ సీటుని వైసీపీ గెలుచుకుంది. అలా 29 మంది టీడీపీకి ఉంటే జనసేనకు 3, బీజేపీకి 1 ఉన్నారు. అంటే నిఖార్సుగా 33 మంది మాత్రమే కూటమికి జీవీఎంసీలో ఉన్న బలం అన్న మాట. మేయర్ మీద అవిశ్వాసం అంటే మూడింట రెండు వంతుల కార్పోరేటర్ల మద్దతు ఉండాలి. అంటే 74 మంది అన్న మాట.ఇంతకు ఇంత మంది కార్పోరేటర్లను కూడగట్టడం అంటే కూటమికి చాలా కష్టమైన టాస్క్ గానే ఉంది. కానీ వైసీపీ ఉదాశీనత నిర్లక్ష్యం కారణంగా ఒక్కొక్కరు కూటమి వైపుగా జారిపోతూ వచ్చారు. ఇంత జరిగినా అఖరి నిముషం దాకా కూటమికి గెలుపు నమ్మకం లేదు. ఎందుకంటే ఆ నంబర్ కాస్తా 72 దగ్గరే ఆగిపోయింది చివరిలో మరో ఇద్దరిని తీసుకుని కూటమి గెలుపు సాధించింది.అలా కూటమి ఎంతో వ్యూహంతో వ్యవహరిస్తే ముందే అన్ని అస్త్రాలను వదిలేసి వైసీపీ చతికిలపడి పోయింది. సీనియర్ నేత బొత్స సత్యనారాయణ, మాజీ మంత్రి ఉత్తరాంధ్ర రీజనల్ కో ఆర్డినేటర్ గా ఉన్న కురసాల కన్నబాబు కానీ వైసీపీ ఓటమిని అడ్డుకోలేకపోయారు. నిజంగా వైసీపీలో ఉన్న కీలక నేతలు తలచుకుంటే అంటున్నారు.

# విశాఖ పీఠంపై పీలా కూటమి మేయర్ అభ్యర్థి ఫిక్స్



**విశాఖ :**రాష్ట్రం అతి పెద్ద మున్సిపల్ కార్పొరేషన్ టీడీపీ ఖాతాలోకి చేరింది. వైసీపీకి చెందిన మేయర్ హరి వెంకట కుమారిపై కూటమి పార్టీలు ప్రతిపాదించిన అవిశ్వాసం నెగ్గింది. దీంతో మేయర్ హరివెంకట కుమారి తన పదవి నుంచి తప్పుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో కొత్త మేయర్ గా టీడీపీ ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు ఎన్నిక లాంఛనమే అంటున్నారు. ఆయన పేరును అధికారికంగా ప్రకటించడమే మిగిలివుందని టాక్ వినిపిస్తోంది.విశాఖ మేయర్ గా 2021లో జరిగిన ఎన్నికల్లో హరి వెంకట కుమారి ఎన్నికయ్యారు. సుమారు నాలుగేళ్ల పాటు పదవిలో కొనసాగారు. అయితే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మేయర్ హరివెంకట కుమారి పదవికి ప్రమాదం ఏర్పడింది. వైసీపీకి చెందిన దాదాపు 20 కార్పొరేటర్లు కూటమి పార్టీలైన టీడీపీ, జనసేన, బీజేపీల్లో చేరిపోయారు. దీంతో కూటమి బలం 58కి పెరిగింది. ఫలితంగా మేయర్ పై అవిశ్వాసం ప్రవేశపెట్టారు.వైసీపీ బలం 30కి పడిపోవడంతో శనివారం అవిశ్వాసంపై చర్చ కోసం జరిగిన ప్రత్యేక సమావేశాన్ని ఆ పార్టీ కార్పొరేటర్లు బహిష్కరించారు. అదేసమయంలో సమావేశానికి హాజరైన టీడీపీ కూటమి కార్పొరేటర్లతోపాటు ఎక్స్ అఫీషియో సభ్యులైన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలతో కలిపి 74 మంది సభ్యులు మేయర్ పై ప్రవేశపెట్టిన అవిశ్వాసానికి మద్దతుగా ఓటేశారు. దీంతో మేయర్ హరివెంకట కుమారి తన పదవిని కోల్పోయారు. ఇక ఆమె స్థానంలో కొత్తవారి ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల కావాల్సివుంది.జీవీఎంసీ మేయర్ పదవీ కాలం ఇంకో పది నెలలు మాత్రమే ఉంది. వచ్చే ఏడాది మార్చిలో కార్పొరేషన్ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో పది నెలల కాలానికి మేయర్ ఎవరు అవుతారన్నది ఆసక్తి రేపుతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కలిపి మేయర్ అభ్యర్థిని నిర్ణయిస్తారని సమావేశానంతరం కూటమి ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, వంశీ క్రిష్ణ శ్రీనివాస్ ప్రకటించారు. అయితే మేయర్ అభ్యర్థిని ఇప్పటికే నిర్ణయించారని, అధికారికంగా ప్రకటించడమే పెండింగులో ఉందని రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.విశాఖ కొత్త మేయర్ గా అనకాపల్లికి చెందిన టీడీపీ నేత, ప్రస్తుత ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు ఎన్నికయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయంటున్నారు. 2021లో జరిగిన ఎన్నికల్లో మేయర్ అభ్యర్థిగా ఆయన పేరునే టీడీపీ ప్రకటించింది. ఇప్పుడు కూడా కార్పొరేటర్ల క్యాంపు రాజకీయంతోపాటు వైసీపీ కార్పొరేటర్లను పార్టీలో చేర్చుకోవడం వరకు అన్నీ పీలా శ్రీనివాసరావు పర్యవేక్షించారని అంటున్నారు. అనకాపల్లి మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ సోదరుడైన శ్రీనివాసరావుకి బలమైన సామాజిక నేపథ్యం కూడా కలిసివస్తుందని అంటున్నారు. అదే విధంగా జనసేన ఎమ్మెల్యే కొణతాల రామక్రిష్ణకు బంధుత్వం ఉంది. ఇది కూడా ఆయన పరుస్తుందంటున్నారు.

# స్మితా వర్సెస్ పోలీసులు.. పెరుగుతున్న వివాదం



**గచ్చిబౌలి :**ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్.. వివాదాలకు కేంద్రంగా మారుతున్నారన్న చర్చ కొన్నాళ్లుగా ఉంది. దివ్యాంగులకు ఐఏఎస్, ఐపీఎస్ వంటి అఖిల భారత స్థాయి ఉద్యోగాలు అవసరమా? అంటూ.. కొన్నాళ్ల కిందట.. ప్రత్యేక వివాదంలో వేలు పెట్టిన స్మితా సబర్వాల్.. నెటిజన్ల నుంచి ఘాటుగా తిట్టించుకున్నారు. ఒకరిద్దరు.. దివ్యాంగుల ఫోరమ్‌లో కేసు వేసేందుకు రెడీ అయ్యారు. ఆ వివాదం కొందరు అధికారుల జోక్యంతో ఆగిపోయింది.తాజాగా కంచ గచ్చిబౌలి భూముల విషయంపై స్మితా సబర్వాల్ చేసిన రీట్వీట్ తీవ్ర విమర్శలకు దారి తీసింది. ఒకవైపు సర్కారు.. సామాజిక వేత్తలు, రాజకీయనాయకులకు మధ్య ఈ వ్యవహారం వివాదంగా మారి కోర్టుల వరకు వెళ్లింది. ఇలాంటి సమయంలో ఎవరో చేసిన ట్వీట్‌ను ఈమె రీట్వీట్ చేశారు. కంచ గచ్చిబౌలి భూముల్లో చెట్లను నరుకుతున్న సమయంలో కొన్ని వన్యప్రాణులు.. జేసీబీకి ఎదురుగా నిలబడి ఉన్నట్టుగా ఆఫొటో ఉంది.తమను కాపాడాలని.. తమ ప్రాణాలను తీయొద్దని.. జేసీబీ డ్రైవర్‌ను వన్యప్రాణులు వేడుకున్నట్టుగా ఉన్న ఈఫొటో మార్ఫింగ్ చేశారు. దీనిని తెలిసో తెలియకో.. స్మితా సబర్వాల్ రీట్వీట్ చేశారు. దీనిని సీరియస్‌గా తీసుకున్న ప్రభుత్వం ప్రభుత్వ అధికారి అయి ఉండి.. ఇలాంటి వాటిని రీట్వీట్ చేయడం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ క్రమంలోనే పోలీసులు ఆమెకు నోటీసులు ఇచ్చి విచారణకు పిలిచారు. తాజాగాశనివారం ఆమె విచారణకు కూడా హాజరయ్యారు.అనంతరం.. ఆమె చేసిన వ్యాఖ్యలు మరో వివాదానికి దారి తీశాయి.నేను చేసి రీట్వీట్‌ను మరో 2 వేల మంది వరకు రీట్వీట్ చేశారు. మరి వారిని కూడా విచారిస్తున్నారా? లేక నన్నే టార్గెట్ చేశారా? టార్గెట్ చేసుకున్న వారినే పిలుస్తున్నారా? చట్టం అందరికీ సమానమా? లేక కొందరికే సమానమా? అని నిలదీసినట్టు వ్యాఖ్యానించారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# కర్ణాటక నుంచి రాజ్యసభకు వైఎస్ షర్మిల



**అమరావతి:**ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలకు త్వరలో పదవీయోగం పట్టనుందని ప్రచారం జరుగుతోంది. కర్ణాటక నుంచి కాంగ్రెస్ తరపున ఆమెను రాజ్యసభకు పంపాలని ఆ పార్టీ హైకమాండ్ డిసైడ్ అయినట్లు చెబుతున్నారు. ఏపీలో కాంగ్రెస్ పార్టీని విస్తరించడంతోపాటు కర్ణాటకలోనూ బలంగా ఉన్న రెడ్డి సామాజికవర్గం, క్రిస్టియన్ ఓట్లను ఆకర్షించడానికి కాంగ్రెస్ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోందని అంటున్నారు. అంతేకాకుండా తమ పార్టీ నేత, దివంగత మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి కుటుంబానికి ప్రాధాన్యమిస్తున్నామని రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ చెప్పుకోవాలని కాంగ్రెస్ భావిస్తోందని అంటున్నారు.కర్ణాటకలో ఖాళీగా ఉన్న నాలుగు రాజ్యసభ స్థానాల్లో ఒకటి ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిలకు కేటాయించాలని కాంగ్రెస్ హైకమాండ్ నిర్ణయించినట్లు సమాచారం. గత సార్వత్రిక ఎన్నికల ముందు తన పార్టీని కాంగ్రెస్ లో విలీనం చేసినప్పుడే షర్మిలను రాజ్యసభకు పంపుతామని ఆ పార్టీ పెద్దలు హామీ ఇచ్చిరాంటున్నారు. దీంతో వచ్చే నెలలో జరిగే ఎన్నికల్లో షర్మిలను రాజ్యసభకు పంపాలని నిర్ణయించారని అంటున్నారు. రాజ్యసభలో బలమైన గొంతుక అవసరం అవ్వడం, షర్మిల కూడా వాగ్దాటి ఉన్న నాయకురాలు కావడంతో ఆమెను రాజ్యసభకు తీసుకువెళ్లాలని కాంగ్రెస్ భావిస్తోంది.షర్మిలకు రాజ్యసభ ఇవ్వడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని కాంగ్రెస్ లెక్కలేసుకుంటోంది. బలమైన సామాజిక నేపథ్యంతోపాటు రెండు తెలుగు రాష్ట్రాల్లో షర్మిల తండ్రి రాజశేఖర్ రెడ్డికి ఉన్న గుర్తింపు వల్ల షర్మిలకు పదవి ఇవ్వడం రాజకీయంగా ఉపయోగపడుతుందని కాంగ్రెస్ భావిస్తోంది. ప్రస్తుతం ఎలాంటి అధికారిక పదవి లేకపోవడం వల్ల షర్మిల పోరాటానికి తగిన గుర్తింపు రావడం లేదని అంటున్నారు. ఏపీసీసీ చీఫ్ గా బాధ్యతలు స్వీకరించిన నుంచి ఆమె వెన్నుచూపని పోరాటం చేస్తూనే ఉన్నారు. అయితే ఏపీలో కాంగ్రెస్ స్థానాన్ని వైసీపీ ఆక్రమించడంతో ఆమె ప్రయత్నాలకు తగిన మద్దతు లభించడం లేదంటున్నారు.షర్మిలను రాజ్యసభకు పంపడం ద్వారా ఏపీలోని పాత కాంగ్రెస్ శ్రేణులకు నమ్మకం కలిగించాలని కాంగ్రెస్ భావిస్తోంది. పార్టీని నమ్ముకున్న వారికి న్యాయం చేస్తామని చెప్పడం ద్వారా ఇతర పార్టీల్లో ఉన్న కాంగ్రెస్ కేడర్ ను తిరిగి ఆకర్షించాలని చూస్తోంది.
ఇందు కోసం తెలంగాణ, కర్ణాటకల్లోని కాంగ్రెస్ ప్రభుత్వాల సహ కారం తీసు కోవాలని కూడా ఆలోచన చేస్తోందంటున్నారు. ఏ విషయంపైన అయిన స్పష్టమైన వైఖరి ప్రదర్శించగల నేర్పు, మాట తీరు కూడా షర్మిలకు అదనపు అడ్వాంటేజ్ అయిందని అంటు న్నారు. ఆమెలా జనాలను ఆకట్టుకునేలా మాట్లాడే వారు ఆలోచిస్తోందని అంటున్నారు.

# నాలుగు దశాబ్దాల తరువాత ఎగిరిన టీడీపీ జెండా



**విశాఖ:**ఎట్టకేలకు విశాఖ కార్పోరేషన్ మీద టీడీపీ జెండా ఎగిరింది. దీంతో నాలుగు దశాబ్దాల టీడీపీ కల నెరవేరింది. ఇప్పటికి 37 ఏళ్ళ క్రితం విశాఖ కార్పోరేషన్ ఏర్పాటు అయితే టీడీపీ ఒకే ఒక మారు గెలిచింది. 1987లో టీడీపీ తరపున మేయర్ గా డీవీ సుబ్బారావు గెలిచారు.ఆ తరువాత మళ్ళీ గెలుపు పిలుపు ఆ పార్టీ వినలేదు. 2005లో కార్పోరేషన్ కాస్తా మరిన్ని వార్డులతో కలుపుకుని గ్రేటర్ గా పదోన్నతి చెందింది. ఆ తరువాత 2007లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ కార్పోరేషన్ లో అతి పెద్ద పార్టీగా నిలిచింది. అయినా ఆనాడు వైఎస్సార్ ప్రభుత్వం ఇండిపెండెట్ల మద్దతు కూడగట్టి కాంగ్రెస్ మేయర్ ని గెలిపించారు.అలా టీడీపీకి రెండో చాన్స్ తప్పింది 2012లో ఆ కార్పోరేషన్ పదవీకాలం పూర్తి అయింది. 2014లో టీడీపీ గెలిచినా కార్పోరేషన్ ఎన్నికలు జరిపించలేదు. ఆనాడు జరిపించి ఉంటే టీడీపీ బంపర్ మెజారిటీతో గెలిచేది. అదిగో ఇదిగో అని టీడీపీ కాలయాపన చేసింది. ఈలోగా 2019లో ఓటమి సంభవించి టీడీపీ అధికారాన్ని కోల్పోయింది.ఇక ఏపీలో అధికారంలోకి వచ్చిన వైసీపీ 2021లో ఎన్నికలు జరిపించి తనకు ఉన్న అధికారాన్ని అన్ని శక్తులను ఉపయోగించి జీవీఎంసీ పీఠాన్ని గెలుచుకుంది. ఇక పురపాలక చట్టంలో అవిశ్వాసం నాలుగేళ్ల పాటు పెట్టరాదు అని చేసిన సవరణల కాలంగా నాలుగేళ్ళ పాటు వైసీపీ మేయర్ పీఠం మీద ఉండగలిగింది. ఈ ఏడాది మర్చితో ఆ గడువు పూర్తి కావడంతో టీడీపీ కూటమి అవిశ్వాసం పెట్టి మరీ వైసీపీని ఓడించింది.అలా దాదాపుగా నాలుగు దశాబ్దాల తరువాత జీవీఎంసీ పీఠం టీడీపీ పరం అయింది. టీడీపీకి చెందిన పీలా శ్రీనివాస్ కొత్త మేయర్ కాబోతున్నారు. ఆయన ఫ్లోర్ లీడర్ గా కార్పోరేషన్ లో నాలుగేళ్ళ పాటు పనిచేశారు. నిజానికి 2021లో టీడీపీ గెలిస్తే ఆయనకే చాన్స్ ఇవ్వాల్సి ఉంది. ఆయననే అభ్యర్థిగా ప్రకటించారు. ఇపుడు ఆ మాట నిలబెట్టుకుంటున్నారుఇదిలా ఉంటే శనివారం ఉత్కంఠగా సాగిన జీవీఎంసీ అవిశ్వాసం మీద సమావేశంలో మేయర్ ని దించడానికి అవసరం అయిన 74 మంది కార్పోరేటర్ల మద్దతు కూటమికి దక్కింది. దాంతో చాలా ఈజీగా అవిశ్వాసం నెగ్గింది. జీవీఎంసీలో మారిన బలాబలాలను చూస్తే కనుక ఇలా ఉన్నాయి.అధికార టీడీపీకి 49 మంది, వైసీపీకి 30 మంది, జనసేనకు 14 మంది, బీజేపీకి 2, సీపీఐకి 1, సీపీఎంకి 1 ఉన్నారు. మొత్తం జీవీఎంసీలో 98 కార్పోరేటర్లు ఉండగా ఒక సీటు ఖాళీగా ఉంది. మేయర్ ని దించడానికి మూడింట రెండు వంతులు మెజారిటీ ఉండాలి. దాంతో అవసరమైన 74 మంది కార్పోరేటర్ల మద్దతుని కూటమి సాధించింది. అలా జీవీఎంసీ మేయర్ పీఠం కూటమి పరం అయిపోయింది.

# బుల్లెట్ మిస్ ఫైర్ కెనడాలో భారతీయ విద్యార్థిని దుర్మరణం



**కెనడా:**కెనడాలో హిందూ దేవాలయాలపై దాడులు, భారతీయులపై జరుగుతున్న వరుస ఘటనలు ఆందోళన కలిగిస్తున్న తరుణంలో తాజాగా మరో విషాదకర సంఘటన చోటుచేసుకుంది. బుధవారం ఒంటారియోలో జరిగిన కాల్పుల్లో హర్‌సిమ్రత్ రంధవా అనే భారతీయ విద్యార్థిని ప్రాణాలు కోల్పోయింది. ఈ విషయాన్ని టొరంటోలోని భారత రాయబార కార్యాలయం గురువారం ధృవీకరించింది.
హమిల్టన్‌లోని ఓ కళాశాలలో చదువుతున్న హర్‌సిమ్రత్, స్థానిక బస్టాప్ వద్ద వేచి ఉండగా దుండగుడి కాల్పులకు బలయ్యింది. ఒక కారులో వచ్చిన దుండగుడు, బస్టాప్‌లో ఆగి ఉన్న మరో వాహనంలోని వ్యక్తిని లక్ష్యంగా చేసుకుని కాల్పులు జరిపాడు. దురదృష్టవశాత్తు ఆ బుల్లెట్లలో ఒకటి లక్ష్యం తప్పి హర్‌సిమ్రత్‌కు తగలడంతో ఆమె అక్కడికక్కడే కుప్పకూలిపోయింది.సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. రక్తపు మడుగులో పడి ఉన్న హర్‌సిమ్రత్‌ను ఆసుపత్రికి తరలించగా, అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. కాల్పులు జరిగిన వెంటనే రెండు వాహనాలు అక్కడి నుంచి పరారయ్యాయని పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు చేస్తున్నట్లు వారు వెల్లడించారు.హర్‌సిమ్రత్ మృతి పట్ల కెనడాలోని భారత కాన్సులేట్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. అమాయక విద్యార్థిని కాల్పుల్లో ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని పేర్కొంది. మృతురాలి కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని, అవసరమైన సహాయం అందిస్తామని హామీ ఇచ్చింది.ఇటీవల ఒట్టావా సమీపంలోని రాక్‌లాండ్ ప్రాంతంలో ఒక భారతీయ వ్యక్తి కత్తిపోట్లకు గురై మృతి చెందిన ఘటన మరవకముందే, ఈ కొత్త సంఘటన కెనడాలో ఉంటున్న భారతీయుల్లో భయాందోళనలు కలి గిస్తో ంది. ఆ ఘటనలో నిందితుడిని పోలీసులు అరెస్టు చేసి విచా రిస్తున్నారు.కెనడాలో వరుసగా జరుగుతున్న ఇటువంటి దా డులు భారతీయ సమాజంలో ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ ఘటనలపై కెనడా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని, భా రతీయుల భద్రతకు భరోసా ఇవ్వాలని పలువురు కోరుతున్నారు.

# మిథున్ రెడ్డిని ఇరికించేసిన సాయిరెడ్డి రూ.100 కోట్ల అప్పు



**అమరావతి:**ఏపీ లిక్కర్ స్కాంలో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డిని మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి ఇరికించేశారా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. శుక్రవారం సిట్ విచారణకు హాజరైన విజయసాయిరెడ్డి లిక్కర్ స్కాంలో మిథున్ రెడ్డి పాత్రపై తనకు ఎలాంటి సమాచారం లేదంటూనే అరబిందో ఫార్మా నుంచి రూ.100 కోట్లు అప్పు ఇప్పించానని చెప్పడం గమనార్హం. లిక్కర్ వ్యాపారానికి సంబంధించి అధాన్, డి-కాక్ కంపెనీలకు 12 శాతం వడ్డీతో అప్పు ఇప్పించానని చెప్పడంతో లిక్కర్ వ్యాపారంలో మిథున్ రెడ్డి ఉన్నట్లు పరోక్షంగా చెప్పినట్లైందని అంటున్నారు.లిక్కర్ స్కాంపై ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఎదుట హాజరైన విజయసాయిరెడ్డి ఆ తర్వాత మీడియాతో మాట్లాడారు. గత ప్రభుత్వంలో అమలు చేసిన లిక్కర్ పాలసీపై సిట్ అధికారులు తనను నాలుగు ప్రశ్నలు వేశారని, వాటి అన్నింటికీ సమాధానం ఇచ్చినట్లు వెల్లడించారు. అయితే లిక్కర్ వ్యాపారానికి సంబంధించి ఆరోపణలు ఎదుర్కొంటున్న వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి, ఆ పార్టీ నేత రాజ్ కసిరెడ్డి అలియాస్ కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డికి సంబంధించిన కీలక విషయాలను మీడియా ఎదుట విజయసాయి వెల్లడించారు.వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన తొలినాళ్లలో హైదరాబాద్, తాడేపల్లిలోని తన ఇళ్లలోనే రెండు సమావేశాలు జరిగినట్లు విజయసాయిరెడ్డి వివరించారు. 2019 అక్టోబరు, నవంబర్, డిసెంబర్ తర్వాత లిక్కర్ పాలసీపై తనకు ఎలాంటి సమాచారం లేదని, అంతా రాజ్ కసిరెడ్డి మాత్రమే చూసుకున్నారని విజయసాయిరెడ్డి వెల్లడించారు. ఇదే సమయంలో లిక్కర్ పాలసీ ద్వారా అనుచితంగా లబ్ది పొందారని అంటున్న అదాన్ డిస్టలరీస్ ప్రైవేట్ లిమిటెడ్ వెనుక మిథున్ రెడ్డి, రాజ్ కసిరెడ్డి ఉన్నారని విజయసాయి తెలిపారు. ఆ ఇద్దరు వ్యాపారం చేసుకుంటామంటే అరబిందో కంపెనీ నుంచి తాను రూ.100 కోట్లు అప్పు ఇప్పించానని తెలిపారు. ఇందులో అదాన్ డిస్టలరీస్ కి రూ.60 కోట్లు, డికాక్ సంస్థకు రూ.40 కోట్లు అరబిందో శరత్ చంద్రారెడ్డి సమకూర్చారని వివరించారు. అదాన్ డిస్టలరీస్ కి ఇచ్చిన రూ.60 కోట్లు వడ్డీతో కలిసి తిరిగి ఇచ్చేశారని, డికాక్ తీసుకున్న రూ.40 కోట్లలో అసలు మాత్రమే ముట్టిందని చెప్పారు. దీనిపై ఇంకా వివాదం కొనసాగుతోందన్నారు.దీంతో మద్యం వ్యాపారంలో మిథున్ రెడ్డి పాత్రను విజయసాయిరెడ్డి బయటపెట్టినట్లైందని అంటు న్నారు. మద్యం వ్యాపారంతో తనకు ఎలాంటి సంబంధం లేదని చెప్పిన విజయసాయిరెడ్డి... వైసీపీలోని కీలక నేతలైన మిథున్ రెడ్డి, రాజ్ కసిరెడ్డిపై సిట్ అధికారులకు స్పష్టమైన సమాచారం ఇచ్చారని ప్రచారం జరుగుతోంది. దీంతో వారిపై సిట్ ఎలాంచి ఉత్కంఠకు గురిచేస్తోంది.

# భార్య వివాహేతర సంబంధం నేరం కాదు

## : హైకోర్టు సంచలన తీర్పు

**ఢిల్లీ:**భార్యను ఆస్తిగా భావించే కాలం చెల్లిందని, మహాభారతంలోని ద్రౌపది ఉదంతాన్ని గుర్తు చేస్తూ ఢిల్లీ హైకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. వివాహేతర సంబంధాన్ని నేరంగా పరిగణించలేమని స్పష్టం చేస్తూ.., తన భార్య ప్రియుడిపై చర్యలు తీసుకోవాలని కోరిన భర్తకు నిరాశ ఎదురైంది. ఈ తీర్పు వివాహిత ప్రియుడికి ఊరట కలిగించగా, భార్య ప్రవర్తనతో ఆవేదన చెందిన భర్తకు షాక్‌లా తగిలింది.
వివరాల్లోకి వెళితే.., ఢిల్లీకి చెందిన ఒక వ్యక్తి తన భార్య మరొక వ్యక్తితో వివాహేతర సంబంధం కలిగి ఉండటాన్ని గుర్తించాడు. తన భార్య హద్దులు మీరి ప్రవర్తిస్తోందని, ఆమె ప్రియుడితో శారీరక సంబంధం నేరమని ఆ భర్త కోర్టును ఆశ్రయించాడు. ఒక హోటల్ గదిలో తన భార్య ప్రియుడితో కలిసి ఉన్నట్లు కూడా అతడు ఆరోపించాడు.ఈ కేసు మొదట మెజిస్ట్రేట్ కోర్టుకు రాగా, ప్రియుడిని దోషిగా చూడటం సరికాదని తీర్పు వెలువరించింది. దీంతో అతడికి ఊరట లభించింది. అయితే, భర్త సెషన్స్ కోర్టును ఆశ్రయించగా, మెజిస్ట్రేట్ కోర్టు తీర్పును కొట్టివేస్తూ ప్రియుడికి నోటీసులు జారీ చేసింది.దీంతో తనపై





జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నిస్తూ వివాహిత ప్రియుడు ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించాడు. ఈ కేసును విచారించిన ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నీనా బన్సల్ కృష్ణ కీలక వ్యాఖ్యలు చేశారు. ఒక స్త్రీని భర్త తన ఆస్తిగా చూడటం వినాశకరమైన పరిణామాలకు దారితీస్తుందని ఆమె అభిప్రాయపడ్డారు. మహాభారతంలోని ద్రౌపది ఉదంతాన్ని ప్రస్తావిస్తూ, ద్రౌపదికి ఐదుగురు భర్తలు ఉన్నప్పటికీ, వారిలో ఒకరైన ధర్మరాజు ఆమెను జూదంలో పణంగా పెట్టాడని గుర్తు చేశారు. మిగిలిన నలుగురు భర్తలు ప్రేక్షక పాత్ర వహించడం వల్ల, ద్రౌపది తన గౌరవం కోసం నిలబడే అవకాశం కోల్పోయిందని కోర్టు పేర్కొంది.మహిళను ఒక ఆస్తిగా పరిగణించడం ఎంతటి ప్రమాదకరమో మహాభారత యుద్ధం నిరూపించిందని, దాని ఫలితంగా భారీ ప్రాణనష్టం సంభవించిందని జస్టిస్ నీనా బన్సల్ కృష్ణ తెలిపారు. భారత శిక్షాస్మృతిలోని సెక్షన్ 497 ప్రకారం వివాహేతర సంబంధాన్ని నేరంగా పరిగణించడం రాజ్యాంగ విరుద్ధమని గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఆమె ఈ సందర్భంగా గుర్తు చేశారు.స్త్రీని ఆస్తిగా చూడటం సరైనది కాదని, మహాభారత కాలం నాటి ఆలోచనలకు ఇప్పుడు కాలం చెల్లిందని న్యాయమూర్తి స్పష్టం చేశారు. వివాహేతర సంబంధం అనేది నైతికతకు సంబంధించిన విషయమని, దానిని నేరంగా పరిగణించలేమని సుప్రీంకోర్టు గతంలోనే తేల్చి చెప్పిందని ఆమె అన్నారు. సుప్రీంకోర్టు తీర్పును పరిగణనలోకి తీసుకుని, భర్త చేసిన ఫిర్యాదు కేసును రద్దు చేసే అవకాశం ఉందని హైకోర్టు స్పష్టం చేసింది.చివరికి, సెషన్స్ కోర్టు తీర్పును సవాల్ చేస్తూ ప్రియుడు వేసిన పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు సమర్థించింది. దీంతో వివాహేతర సంబంధం నేరమని వాదిస్తున్న భర్తకు ఎదురుదెబ్బ తగిలినట్లయింది. తన భార్య వివాహేతర సంబంధంపై చర్యలు తీసుకునే అవకాశం లేదా అని ఆ భర్త ఆవేదన వ్యక్తం చేశాడు.ఈ తీర్పు సమాజంలో తీవ్ర చర్చకు దారితీసే అవకాశం ఉంది.

## సీజ్ ది షిప్ బియ్యం ఏమైంది టీడీపీ ఎమ్మెల్యే సంచలనం



**కాకినాడ :**డిప్యూటీ సీఎం పవన్ ఆదేశించిన సీజ్ ది షిప్ వ్యవహారం ఏమైంది. బియ్యం అక్రమ రవాణా పై చేసిన ప్రకటనలు ఏమయ్యాయి. కాకినాడ లో అక్రమ బియ్యం రవాణా వ్యవహారం ఎందుకు చల్ల బడిపోయింది. ఇప్పుడు ఈ ప్రశ్నలు సామాన్యుల్లో కాదు.. అధికారంలో ఉన్న టీడీపీ ఎమ్మెల్యేల్లోనూ సందేహంగా మారుతోంది. అసలు ఏం జరిగిందో ఆ దేవుడికే తెలియాలంటూ కామెంట్స్ చేస్తు న్నారు. అదే సమయంలో మంత్రులు ప్రకటనలకే పరిమితం కావటాన్ని నిలదీస్తున్నారు.ఆ బియ్యం ఏమయ్యాయికాకినాడ పోర్టులో కొద్ది నెలల క్రితం డిప్యూటీ సీఎం పవన్.. మంత్రి మనోహర్ బియ్యం అక్రమ రవాణా పైన సంచలన వ్యాఖ్యలు చేసారు. బియ్యం అక్రమంగా తరలిస్తున్నారంటూ నేరుగా ఆ షిప్ పరీక్షించటానికి వెళ్లిన డిప్యూటీ సీఎం సీజ్ ది షిప్ అంటూ ఆదేశించారు. అప్పట్లో ఈ అంశం వైరల్ అయింది. ఆ తరువాత బియ్యం అక్రమ రవాణా గుట్టు రట్టు చేస్తామని సిట్ ఏర్పాటు చేసారు. ఇక.. నాడు సీజ్ ది షిప్ అంటూ నిలిపివేసిన షిప్ ను కేంద్రం జోక్యంతో ఆఫ్రికాకు పంపిన ట్లు ఆ తరువాత స్పష్టం అయింది. ఇక.. మంత్రి మనోహర్ పలు ప్రాంతాల్లో బియ్యం కేంద్రాలను పంపిణీ చేసారు. కాగా, కాకినాడ పోర్టులో ఆ బియ్యం రవాణాలో ఎవరి పాత్ర తేల్చారు.. అసలు ఏం జరిగిందనేది టీడీపీ ఎమ్మెల్యేలు చేస్తున్న వ్యాఖ్యలతో సంచలనంగా మారుతోంది.జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సంచలన చేసారు.

## మందుబాబుల కోసం ఇక మినీ బార్లు



**అమరావతి:**ఏపీలో లిక్కర్ అమ్మకాలు రికార్డు స్థాయిలో జరుగుతున్నాయి. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరు వాత కొత్త మద్యం పాలసీ తీసుకొచ్చింది. ప్రయివేటు వ్యక్తులకే మద్యం దుకాణాలు అప్పగించింది. ఇదే సమయంలో రూ 99 క్వార్టర్ మద్యం కు డిమాండ్ పెరిగింది. ఈ సమయంలోనే కొత్త బార్ల పాలసీ పైన ఎక్సైజ్ శాఖ కసరత్తు చేస్తోంది. కాగా, మద్యం దుకాణాల వద్దే మందుబాబులు లిక్కర్ తీసుకొని.. అక్కడే ఉండటం సమస్యగా మారుతోంది. దీంతో.. ఇప్పుడు ఎక్సైజ్ శాఖ ప్రభుత్వానికి కీలక ప్రతిపాదనలు సమర్పించింది. పర్మిట్ రూమ్స్ కు అనుమతి ఇవ్వాలని కోరింది.షాపుల వద్దే తాగుతూమద్యం దుకాణాల వద్దే మందుబాబులు నిలబడి సేవిస్తున్నారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఈ తరహా మద్యం అమ్మకాల పైన ఫిర్యాదులు వస్తున్నాయి. గతంలో ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉప సంఘం మద్యం దుకాణాల వద్ద తాగేందుకు అనుమతి ఇవ్వద్దని సిఫార్సు చేసింది. అయితే, మందుబాబులు మాత్రం దుకాణాల వద్దే రోడ్ల మీద మద్యం తీసుకుంటున్నారు. దీంతో, ఇప్పుడు ఎక్సైజ్ శాఖ కీలక ప్రతిపాదనలు చేసింది. గతంలో మద్యం షాపులకు అనుబంధంగా నిలబడి మాత్రమే తాగేందుకు వీలుగా ఏర్పాటుచేసే పర్మిట్ రూమ్‌లకు అనుమతి ఇవ్వొద్దని మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయం తీసుకుంది. కాగా, ఇప్పుడు దాని వల్ల తలెత్తే ఇబ్బందులను వివరించడం లో ఎక్సైజ్ అధికారులు విఫలమయ్యారు. పర్మిట్ రూమ్‌ల రద్దు నిర్ణయం వల్ల ప్రభుత్వం రూ.175 కోట్ల ఆదాయం కోల్పోయిన విషయాన్ని వివరిస్తున్నారు.

## భక్తుల కానుకలపై కీలక నిర్ణయం



**తిరుమల:**టీటీడీ వరుస నిర్ణయాలు తీసుకుంటోంది. భక్తులకు దర్శనం.. వసతితో పాటుగా సదు పాయాల విషయంలో సాంకేతికత వినియోగంలోకి తెస్తోంది. భక్తులకు ఏఐ ఆధారిత సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు కసరత్తు చేస్తోంది. ఇదే సమయంలో శ్రీవారికి భక్తులు సమర్పించే కానుకల డిపాజిట్లపై టీటీడీ దృష్టి పెట్టింది. వడ్డీ ఆదాయాన్ని మరింత పెంచే దిశగా ప్రణాళికలు అమలు చేస్తోంది. ఇప్పటికే ఈ విషయంలో నిపుణుల కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా తదుపరి నిర్ణయాలకు సిద్ధం అవుతోంది.భక్తుల కానుకలపైశ్రీవారికి పెద్ద సంఖ్యలో భక్తులు నిరంతరం కానుకలు సమర్పిస్తూ ఉంటారు. హుండీలో సమర్పించే కానుకలు.. డిపాజిట్ల పైన టీటీడీ ఇప్పుడు పూర్తి స్థాయిలో ప్రత్యేక దృష్టి సారించింది. స్వామి సొమ్ముకు భద్రతతో పాటు వహిస్తోంది.

## రోడ్డు ప్రమాదం.. ఇద్దరు మృతి



**గద్వాల :** గద్వాల జిల్లాలో గత అర్ధరాత్రి రోడ్డు ప్రమాదం జరిగింది. ఇటిక్యాల మండలంలోని 44వ జాతీయ రహదారిపై ప్రియదర్శి హోటల్ వద్ద కారు అదుపుతప్పి పడిపోయింది. ఈ ఘటనలో ఇద్దరు అక్కడిక్కడే ప్రాణాలు కోల్పోయారు. హైదరాబాద్ నుంచి నంద్యాలకు వెళ్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది. ధర్మారెడ్డి అనే వ్యక్తి కుటుంబీకులతో కలిసి ఓ శుభకార్యానికి హాజరయ్యేందుకు నంద్యాలకు వెళు న్న సమయంలో ఈ ఘటన చోటు చేసుకుంది. ప్రమాదం జరిగిన సమయంలో కారులో ఆరుగురు ఉన్నారు. ఆరుగురిలో నంద్యాల జిల్లా బండి ఆత్మకూరు మండలం కాకనూరు గ్రామానికి చెందిన భార్యాభర్తలు పుల్లారెడ్డి, లక్ష్మిసుబ్బమ్మ దంపతులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మిగతా క్షతగాత్రులను హైవే అంబులెన్స్, 108 అంబులెన్స్‌లో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మిగతా నలుగురు పరిస్థితి సైతం విషమంగా ఉన్నట్లు సమాచారం.

## భూ భారతి చట్టం అవగాహన సదస్సు



**గద్వాల :** జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల నియోజకవర్గం, ధరూరు మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన తెలంగాణ భూభారతి చట్టంపై అవగాహన సదస్సు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు మల్లురవి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. హైదరాబాద్ నుంచి గద్వాలకు హెలికాప్టర్ లో ఉదయం 9:30 నిమిషాలకు చేరుకున్న మంత్రికి, ఎంపీకి స్వాగతం పలికారు ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే, ఏఐసిసి కార్యదర్శి సంపత్ కుమార్, గద్వాల నియోజకవర్గ ఇన్చార్జ్ సరితా తిరుపతయ్య.
అనంతరం గద్వాల నుంచి రోడ్డు మార్గాన ధరూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన తెలంగాణ భూభారతి చట్టంపై అవగాహన సదస్సుకు బయలుదేరి వెళ్లారు.

## ఏజ్ బార్ వ్యక్తితో పెళ్లి అడ్డం తిరిగిన పెళ్లికుమార్తె



**అన్నవరం:**అన్నవరం ఆంధ్రప్రదేశ్ లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరంలో వివాహ వేడుకను భక్తులు అడ్డుకున్నారు. నేటి ఉదయం ఒక వివాహమండపంలోని పెళ్లి పీటల మీద కూర్చున్న పెళ్లికూతురు ఏడుస్తుండడంతో భక్తులు, భద్రతా సిబ్బంది జోక్యం చేసుకున్నారు. ఏం జరిగిందని ఆరా తీయగా.. తనకన్నా రెట్టింపు వయసున్న వ్యక్తితో బలవంతంగా పెళ్లిచేస్తున్నారని ఆ యువతి వాపోయింది. తన వయసు 22 సంవత్సరాలు కాగా, వరుడి వయసు 42 ఏళ్లు అని చెప్పింది.దీంతో భక్తులు వివాహాన్ని నిలిపివేసి, స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. దీంతో అక్కడికి చేరుకున్న పోలీసులు.. వధూవరులతో పాటు వారి కుటుంబ సభ్యులను స్టేషన్ కు తరలించి విచారించారు.. అంత పెద్ద వయస్సు ఉన్న వ్యక్తితో తాను వివాహం చేసుకోనని పెళ్లికుమార్తె తెగేసి చెప్పింది.. పెళ్లి చేసుకోకుండా ఇలాగైన ఉంటానని,ఈ పెళ్లి మాత్రం వద్దని తేల్చేసింది.

# నేరేడుచర్ల లయన్స్ క్లబ్
# నూతన కమిటీ ఎన్నిక





**నేరేడుచర్ల :** నేరేడుచర్ల లయన్స్ క్లబ్ 2025-26 సంవత్సరానికి గాను నూతన కార్యవర్గాన్ని ఎన్నికల అధికారులుగా పోరెడ్డి శ్రీరామ్ రెడ్డి, చల్లా ప్రభాకర్ రెడ్డి, బట్టు మధు నేతృత్వంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతన అధ్యక్షులు గా గుండ్రెడ్డి సైదిరెడ్డి, ప్రధాన కార్యదర్శి గా షేక్ యూసుఫ్, కోశాధికారిగా సరికొప్పుల నాగేశ్వరరావు ఎంపికయ్యారు. ఉపాధ్యక్షులుగా గుండా సత్యనారాయణ, చింతకుంట్ల పూర్ణచంద్రారె డ్డి, కీత కనకయ్య, యారవ సురేష్ ఎన్నికయ్యారు జి ఏ టీ కన్వీనర్లుగా రాచకొండ శ్రీనివాసరావు, చిలకరాజు శ్రీను, చిత్రం విశ్వనాథ్ ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో కొణతం కృష్ణారెడ్డి, క్రాంతి కుమార్, ఎడవల్లి సత్యనారాయణ రెడ్డి, ములగుండ్ల వెంకటరెడ్డి, ఉప్పల లక్ష్మారెడ్డి, రాచకొండ విజయలక్ష్మి, కోటేశ్వరరావు, శంకరాచారి,,నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్వాడ వేడుక

**సిడిపిఓ.కనకదుర్గ. సెక్టార్ సూపర్వైజర్. మహాలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు**




**సత్తుపల్లి//ఏప్రిల్, 19:**ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజకవర్గం సత్తుపల్లి మండలం శనివారం రామానగరం గ్రామపంచాయతీ ఆఫీస్ నందు పోషణపక్వాడ కార్యక్రమం నిర్వహించడం .సిడిపిఓ.కనకదుర్గ. అధ్యక్షతన నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో. భాగంగా.హ్యూమనైజేషన్.రక్తహీనత నివారిణ గురించి. మరియు బరువున్న తక్కువ ఉన్న పిల్లలు సామ్ మ డిస్టెన్సీ రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆహారపోషకాలు, పర్యావరణ పరిరక్షణ గురించి,బేటి బచావో- బేటి పడావో. కార్యక్రమాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమాన్ని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అవినాష్. ఏఎన్ఎం. సునీత. అంగన్వాడీ టీచర్లు. భారతి. సర్వేశ్వరి. సౌభాగ్యం .సుజాత. ఆశ కార్యకర్త. జమలమ్మ. గ్రామ పెద్దలు. చంద్రశేఖర్. కిషోర్. గ్రామపంచాయతీ సిబ్బంది. అంగన్వాడి. తల్లులు మరియు పిల్లలు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గ్రామీణ,పట్టణ క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న అయిత పరంజ్యోతి

**క్రీడాకారులకు షటిల్ బ్యాట్స్, షటిల్ నెట్, షటిల్ కాక్స్ అందజేసిన అయిత పరంజ్యోతి**



**చేగుంట ఏప్రిల్ 19:**మెదక్ జిల్లా, చేగుంట పట్టణ కేంద్రంలో గల ప్రముఖ సంఘ సేవకులు అయిత పరంజ్యోతి , యువకులకు షటిల్ బ్యాట్స్, నెట్, కాక్స్ అందజేసి ప్రోత్సహించినారు. అయిత పరంజ్యోతి మార్చి 27 తన పుట్టినరోజు నాడు విష్ణు ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో మాకు షటిల్ బ్యాట్స్, నెట్, కాక్స్ ఇవ్వగలరని కోరగా, సరే అని మాట ఇచ్చినారు.తన మాట ప్రకారం విష్ణు అండ్ ఫ్రెండ్స్ కి షటిల్ బ్యాట్స్,నెట్ కాక్స్, అందజేసినారు. విష్ణు ఫ్రెండ్స్ అయిత పరంజ్యోతికి శాలువా కప్పి సన్మానించినారు. ఈ సందర్భంగా విష్ణు మాట్లాడుతూ మేము అడిగిన వెంటనే కాదనకుండా మాకు అందజేసి నందుకు అయిత పరంజ్యోతి అన్న కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పరంజ్యోతి అందరితో కలిసి షటిల్ గేమ్ అందరితో ఆడినారు. ఈ కార్యక్రమంలో అయిత పరంజ్యోతి, టైలర్ శ్రీను, ఆవుసుల కృష్ణ, సిద్దిరాములు, మనోహర్, న్యాలపల్లి సతీష్, విష్ణు, ప్రశాంత్ కుమార్, ప్రవీణ్ కుమార్, ప్రకాష్, రాజు, సురేష్, నరేష్, మహేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.ం

## సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన బీజేపీ నాయకులు



**మెదక్ జిల్లా చేగుంట ఏప్రిల్ 19:**మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు ఆదేశాల మేరకు చేగుంట మండలం లోని చందాయిపేట గ్రామానికి చెంది న పురుషోత్తం అనసూయకు బిజెపి నాయకుల ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ 19500 రూపాయల చెక్కు ను అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం ఆర్ఎఫ్ చెక్కు పేదలకు గొప్ప వరం అని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి గ్రామ కమిటీ అధ్యక్షుడు జూకంటి శోభన్,బిజెపి మెదక్ జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి బోనాల జ్యోతి, సీనియర్ నాయకులు దొబ్బల మధు, ఆనందాసు ఆంజనేయులు, పేగుడ ముత్యాలు,తోటగొల్ల మధు,బుర్ర సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు



**మెదక్ జిల్లా చేగుంట ఏప్రిల్ 19:** దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు చేగుంట మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్,మండల కోఆర్డినేటర్ జనగామ మల్లారెడ్డి ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు, శనివారం కాంగ్రెస్ నాయకులు,కార్యకర్త లు తూప్రాన్ టోల్ ప్లాజా నుండి వందల సంఖ్యలో కార్లలో చేగుంట బస్టాండ్ దగ్గరికి వచ్చి అనంతరం అక్కడనుండి ర్యాలీగా గాంధీ చౌరస్తా వరకు వెళ్లారు, కార్యకర్తలు, నాయకులు,జై కాంగ్రెస్, జై చెరుకు శ్రీనివాస్ రెడ్డి, జై శ్రీనన్న, నినాదాలు చేస్తూ వెళ్లారు, గాంధీ చౌరస్తా వద్ద చెరుకు శ్రీనివాస్ రెడ్డికి క్రేన్ సాయంతో భారీ గజమాలతో సన్మానం చేశారు, గాంధీ చౌరస్తా వద్ద భారీ కేక్ కట్ చేసి అభిమానులు, నాయకులు కార్యకర్తలు ఒకరికి ఒకరు తినిపించడం జరిగింది, జన్మదిన వేడుకల్లో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, జిల్లా నాయకులు, నియోజకవర్గంలో ఉన్న అన్ని మండలాల అధ్యక్షులు,ఉపాధ్యక్షులు,మండల నాయకులు,వివిధ గ్రామాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు కార్యకర్తలు నాయకులు,ప్రజలు అధిక సంఖ్యలో వచ్చి చెరుకు శ్రీనివాస్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు,

# స్లాట్ బుకింగ్ విధానం రద్దు చేయాలి

**-చేర్యాల డాక్యుమెంట్ రైటర్స్ అసోసియేషన్**

**చేర్యాల:** చేర్యాల పట్టణ కేంద్రంలో ఈరోజు డాక్యుమెంట్ రైటర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ ముందు నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా సబ్ రిజిస్ట్రార్ కి వినతి పత్రం అందజేశారు ఈ సమావేశంలో డాక్యుమెంట్ రైటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మంకెన అంజిరెడ్డి , ఉపాధ్యక్షులు తాడెం వెంకటస్వామి, కార్యదర్శి నవీన్,లు మాట్లాడుతూ ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన స్లాట్ బుకింగ్ విధానాన్ని రద్దు చేయాలని లేకుంటే ప్రజలు, ప్రభుత్వం, తీవ్రంగా నష్టపోతారని దీనివలన ఒకరోజులో అయిపోయే రిజిస్ట్రేషన్ రెండు మూడు రోజులు పడుతుందని రిజిస్ట్రేషన్ చేసుకోవాలంటే ఒకరోజు ముందుగా స్లాట్ బుకింగ్ చేసుకోవాలని దీనివలన ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడతారని అన్నారు ఈ సిస్టం వలన ప్రభుత్వ ఖజానా కు నష్టం వాటిల్లుతుందని దీనిని ప్రభుత్వం రద్దుచేసి రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతం అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు, ప్రభుత్వం



చెప్పిన విధంగా 15 నిమిషాల్లో రిజిస్ట్రేషన్లు కావని స్లాట్ బుకింగ్ విధానం వల్ల రెండు మూడు రోజులు టైం పడుతుందని అన్నారు రిజిస్ట్రేషన్ ప్రక్రియలో భాగంగా స్లాట్ బుకింగ్ విధానం వలన ఒకవేళ సర్వర్లు మొరాయిస్తే రిజిస్ట్రేషన్ ప్రక్రియకు అంతరాయం ఏర్పడుతుందని దీనివలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు అందుకే స్లాట్ విధానం రద్దు చేసి పాత విధానాన్ని కొనసాగించాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు దీనివలన ఎక్కువ మొత్తంలో



రిజిస్ట్రేషన్లు అవుతాయని ప్రభుత్వ ఖజానాకు ఆదాయం పెరుగుతుందని అన్నారు ఈ విధానాన్ని రద్దు చేయకుంటే రాబోయే రోజుల్లో రిజిస్ట్రేషన్ ఆఫీసుల ముందు నిరసనలు, ధర్నాలు, నిర్వహిస్తామని హెచ్చరించారు ఇంకా ఈ కార్యక్రమం లో అంబాల శ్రీనివాస్,తాడెం కృష్ణమూర్తి, తాడెం శ్రీనివాస్, పచ్చిమడ్ల శ్రీధర్,తుమ్మ కృష్ణ,గుర్రం కిరణ్,పాల్గొన్నారు

# మున్నూరు కాపు ప్రజల పరిరక్షణకు ప్రభుత్వం ముందుకు రావాలి

**మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండా దేవయ్య, మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు తాడెం రంజిత కృష్ణమూర్తి**

**చేర్యాల, జనగామ నియోజకవర్గం:** చేర్యాల పట్టణ కేంద్రంలో ఈరోజు మున్నూరు కాపు సంఘం రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు తాడెం రంజిత కృష్ణమూర్తి నివాసానికి విచ్చేసిన మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య ఈ సందర్భంగా మీడియా సమావేశం నిర్వహించినారు ఈ సమావేశంలో దేవయ్య మాట్లాడుతూ ప్రభుత్వం మున్నూరు కాపు సంక్షేమానికి కట్టుబడి ఉండాలని హైదరాబాదులో మున్నూరు కాపు సంక్షేమ భవనానికి రెండు ఎకరాల స్థలం మరియు దానికి అవసరమైన నిధులు సమకూర్చాలని అలాగే ప్రతి జిల్లా కేంద్రంలో రెండు ఎకరాల స్థలము మరియు సంక్షేమ భవనాలకు నిధులు విడుదల



చేయాలని కోరారు రాష్ట్ర జనాభాలో మున్నూరు కాపులు 50 లక్షల మంది ఉన్నప్పటికీ సరైన అవకాశాలు రావడం లేదని అలాగే విద్యార్థులకు ఉద్యోగస్తులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని మున్నూరు కాపు సంక్షేమానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించాలని అన్నారు మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో 15 లక్షల మందితో హైదరాబాదులోని పరేడ్ గ్రౌండ్స్ లో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో తాడెం రంజిత కృష్ణమూర్తి మాట్లాడుతూ ప్రభుత్వం నుండి సంక్షేమ పథకాలు అమలు చేయాలని అలాగే విద్యార్థినిలకు హాస్టల్ వసతి గృహాలు ప్రతి మండల కేంద్రంలో నిర్మించాలని అలాగే మున్నూరు కాపు మహిళల అభివృద్ధి కోసం ప్రత్యేకమైన నిధులు విడుదల చేయాలని కోరారు అలాగే కాంగ్రెస్ ప్రభుత్వంలో మున్నూరు కాపు ఎమ్మెల్యేలకు మంత్రి పదవులు ఇచ్చి సముచిత స్థానం కల్పించాలని ఆమె కోరారు కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సాధికారత కోసం చేస్తున్న పథకాలలో మున్నూరు కాపు మహిళలకు స్థానం కల్పించాలని ఆమె విజ్ఞప్తి చేశారు ఇంకా ఈ కార్యక్రమం లో కాశెట్టి పాండు, వెలగల దుర్గయ్య, బాలరాజు, మున్నూరు కాపు సంఘం నాయకులు, మహిళలు, పాల్గొన్నారు

# మహిళా హక్కుల సాధన కోసం ఐక్యంగా ఉద్యమించాలి

**-ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మీ**

**,చేర్యాల:**చేర్యాల పట్టణ కేంద్రంలో ఈరోజు మహిళా చైతన్య యాత్రలో భాగంగా ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి బస్సు యాత్ర లో భాగంగా చేర్యాలకు వచ్చారు హక్కుల సాధన కోసం మహిళలు ఐక్యంగా ఉద్యమించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (AIDWA) ఐద్వా "రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మీపిలుపునిచ్చారు, అంబేద్కర్,పూలే జయంతులను పురస్కరిం చుకొని ఐద్వా రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా మహిళా హక్కుల పరిరక్షణ బస్సు యాత్ర చేపట్టారు ఈ యాత్ర ఈరోజు చేర్యాల పట్టణ కేంద్రానికి చేరుకున్న సందర్భంగా స్థానిక అంబేద్కర్ సెంటర్ వద్ద. ప్రజాసంఘాల నాయకులు ఆ బస్సు యాత్ర కు ఘనంగా స్వాగతం పలికారు, యాత్ర బృందం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన నివాళులర్పించడం జరిగింది అనంతరం ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి మాట్లాడుతూ, రాజ్యాంగంలో స్త్రీ,పురుషులకు సమాన హక్కులు కల్పించిన ప్పటికీ మహిళలపై అసమానత్వం కొనసాగుతుం దన్నారు, విద్య వైద్యం, ఉపాధి కల్పనలో ఇంకా స్త్రీలు వెనుకబడి ఉన్నారని ఆమె




అన్నారు, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ "భేటీ భచావో" "భేటీ పడావో" అని అంటూనే మహిళలపై జరుగుతున్న దాడులు హింస ,లైంగిక దాడులు, హత్యలు, అత్యాచారాలు, కుల దురహంకార హత్యలు తదితర వాటి గురించి ఏమాత్రం మాట్లాడడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు, భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం స్త్రీ పురుషులు కుల,మతాల కతీతంగా సాగించిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారసత్వం ఉన్న తెలంగాణ గడ్డపై నేడు కుల దురహా%శీ%కార హత్యలు జరగడం దారుణం అని అన్నారు, మహిళా హక్కుల పరిరక్షణ తో పాటు దేశ అభివృద్ధిలో మహిళల భాగస్వామ్యం



కోసం ఐద్వా రాష్ట్ర కమిటీ చేపట్టిన యాత్రను జయప్రదం చేయాలని కోరారు,ఈ కార్యక్రమంలో రాష్ట్రఅధ్యక్షురాలు అరుణ జ్యోతి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కె అశాలత, రాష్ట్ర కమిటీ సభ్యురాలు సాయి లీల సిద్దిపేట జిల్లా కార్యదర్శి అత్తిని శారద, జిల్లా కమిటి సభ్యురాలు బద్దిపడగ పరమేశ్వరి, ఇప్పకాయల శోభ, ప్రజా సంఘాల నాయకులు నక్కల యాదవ రెడ్డి,శెట్టిపల్లీ సత్తిరెడ్డి,కొంగరి వెంకట్ మావో, బండకింది అరుణ్ కుమార్, తాడురి రవీందర్ ,రాళ్లబండి నాగరాజ,తదితరులు పాల్గొన్నారు

# మల్లీశ్వరిని ఆత్మహత్యకు ప్రేరేపించిన జనారెడ్డి పై హత్యా కేసు నమోదు చేయాలి

**బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనుంజయ నాయుడు డిమాండ్**

**నేరేడుచర్ల:** నల్లగొండ జిల్లా నిడమనూరు మండలం బొక్క ముంతలపాడు గ్రామానికి చెందిన ధర్మారపు మల్లీశ్వరిని ప్రేమ పేరుతో మోసగించి ఆమె ఆత్మహత్య కు కారణమైన కుక్కల జానారెడ్డి పై హత్యకేసు నమోదు చేయాల ని కోరారు.సూర్యాపేట జిల్లానేరేడుచర్లలోని వివిధ ప్రజాసంఘాల వారు మల్లీశ్వరి చిత్రపటానికి కొవ్వొత్తులతో ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనుంజయ నాయుడు మాట్లాడుతూ..... కుక్కల జానారెడ్డిని కాపాడేందుకు అనేక మంది రాజకీయ వ్యక్తు



లు ప్రయత్నిస్తున్నట్టు వార్తలు వస్తున్నాయని, మల్లీశ్వరి చనిపోయి నాలుగు రోజులైనా ఇంతవరకు కాంగ్రెస్ పార్టీ నాయకులైన స్థానిక ఎంపీ కుందూర్ రఘువీర్ రెడ్డి గాని స్థానిక ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి గాని బిఆర్ఎస్ పార్టీ నాయకులైన స్థానిక ఎమ్మెల్సీ ఎం సి కోటిరెడ్డి గాని ఎందుకు వారిని.... వారి కుటుంబాన్ని పరామర్శించలేదని వారు ప్రశ్నించారు. కేవలం బీసీ ఎస్సీ ఎస్టీ సంఘాలోని నాయకులు మాత్రమే పరామర్శకు వెళుతున్నారని, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నోముల భగత్ లాంటి వారు మాత్రమే పరామర్శకు వెళ్లి ఉన్నారని ఇందుకు అగ్రవర్ణాల పెద్దలు ఏమి సమాధానం చెబుతారని వారు ప్రశ్నించారు కుక్కల జానారెడ్డి పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నిర్భయ కేసు నమోదు చేయాలని మల్లీశ్వరి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని భవిష్యత్తులో ఇలాంటి కేసులు కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు రాపోలు నవీన్ కుమార్, పెరుమాళ్ళ సతీష్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు జిలకర రామస్వామి తక్కెళ్ళ నాగార్జున డాల్ఫిన్ శ్రీనివాస్ జింకల భాస్కర్ పాల్గొన్నారు

# వ్యక్తిత్వ వికాసం తోటే విద్యార్థుల్లో సంపూర్ణ అభివృద్ధి




**నేరేడుచర్ల :**శ్రీ చైతన్య టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్ దేవరశెట్టి సత్యనారాయణ విద్యార్థుల్లో వ్యక్తిత్వ వికాసం పెంపొందాలి అన్న ఉద్దేశంతో ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ సర్టిఫైడ్ ట్రైన ర్ వీరవెల్లి శ్రీలత ని స్కూలుకి ఇన్వైట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి విద్యాలయాల్లో కూడా పిల్లల మార్పు కోసం డిజిటల్ క్లాసెస్ ని కండక్ట్ చేస్తున్నారు, టెక్నాలజీని ఎంతగానో పిల్లల ముందుకు తీసుకువస్తున్నారు, చదువుకునే విద్యను కష్టంతో కాదు ఇష్టంతో నేర్చుకోవాలని చెప్పారు విద్య యొక్క ప్రాముఖ్యత గురించి తెలియజేశారు, విద్య ఒక్కటి ఉంటే అన్ని రంగాల్లో రాణించవచ్చు అని చెప్పారు, తల్లిదండ్రుల్ని గురువుల్ని ఎల్లవేళలా గౌరవించాలని మోరల్ ఎథిక్స్, మెమొరీ టెక్నిక్స్, వేసవి సెలవులు సమయాన్ని వృధా చేసుకోకుండా స్టడీ స్కిల్స్ ని పెంపొందించుకోవాలని, సమయాన్ని ఎప్పుడు వృధా చేయవద్దని,విద్యార్థులు తాము అనుకున్న లక్ష్యాలు సాధించాలి అంటే ప్రణాళిక బద్ధంగా చదువుకున్నప్పుడు మాత్రమే అది సాధ్యమవుతుంది అని దాని నిదర్శనంగా అబ్దుల్ కలాం గారి మరియు సీతల్ దేవి యొక్క జీవిత చరిత్రలు ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళితే సమాజానికి దేశానికి ఉపయోగపడే విధంగా మంచి విద్యార్థులుగా తయారవుతారని ఈ సందర్భంగా చెప్పటం జరిగింది. ఇంపాక్ట్ కోట్రైనర్ మాసెట్టి విశాల విద్యార్థులకు చదువుతోపాటు ఆటలు పాటలు ఆరోగ్యము తినే ఆహారము ఎంతో ముఖ్యమని ఈ సందర్భంగా పిల్లలకు వివరించారు. శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ దేవరశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ ఇంపాక్ట్ లో ట్రైనర్స్ వ్యక్తిత్వ వికాసం గురించి విద్యార్థిని విద్యార్థులకు తెలియజేయడం ఎంతో బాగుందని కొనియాడారు.ప్రిన్సిపాల్ దేవరశెట్టి సత్యనారాయణ డీన్ విజయ్ కృష్ణ ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## రక్షకభట నిలయంలో "స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమం..

**పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత.. సబ్ ఇన్స్పెక్టర్ కాసుల. శ్రీనివాసరావు**



**నెల్లూరు బ్యూరో :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించబడుతున్న స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పై స్థాయి అధికారులు డీఎస్పీ వేణుగోపాల్ మరియు సిఐ గంగాధర్ ఆదేశాల మేరకు మర్రిపాడు మండల కేంద్రం లో గల రక్షకభట నిలయంలో ఎస్ఐ కాసుల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో స్టేషన్ ఆవరణం లోని పరిసరాలను శుభ్రపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఎస్ఐ కాసుల శ్రీనివాసరావు మరియు సిబ్బంది స్టేషన్ ఆవరణంలోని చెత్తాచెదారాల ను మొత్తం స్వయంగా తొలగించి స్టేషన్ ఆవరణను శుభ్రపరచడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై కాసుల శ్రీనివాసరావు మాట్లాడుతూ మన చుట్టూ ఉండే పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మన అందరి యొక్క బాధ్యత అని తద్వారా ఎటువంటి క్రిమి కీటకాలు దరిచేరకుండా వ్యాధుల ప్రబలకుండా జాగ్రత్త పడవచ్చని ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు.

## రేషన్ కార్డు కలిగిన ప్రతిఒక్కరు ఈకేవైసీ పూర్తి చేపించుకోవాలి..

**తహసిల్దార్ అనిల్ కుమార్:**



**మర్రిపాడు/నెల్లూరు బ్యూరో :** పౌరసరఫరాల శాఖ మంత్రి మరియు జిల్లా కలెక్టర్ ఆనంద్ ఆదేశాల మేరకు మర్రిపాడు మండల పరిధిలో రేషన్ కార్డు కలిగిన ప్రజలందరూ ఆయా పరిధిలోని రేషన్ షాపు డీలర్ల వద్ద లేదా గ్రామ రెవెన్యూ అధికారుల వద్ద ఈనెల 23వ తేదీ లోపు ఈకేవైసీ ప్రక్రియను పూర్తి చేయించుకోవాలని తాసిల్దార్ అనిల్ కుమార్ యాదవ్ ఓ ప్రకటనలో తెలిపారు .రేస్ కార్డు లబ్ది పొంది అందులో పేరు నమోదు చేయబడి అయిదు సంవత్సరాలు గడిచిన ప్రతి ఒక్కరు వారి యొక్క ఆధార్ కార్డును ఆధార్ కేంద్రం వద్ద అప్డేట్ చేపించుకొని వెనువేంటనే ఈకేవైసీ చేపించుకోవాలని అన్నారు. ఈ కేవైసీ చేపించుకొని యెడల తదుపరి నెల నుండి నిత్యవసర సరుకులు నిలిపివేయబడునని తెలుపుతూ ఇప్పటికీ ఈ కేవైసీ చేపించుకొని వారి యొక్క జాబితా సంబంధించిన రేషన్ డీలర్ల వద్ద అందుబాటులో ఉన్నాయని ఈ యొక్క చక్కటి అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## చెత్త నుంచి సంపద సృష్టించవచ్చు



**పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:** తడి చెత్త నుంచి వర్మీ కంపోస్ట్ తయారు చేయడం ద్వారా సంపదను సృష్టించవచ్చని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి చెప్పారు. తాడేపల్లిగూడెంలోని బ్రహ్మ నంద రెడ్డి మార్కెట్లో స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన వర్మీ కంపోస్ట్ యూనిట్ ను ఆమె స్థానిక శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ తో కలసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్మీ కంపోస్ట్ తయారీ మంచి కార్యక్రమాన్ని దీనిని ఒక క్రమ పద్ధతిలో సక్రమంగా నిర్వహించాలని సూచించారు. కంపోస్టును అమ్మడం ద్వారా ఆదాయాన్ని పొందవచ్చు అన్నారు. కూరగాయల చెత్తను విలువ తయారు చేసే ప్రక్రియలో భాగంగా ఈ యూనిట్ ను ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఏసుబాబు, తహసిల్దార్ సునీల్ కుమార్ పాల్గొన్నారు.

## సీఎం 75వ జన్మదిన వేడుకలను జయప్రదం చేయండి..

**మండల టిడిపి కన్వీనర్ ఆరికట్ల జనార్ధన్ నాయుడు.**



**మర్రిపాడు/నెల్లూరు బ్యూరో :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడి 75 వ జన్మదిన శుభ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాల మేరకు మర్రిపాడు బస్టాండ్ సెంటర్ నందు నేడు ఉదయం 9 గంటల సమయంలో మర్రిపాడు టిడిపి కన్వీనర్ ఆరికట్ల జనార్దన్ నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించబడునని...ఈ కార్యక్ర మానికి ఉమ్మడి కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు భారీ ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని అదేవిధంగా ఆత్మకూరులో మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి నిర్వహించే మహా హెూమం కార్యక్రమానికి మండల వ్యాప్తంగా ప్రతి ఒక్కరూ అధిక సంఖ్యలో పాల్గొనాలని మర్రిపాడు మండల టిడిపి కన్వీనర్ అరికట్ల జనార్ధన్ నాయుడు కోరారు.

## పొంగూరు లో పోషన్ పక్వాడ కార్యక్రమం



**మర్రిపాడు/నెల్లూరు బ్యూరో :** మర్రిపాడు మండల పరిధిలోని డిసిపల్లి సెక్టార్ నందు పొంగూరు గ్రామంలోని మెయిన్ ఎస్సి అంగన్వాడి కేంద్రంలో పోషన్ పక్వాడ కార్య క్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం ఐసిడిఎస్ అనంత సాగరం ప్రాజెక్ట్ సిడిపిఓ ఎం పద్మావతి ఆదేశాల మేరకు నిర్వహించడం జరిగినది ఈ సందర్భంగా అంగన్వాడి వర్కర్ సులోచన మాట్లాడుతూ గర్భిణీలు ,బాలింత లు, చిన్న పిల్లలో పోషక ఆహార పదార్థాల గురించి అవగాహన కల్పించడమే పోషన్ పక్వాడ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అని ఆమె తెలియజేశారు .గర్భిణీలు తక్కువ ఖర్చులో మనకు అందుబాటులో ఉన్న పోషక ఆహార పదార్థాలు తీసుకోవాలన్నారు. పాలు,గుడ్డు, ఆకు కూరలు లాంటి ఆహార పదార్థాలు ఎక్కువగా తీసుకోవడం వలన బిడ్డ ఆరోగ్యంగా ఉంటాడని, అలాగే గర్భిణీ లకు రక్తహీనత లేకుండా ఆరోగ్యంగా ఉంటారు అని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్ సులోచన ధనమ్మ,అంగన్వాడి ఆయా, సుబ్బమ్మ వెంకటమ్మ,చిన్నపిల్లలు తల్లులు,బాలింతలు, గర్భిణి స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల్లో చైతన్యం రావాలి

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**





**పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:** చెత్తను నియంత్రించి నిర్మూలించడం ద్వారా మన ఆరోగ్యాన్ని మనమే కావచ్చు అనే ఆలోచనతో ప్రజలు చైతన్యవంతులు కావాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పిలుపునిచ్చారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా తాడేపల్లిగూడెం నాలుగో వార్డు అమ్మ కళ్యాణ మండపం, 14వ వార్డు బ్రహ్మానంద రెడ్డి మార్కెట్ నందు ఏర్పాటు చేసిన ఈ వేస్ట్ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాలుగో వార్డ్ సమావేశంలో కలెక్టర్ నాగరాజు మహిళలు చాలా శక్తివంతులు చైతన్యవంతులని ఏ కార్యక్రమం చేపట్టిన దిగ్విజయంగా పూర్తి చేయగలరన్నారు. ప్రభుత్వం సంకల్పించిన స్వచ్ఛత కార్యక్రమం లో కూడా పూర్తిస్థాయిలో భాగస్వాములు కావాలని కోరారు. మహిళలు శ్రద్ధ తీసుకుని పొడి, తడి చెత్తలను ఇంటి వద్దనే వేరు చేసి ఇచ్చే బాధ్యతను సక్రమంగా నిర్వహించాలన్నారు. చిన్నప్పటినుండి పిల్లలకు కూడా చెత్త నిర్వహణపై అవగాహన కల్పించాలన్నారు. ఇళ్లు, కార్యాలయాలు, వాణిజ్య, వ్యాపార సంస్థల్లో పాడైన ఎలక్ట్రానిక్ పరికరాలు, వస్తువులను శాస్త్రీయ పద్ధతుల్లో తొలగించడం ఎంతో ముఖ్యమని ఇ - వ్యర్ధాలను సరైన రీతిలో తొలగించక పోతే వాటి నుంచి వెలువడే రసాయనాలు పిల్లలు, గర్భిణీలకు ఎంతో ప్రమాదకరంగా పరిణమిస్తాయని అన్నారు. ఇ-వ్యర్థాలను శాస్త్రీయ విధానంలో తొలగించనట్లయితే వాటి నుంచి వెయ్యి రకాల ప్రమాదకర రసాయనాలు వెలువడతాయని, వాటిని పీల్చిన గర్భిణీలకు, వారి గర్భంలోని శిశువుకు ఇవి ఎంతో హానికలిగిస్తాయన్నారు. ప్రజల్లో ఇ-వ్యర్థాల పై అవగాహన తక్కువగా వుందని, ఈ లక్ష్యంతోనే రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఇ- వ్యర్థాలపై ప్రజల్లో అవగాహన కల్పించడం, వాటిని సేకరించి శాస్త్రీయ పద్ధతుల్లో తొలగించేందుకు ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రజలు తమ ఇళ్లలోని పాడైన ఎలక్ట్రానిక్ పరికరాలు, వ్యర్థాలను మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఇ-వ్యర్థాల సేకరణ కేంద్రంలో అందజేస్తే వాటిని సరైన రీతిలో రీసైక్లింగ్ చేసి ముప్పు లేకుండా తొలగింస్తారన్నారు. స్వచ్ఛ తాడేపల్లిగూడెం గా రూపు దిద్దుకునేందుకు ప్రజలు అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కలెక్టర్ కోరారు.స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ దేశానికి మనమేదో చేస్తున్నామని భావించకుండా చెత్త నిర్మూలన మన బాధ్యత అనుకున్నప్పుడే లక్ష్యాన్ని సాధించగలు గుతామన్నారు. కాలువలు, చెరువులలో చెత్త వేయడం వాటిని తిన్న చేపలను మనం తినడం వలన అనారోగ్యం పాలవుతున్నామన్న విషయాన్ని గ్రహించాలన్నారు. ప్రజల ఆరోగ్యం కోసం ప్రభుత్వం ప్లాస్టిక్ నిర్మూలనకు చర్యలు చేపట్టిందని, క్యాన్సర్ తదితర అనారోగ్యాలకు గురికాకుండా ముందే జాగ్రత్త పడాలన్నారు. మహిళలు కుటుంబాన్ని నడిపినట్లే రాష్ట్రాన్ని దేశాన్ని సరైన మార్గంలో నడిపించడానికి సహకారం అందించాలని కోరారు.ప్రపంచ వ్యాప్తంగా 2022 నాటికి 8 కోట్ల టన్నుల ఇ-వ్యర్థాలు వున్నట్టు ప్రపంచ ఆరోగ్యసంస్థ తన నివేదికలో వెల్లడించిందని, ఇందులో ఇరవై మిలియన్ టన్నులు మాత్రమే రీసైక్లింగ్ జరుగుతున్నట్టు పేర్కొందని తెలిపారు. మిగిలిన ఇ-వ్యర్థాలన్నీ అశాస్త్రీయ విధానంలోనే తొలగించడం జరుగుతోందని, ఇది మానవాళి మనుగడకే ప్రమాదకరమన్నారు. ఇ-వ్యర్థాలు, ప్లాస్టిక్ బాటిల్స్ కొనుగోలుకు మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని, వాటి ద్వారా విక్రయించి కొంత నగదును కూడా పొందవచ్చని చెప్పారు. గృహాలలో చెత్త నిర్వహణ సక్రమంగా లేని కారణంగా కోట్లాది రూపాయలను చెత్తను తరలించడానికి, నిర్మూలించడానికి ఖర్చు చేయాల్సి వస్తుందని ఇది అంతా మీరు చెల్లించిన పన్నులేనన్న విషయం గ్రహించాలన్నారు. రాష్ట్ర సంపద, రాష్ట్ర ఆరోగ్యం మీ చేతుల్లోనే ఉన్నాయని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. కల్తీ ఆహార పదార్థాలు విక్రయిస్తే చర్యలు తప్పవు.ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ పట్టణంలో కల్తీ ఆహార పదార్థాలు విక్రయంపై పలు తనిఖీల నిర్వహించారని నిషేధిత ఫుడ్ కలర్స్, టెస్టింగ్ సాల్ట్, మళ్లీ మళ్లీ కాచిన నూనెలు, కల్తీ నూనెలు ఎట్టి పరిస్థితుల్లో వినియోగించరాదని, ఇకనుండి దాడులలో పట్టుపడితే కఠిన చర్యలు ఉంటాయని రాజీ పడేదే లేదని తీవ్రంగా హెచ్చరించారు. అధికారులు కూడా తనిఖీలను ముమ్మరం చేయాలని,తనిఖీల విషయంలో వారికి పూర్తి స్వేచ్ఛను ఇస్తున్నానని చెప్పారు.సభలోని మహిళలు,అధికారులు, సిబ్బంది తో స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ - వ్యర్థాల ప్రత్యేక నిర్వహణలో భాగంగా ఇండ్లు, హాస్పిటల్స్, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేట్ సంస్థల నుండి ఉత్పన్నమయ్యే కంప్యూటర్లు, టీవీలు, రేడియో, మొబైల్ ఫోన్ లు, వాషింగ్ మిషన్లు, మైక్రో ఓవెన్లు, సిడి ప్లేయర్లు, ఫ్యాన్లు మొదలగు వస్తువులను పర్యావరణహితంగా నిర్వహించడం ద్వారా రీసైక్లింగ్ చేయడంపై పురపాలక సంఘం అధికారులు ఏర్పాటు చేసిన అవగాహన ప్రదర్శనను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ పరిశీలించి, కొంతమంది మహిళలు నుండి ఇ-వేస్ట్ ను కొనుగోలు చేసినందుకు నగదును అందజేసారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం.ఏసుబాబు, తహసిల్దార్ ఎం.సునీల్ కుమార్, స్థానిక నాయకులు వర్తనపల్లి కాశి, పుల్లా బాబి, సజ్జా సుబ్బు, మైలవరపు రాజేంద్రప్రసాద్, పైబోయిన వెంకట రామయ్య, పాలూరి వెంకటేశ్వరరావు, చెరుకూరి సోమశేఖర్, ఎన్ వి వి సత్యనారాయణ పాల్గొన్నారు

# విద్యార్థినులతో ఉపాధ్యాయుడి అసభ్య ప్రవర్తన

**సస్పెండ్ చేయాలని తల్లిదండ్రుల డిమాండ్**



**మర్రిపాడు/నెల్లూరుబ్యూరో:** విద్యార్థినులతో అసభ్యకరం గా ప్రవర్తిస్తున్న టీచర్ల ను ఇద్దరినీ సస్పెండ్ చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేశారు.మర్రిపాడు మండలం చుంచులూరు జెడ్పి ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ బోధిస్తున్న ఉపాధ్యాయులు పెంచలరావు, చైతన్య సాగర్ కొంతకాలంగా అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారని పిల్లలు తల్లిదండ్రులకు తెలపడంతో విషయం వెలుగులోకి వచ్చింది.జిల్లా విద్యాశాఖ అధికారికి పిర్యాదు చేయగా పాఠశాలకు వచ్చి తనిఖీ చేసి విద్యార్థులను విచారించి వెళ్లినట్లు సమాచారం. జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాలతో శనివారం తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేసిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రుల పిర్యాదును లిఖిత పూర్వకంగా వ్రాసి సంతకాలు సేకరించి జిల్లా విద్యాశాఖ అధికారికి పంపుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశం లో విద్యార్థినిల తల్లిదండ్రులు మాట్లాడుతూ ఇంగ్లీష్ క్లాస్ బోదిస్తున్న ఇద్దరు టీచర్లు ఎల్. పెంచలరావు,జి. చైతన్య సాగర్ విద్యార్థినిలు పట్ల అనుచిత వాక్యాలు చేస్తూ వారి ప్రవేట్ పార్టులు తాకుతూ వికృత ఆనందం పొందుతూ లైంగికం గా వేదిస్తున్నారని ఆవేశం వ్యక్తం చేసారు. పెంచలరావు ఉపాధ్యా యుడు పై ఇప్పటికే కేసులు ఉన్నాయని మహిళలను చూస్తే అనుచితంగా ప్రవర్తించడం అతనికి అలవాటని గతంలో నెల్లూరు జిల్లా నరుకూరు పాఠశాలలో విద్యార్థిని పట్ల అసభ్యంగా ప్రవర్తించి జైలుపాలు అయ్యాడని గుర్తు చేసారు. ఇతను ఈ స్కూల్ లో ఉంటే మిగిలిన ఉపాధ్యాయులకు చెడ్డ పేరు వస్తుం దని వచ్చే విద్యా సంవత్సరం తమ పిల్లలను ఎవరు ఇక్కడ చేర్చ డానికి సుముకత చూపరని తెలియజేసారు. అనంతరం పాఠశాల ముందు తల్లిదండ్రులు ఇంగ్లీష్ టీచర్లు ఇద్దరు ఈ పాఠశాలకు వస్తే సహించేది లేదని వారిని వెంటనే విధుల నుంచి తొలగిం చాలని నినాదాలు చేసారు.జిల్లా అధికారులు ఈ విషయం పై స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## తాసిల్దార్ కార్యాలయంలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

**పరిశుభ్రతను పాటిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం. తహసిల్దార్ అనిల్ కుమార్ యాదవ్**

**మర్రిపాడు/నెల్లూరు :** మర్రిపాడు మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం నందు తాసిల్దార్ అనిల్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మార్వో కార్యాలయం ఆవరణంలోని పరిసరాలను పరిశుభ్రతపరచుకోవడం పై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఎమ్మార్వో కార్యాలయ పరిధిలోని ప్రహరీ గోడ చుట్టూ వైపుల చెత్తాచెదారాలను తొలగించి కార్యాలయంలో మొక్కలు నాటి పరిసరాల శుభ్రత పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## నెర్ధనంపాడు లో విపిఆర్ జన్మదిన వేడుకలు..

**ప్రజల దాహార్తిని తీర్చిన మహానేత విపిఆర్ టిడిపి యువ నాయకుడు తమటం ఈశ్వర్ రెడ్డి**



**మర్రిపాడు/నెల్లూరు బ్యూరో :** మర్రిపాడు మండల పరిధిలోని నెర్ధనం పాడు గ్రామంలో తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు తమటం ఈశ్వర్ రెడ్డి ఆధ్వర్యం లో నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భం గా గ్రామంలో కేక్ కటింగ్ నిర్వహించి తీపి మిఠాయిలు తినిపించుకుని విపిఆర్ పై తమకున్న అభిమానాన్ని చాటి చూపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా గ్రామాల లో శుద్ధి చేసిన నీటి కొరతతో అల్లాడుతున్న గ్రామాలకు ఒక దైవం రూపంలో వి పి ఆర్ ఫౌండేషన్ ద్వారా వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేసి ఎన్నో గ్రామాలు, ఎంతోమంది ప్రజల యొక్క దాహార్తిని తీర్చి ప్రజలందరి గుండెల్లో చెరగని ముద్రను నెలకొల్పే దిశగా అడుగులు వేస్తున్న ఘనత మహానేత వేమరెడ్డి ప్రభాకర్ రెడ్డి కే దక్కుతుందని వారు ఆయనను కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఏలేశ్వరంలో రన్ ఫర్ జీసస్ కార్యక్రమంలో పాల్గొన్న క్రైస్తవ సంఘాలు



**ప్రత్తిపాడు ప్రతినిధి:** ఏలేశ్వరం పట్టణంలోని క్రైస్తవ సంఘాలు శనివారం ఉదయం 7 గంటల నుండి బాలాజీ చౌక్ సెంటర్ నుండి లింగవరం కాలనీ వరకు రన్ ఫర్ జీసస్ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా రన్ ఫర్ జీసస్ కోఆర్డినేటర్ జోసఫ్ ఆంద్రూస్, మండల యునైటెడ్ ఫెలోషిప్ అధ్యక్షులు ఎం సత్యానందంలు మాట్లాడుతూ రన్ ఫర్ జీసస్ అనే కార్యక్రమంలో మండలంలో క్రైస్తవ సంఘాల నుంచి సుమారు 1000 మంది వరకు యవ్వనస్తులు,వృద్ధులు,మహిళలు పాల్గొని తెల్లని వస్త్రాలు ధరించి, తెల్లని జండాలతో రన్ ఫర్ జీసస్ అంటూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారని, ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి క్రైస్తవుడికి ప్రభువైన ఏసుక్రీస్తు కృప వారిపై ఉంటుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంటాట ప్రోగ్రాం కోఆర్డినేటర్ జాయ్ కుమార్, ఇమ్మానియేల్,జాషువా డానియల్, ఎలీషా, అబ్రహం,సుజ్ఞాన రావు తదితర క్రైస్తవ సంఘాలు,సంఘ కాపరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## యనమలను మర్యాదపూర్వంగా కలిసిన మాజీ మంత్రి చిన్న రాజప్ప......

**సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన ప్రభుత్వ విప్ దివ్య....**



**కోటనందూరు:** కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం టిడిపి సీనియర్ నేత పాలిటి బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు ను మాజీ హెూంమంత్రి నిమ్మకాయల చిన్న రాజప్ప బేటి అయ్యారు. తేటగుంట క్యాంప్ కార్యాలయం యనమలను మర్యాదపూర్వంగా రాజప్ప కలిసారు.సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందుచేత: తొండంగి మండలం శృంగ వృక్షం గ్రామానికి చెందిన గుత్తుల వెంకట సుబ్బారావు ఆరోగ్య అవసరాలకు ప్రభుత్వ విప్ యనమల దివ్య అతనికి సీఎం రిలీఫ్ ఫండ్ కింద ఆర్థిక సాయం మంజూరు చేయించారు. ఇందుకు సంబంధించిన 35500( 35 వేల 500 రూపాయలు) రూపాయలు చెక్కును వెంకట సుబ్బారావు కు ఎమ్మెల్యే దివ్య అందజేశారు.

# ఫస్ట్ ఓవర్ 33, సెకండ్ ఓవర్ 40, థర్డ్ ఓవర్ 27 పరుగులు

ప్రస్తుత టీ20 జమానాలో ఏదయినా సాధ్యమే... క్రికెట్ చాలా ఫాస్ట్ అయిపోయింది. కేవలం 15-20 బంతుల్లో హాఫ్ సెంచరీ... 30-40 బంతుల్లో సెంచరీలు నమోదవుతున్నాయి. ఇండియన్ ప్రీమియర్ లీగ్ లో అయితే ధనాధన్ బ్యాటింగ్ తో పరుగులు వరద పారించే ఆటగాళ్లు వెలుగులోకి వస్తున్నారు... ఇప్పటికే కొందరు అతి తక్కువ బంతుల్లో సెంచరీ మోత మోగించారు. కేవలం 20 ఓవర్లలో ఓ జట్టు 300 పరుగులు చేయగలదన్న నమ్మకం వచ్చిందంటే ఐపిఎల్ లో హిట్టింగ్ ఏ స్థాయిలో జరుగుతుందో అర్థం చేసుకోవచ్చు. అయితే టీ20 లే కాదు క్రికెట్ ఫార్మాట్ ఎంత మారినా ఓ రికార్డును మాత్రం అస్సలు బద్దలుగొట్టే అవకాశం లేదు. ఎంత గొప్ప హిట్టర్ అయినా కేవలం 3 ఓవర్లలోనే సెంచరీ చేయడం అసాధ్యం. ఈ ఫీట్ ను మన స్వాతంత్ర్యానికి ముందే అంటే 1931 లో సాధించాడో క్రికెటర్. ఇంతటి అద్భుత ఆటగాడు ఎవరు? మూడు ఓవర్లలోనే సెంచరీ అంటే ఆ విధ్వంసం ఎలా సాగింది? ఇక్కడ తెలుసుకుందాం. క్రికెట్ చరిత్రలో ఎప్పటికీ గుర్తుండిపోయే పేరు సర్ బ్రాడ్ మాన్. ఈ ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ అంతర్జాతీయ క్రికెట్ లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. అతడు ఈ తరానికి తెలియకపోవచ్చు... ముందుతరం క్రికెట్ అభిమానుల్లో ఈ పేరు తెలియవారు ఉండరు. సచిన్ టెండూల్కర్, గంగూలీ లాంటి దిగ్గజాలు సైతం బ్రాడ్ మాన్ ఆటను చూస్తూ పెరిగినవాళ్లే. ఈ క్రికెట్ దిగ్గజం



పేరిట అనేక ప్రపంచ రికార్డులు ఉన్నాయి. ఈ ధనాధన్ క్రికెట్ వచ్చాక కొన్ని రికార్డులు బద్దలయ్యాయి... కానీ 1931 లో అతడు ఆడిన గొప్ప ఇన్నింగ్స్ ను ఇప్పుడే కాదు ఎప్పటికీ ఎవరు బద్దలుగొట్టలేరు. ఆ టెస్ట్ క్రికెట్ జమానాలోనే టీ20 నే తలదన్నేలా ఆడాడు బ్రాడ్ మాన్. కేవలం 3 ఓవర్లలోనే సెంచరీ కొట్టడమంటే మామూలు విషయమా. 1931 లో ఆస్ట్రేలియా దేశవాళి క్రికెట్ లో ఆకాశమే హద్దుగా చెలరేగిపోయారు బ్రాడ్ మాన్. లిత్ గో పాటరీ జరిగిన మ్యాచ్ లో బ్లాక్‌హీత్ తరపున బరిలోకి దిగిన బ్రాడ్ మాన్ సెంచరీతో చెలరేగాడు. ఇప్పట్లా కాకుండా ఆ కాలంలో ఓవర్ కు 8 బంతులు వేయాల్సి ఉండేది. ఇలా 3 ఓవర్లలో అంటే 24 బంతుల్లోనే సెంచరీ బాది సరికొత్త రికార్డు నెలకొల్పాడు బ్రాడ్ మాన్. మాల్థాయిడ్ పిచ్ ఈ అద్భుత ఆటకు వేదికయ్యింది. క్రీజులోకి అడుగు పెడుతూనూ జూలు విదిల్చాడు బ్రాడ్ మాన్. బ్లాక్ వేసిన మొదటి ఓవర్లో 33 పరుగులు (6,6,4,2,4,4,6,1) పరుగులు రాబట్టాడు బ్రాడ్ మాన్. ఆ తర్వాత ఓవర్లో మరింత రెచ్చిపోయాడు... బేకర్ వేసిన ఈ ఓవర్లో ఏకంగా 40 పరగులు (6,4,4,6,6,4,6,4) రాబట్టాడు. మళ్ళీ బ్లాక్ బౌలింగ్ వేయగా ఇందులో 27 పరుగులు (1,6,6,1,1,4,4,6) పరుగులు చేసారు. ఇందులో రెండు సింగిల్స్ మరో బ్యాట్ మెన్ చేసినవి. ఇలా కేవలం మూడు ఓవర్లలోనే సెంచరీ బాది అరుదైన రికార్డు సాధించాడు బ్రాడ్ మాన్. ఈ మ్యాచ్ లో ఏకంగా 14 సిక్సర్లు, 29 ఫోర్లలో 256 పరుగులు చేసాడు బ్రాడ్ మాన్. ఇది అంతర్జాతీయ మ్యాచ్ కాకపోయిన బ్రాడ్ మాన్ ఊచకోత కారణంగా బాగా ప్రాచుర్యం పొందించింది. ఇలాంటి అనేక అద్భుత ఇన్నింగ్స్ బ్రాడ్ మాన్ ఖాతాలో ఉన్నాయి... కానీ ఇదిమాత్రం చాలా ప్రత్యేకం. ఇప్పటికీ ఈ ఇన్నింగ్స్ గురించి క్రికెట్ అభిమానులు మాట్లాడు కుంటున్నారంటే ఎంత స్పెషలో అర్థం చేసుకోవచ్చు.

ఇండియన్ ప్రీమియర్ లీగ్ అతి తక్కువ బంతుల్లోనే సెంచరీ రికార్డు విండీస్ విధ్వంసకర ప్లేయర్ క్రిస్ గేల్ పేరిట ఉంది. ఇతడు కేవలం 30 బంతుల్లోనే సెంచరీ కొట్టాడు. ఇది ఐపీఎల్ హిస్టరీలో ఫాస్టెస్ట్ సెంచరీ. గేల్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరపున ఆడుతున్న సమయంలో ఏప్రిల్ 23, 2013లో పూణే వారియర్స్ జరిగిన మ్యాచ్ లో ఈ ఫీట్ సాధించాడు.

# కోహ్లీ లో లేకపోతే ఏం చెప్పిందో తెలుసా

విరాట్ కోహ్లీ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరపున ఆడకపోతే, అది ఖచ్చితంగా ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) తో పాటు అతని కెరీర్ స్వరూపాన్ని కొన్ని విధాలుగా మార్చి ఉండేది. ఇక్కడ కొన్ని విషయాలు ఇలా ఉన్నాయంటూ చాట్ జీపీటీ తన సమాధానం ఇవ్వడం ప్రారంభించింది.ప్రస్తుతం ఐపీఎల్ లో ఫ్యాన్ బేస్ అధికంగా ఉన్న టీమ్ ఆర్సీబీ. కోహ్లీ ఆ టీమ్ లో లేకపోతే %=జదీ% గుర్తింపులో చాలా భిన్నంగా ఉండేది. కోహ్లీ చాలా కాలంగా ఫ్రాంచైజీకి ప్రధాన ముఖంగా ఉన్నాడు. అతని ఉనికి జట్టు ప్రజాదరణను కొనసాగించడంలో సహాయప డింది. కోహ్లీ లేకుండా లేకుండా రాయల్ ఛాలెం జర్స్ బెంగళూరు జట్టుకు బలమైన బ్రాండ్ ఉనికి దక్కివుండకపోవచ్చు. స్పాన్సర్లను ఆకర్షించడం కష్టం అయ్యేది.కోహ్లీ నాయకత్వంతో పాటు ప్లేయర్ గా అతని శైలీ జట్టుకు చాలా లాభం చేకూర్చింది. ముఖ్యంగా కెప్టెన్‌గా, వ్యూహాలు, ఆట శైలిని రూపొందించాయి. అతను వేరే జట్టులో



భాగమైతే, వారికి వేరే నాయకుడు ఉండేవాడు, జట్టు మ్యాచ్‌లను ఎలా సంప్రదించిందో, ఆటగాళ్ల డైనమిక్స్, వ్యూహాత్మక నిం ర్ణయాలను కూడా మార్చేవాడు.కోహ్లీ కెరీర్ వేర్వేరు మైలురాళ్ళు, వృద్ధిని చూసి ఉండవచ్చు.అతను అగ్రశ్రేణి బ్యాట్స్‌మెన్‌గా మెరుగుపడిన ప్రదేశం, జట్టుతో స్థిరమైన ఎక్స్‌పోజర్ లేకుండా, అతని ఆట భిన్నంగా అభివృద్ధి చెంది ఉండవచ్చు. అదనంగా, అనుబంధం అతనికి ప్రపంచవ్యాప్తంగా భారీ అభి మానులను సంపాదించడంలో సహా యపడింది, అతను వేరే ఫ్రాంచైజీలో ఉంటే అంతగా ఉండే ఛాన్స్ లేకపోవచ్చు. టైటిల్‌ను గెలవకపోయినా, వారు చాలాసార్లు ఫైనల్స్‌కు చేరుకుంది. పరుగులలో కోహ్లీ సహకారం కీలకం. కోహ్లీ లేని ఇప్పటి స్థాయికి చేరుకునే అవకాశాలు చాలా తక్కువగా ఉండవచ్చు. అలాగే, కోహ్లీ స్థానంలో మరింత మంది స్టార్ ప్లేయర్లు వచ్చి వుండవచ్చు. పట్ల కోహ్లీ తీవ్రమైన అభిరుచి జట్టు చుట్టూ ఒక ప్రత్యేకమైన అభిమానుల సంస్కృతిని సృష్టించింది. అతని అభిమానులు నమ్మకంగా, ఒకే గొంతుకతో జట్టు ఓడిపోయినా అండగా ఉన్నారు. కోహ్లీ కనెక్షన్ విడదీయరానిది. కోహ్లీ లేకుండా, లాంటి బలమైన అభిమానులను అభివృద్ధి చేయడానికి కష్టపడి ఉండవచ్చు.


# భూకంపం వస్తే ఏం చేయాలి చాట్ జీపీటీ



భూమి కంపించందంటే పెద్ద పెద్ద భవనాలే నేలమట్టం అయిపోతాయి. ఇక అందులో ఉండే వారు ప్రాణాలతో బయట పడటం చాలా కష్టం. అయితే చాలా మంది ప్రాణ భయంతో పరుగులు పెట్టేస్తారు. ఆ సమయంలో శిథిలాలు మీద పడి ప్రాణాలు కోల్పోతుంటారు. అయితే భయపడకుండా తెలివితేటలతో ప్రవర్తిస్తే భూకంప తీవ్రత నుంచి బయట పడవచ్చని చాట్ జీపీటీ చెబుతోంది. దానికి ఏం చేయాలో సూచనలు కూడా ఇచ్చింది. అవేంటంటే.. భూకంపం వచ్చినప్పుడు ఇంట్లోనే ఉంటే వెంటనే చేతులు, మోకాళ్లపై నేలపైకి వంగండి.బలమైన టేబుల్ లేదా డెస్క్ కింద మీ తల, మెడను ఉంచి రక్షణ పొందండి. లేదా చేతులతో కవర్ చేసుకోండి. భూమి కంపించడం ఆగే వరకు అలాగే ఉండండి. కిటికీలు, అద్దాలు, పడిపోయే ఫర్నీచర్‌కు దూరంగా ఉండండి. బయటకు పరిగెత్తకండి. వస్తువులు మీ మీద పడే ప్రమాదం ఉంటుంది. భవనాలు, స్తంభాలు, చెట్లు, విద్యుత్తు తీగలకు దూరంగా ఖాళీ ప్రదేశానికి వెళ్లండి.నేలపై వంగి, తల, మెడను రక్షించుకోండి.ఒకవేళ మీరు వెహికల్ నడుపుతుంటే సేఫ్ ప్లేస్ లో కారు లేదా బైక్ పార్క్ చేయండి. వంతెనలు, ఫ్లైఓవర్లు, సొరంగాలకు దూరంగా పార్క్ చేయండి. కంపనం ఆగేవరకు వాహనంలోనే ఉండండి.మీకు ఎక్కడైనా గాయాలు అయ్యాయేమో చెక్ చేసుకోండి.మీతో ఉన్న వారికి కూడా ఏమైనా గాయాలు అయ్యాయేమో చెక్ చేయండి. మీరు దెబ్బతిన్న భవనంలో ఉంటే జాగ్రత్తగా బయటకు వెళ్లండి. లిఫ్ట్‌లను వాడకండి.గ్యాస్ లేదా విద్యుత్ లీకేజీ ఉంటే వెంటనే ఆపండి.రేడియో, మొబైల్ లేదా ఇంటర్నెట్ ద్వారా అత్యవసర ప్రకటనలు వినండి.అత్యవసరమైతేనే ఫోన్ వాడండి.ఎందుకంటే ఛార్జింగ్ ఇష్యూ ఉంటుంది. అత్యవసర కాల్స్ మాట్లాడండి. మీరున్న ప్రదేశాన్ని ఖాళీ చేయమని అధికారులు అంటే చేయడానికి సిద్ధంగా ఉండండి.అవసరమైన వస్తువులు అంటే.. నీరు, ఆహారం, టార్చ్‌లైట్, మందులు, డాక్యుమెంట్లు, డబ్బు, పవర్ బ్యాంక్ ఇలాంటివి దగ్గర పెట్టుకోండి. అధికారిక సమాచారాన్ని మాత్రమే నమ్మండి. పొరుగువారికి, ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు, వికలాంగులకు సహాయం చేయండి.

# టీమిండియా మాజీ కేప్టెన్ అజరుద్దీన్ పేరు తొలగింపు

హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ మరో వివాదానికి కేంద్రబిందువు అయింది. ఉప్పల్ రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియంలో ఓ పెవిలియన్ స్టాండ్‌కు పెట్టిన భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్, హైదరాబాద్‌కే చెందిన మహ్మద్ అజరుద్దీన్ పేరును తొలగించాలంటూ ఆదేశాలు జారీ చేసింది. ఇది కాస్తా వివాదాన్ని రేపుతోంది.హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఎథిక్స్ ఆఫీసర్, అంబుడ్స్‌మన్ జస్టిస్ వీ ఈశ్వరయ్య ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. ఉప్పల్ స్టేడియం నార్త్ పెవిలియన్ స్టాండ్‌కు మహ్మద్ అజారుద్దీన్ పేరు కొనసాగుతూ వస్తోన్న విషయం తెలిసిందే. టీమిండియా ప్లేయర్‌గా, కెప్టెన్‌గా క్రికెట్‌కు అజరుద్దీన్ అందించిన సేవలకు గుర్తింపుగా 2019లో నార్త్ పెవిలియన్ స్టాండ్‌కు ఆయన పేరు పెట్టారు.సౌత్ పెవిలియన్ స్టాండ్‌కు హైదరాబాద్‌కే చెందిన మరో మాజీ క్రికెటర్ వీవీఎస్ లక్ష్మణ్ పేరును పెట్టారు. 2019 డిసెంబర్‌లో భారత్- వెస్టిండీస్ టీ20 సిరీస్ ఆరంభానికి ముందు ఈ రెండు స్టాండ్లను ఆవిష్కరించారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అపెక్స్ కౌన్సిల్ అప్పట్లో ఈ నిర్ణయాన్ని తీసుకుంది.ఈ అపెక్స్ కౌన్సిల్



సమావేశానికి హెచ్‌సీఏ అధ్యక్షుడి హోదాలో అజరుద్దీన్ హాజరయ్యారని, నార్త్ పెవిలియన్ స్టాండ్‌కు తన పేరును పెట్టాలంటూ ఒత్తిడి తీసుకొచ్చారనే ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ మేరకు లార్డ్స్ క్రికెట్ క్లబ్ కోశాధికారి సోమ్నా మిశ్రా హెచ్‌సీఏ అంబుడ్స్‌మెన్‌కు ఫిర్యాదు చేశారు.నార్త్ పెవిలియన్ స్టాండ్‌కు అజరుద్దీన్ పేరు పెడుతూ అపెక్స్ కమిటీ తీసుకున్న నిర్ణయం 2018 నాటి హెచ్‌సీఏ రూల్ 38కు వ్యతిరేకమని సోమ్నా మిశ్రా వాదించారు. ఈ రూల్ ప్రకారం- ఆఫీస్ బేరర్లు తమకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకోకూడదని తెలిపారు. అదే సమయంలో- సర్వసభ్య సమావేశం ఆమోదంతో సౌత్ పెవిలియన్ స్టాండ్‌కు వీవీఎస్ లక్ష్మణ్ పేరు పెట్టడం వల్ల ఇబ్బందులు తలెత్తలేదు.స్టేడియంలో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అంటూ కనిపించే నేమ్ బోర్డుపై అదనంగా ఎలాంటి పేర్లను కూడా పెట్టకూడదనే నిబంధన సైతం రూల్ బుక్‌లో ఉందని చెబుతున్నారు. అలాంటి నేమ్ బోర్డు ఏదైనా పెట్టాల్సి వస్తే హెచ్‌సీఏ సర్వ సభ్య సమావేశంలో ఓ తీర్మానాన్ని ఆమోదించాల్సి ఉంటుందని, అలాంటిదేదీ జరగలేదని సోమ్నా మిశ్రా తన పిటీషన్‌లో పేర్కొన్నారు.అంబుడ్స్‌మన్ విచారణకు అజరుద్దీన్ కూడా హాజరయ్యారు. తన వాదనలను వినిపించారు. తన పేరు విషయంలో హెచ్‌సీఏ అధ్యక్షుడిగా అపెక్స్ కౌన్సిల్‌పై తాను ఎలాంటి ఒత్తిడినీ తీసుకుని రాలేదని అన్నారు. ఆ నిర్ణయం ఏకగ్రీవమని తెలిపారు. ఆ తరువాత జరిగిన సర్వసభ్యస మావే శాల్లోనూ ఎలాంటి అభ్యంతరాలు వ్యక్తం కాలేదని వివరణ ఇచ్చా రు. పేరు పెట్టడం వల్ల వ్యక్తిగత చెప్పారు.

# ఐపీఎల్ లో సగం పూర్తి ప్లే ఆఫ్ కు వెళ్లే జట్లు ఏవి




ఢిల్లీ క్యాపిటల్స్ ఆడిన ఆరు మ్యాచ్‌ల్లో ఐదింట విజయం సాధించి పట్టికలో తిరుగులేని ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తోంది. పంజాబ్ కింగ్స్ కూడా ఏడు మ్యాచ్‌ల్లో ఐదు విజయాలతో వారిని బలంగా అనుసరిస్తోంది. ఈ రెండు జట్లు ప్లేఆఫ్ బెర్త్‌లను దాదాపు ఖాయం చేసుకున్నట్లే కనిపిస్తున్నాయి.అసలు కథ ఇక్కడే మొదలవుతుంది! మిగిలిన రెండు ప్లేఆఫ్ స్థానాల కోసం ఏకంగా ఏడు జట్లు పోటీ పడుతున్నాయి. గుజరాత్ టైటాన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, లక్నో సూపర్ జెయింట్స్ – ఈ మూడు జట్లు ఏడు మ్యాచ్‌ల్లో నాలుగింట గెలిచి 8 పాయింట్లతో సమంగా నిలిచాయి. వీరి తర్వాత కోల్‌కతా నైట్ రైడర్స్, ముంబై ఇండియన్స్ కూడా ఏడు మ్యాచ్‌ల్లో మూడు విజయాలతో 6 పాయింట్లతో రేసులో ఉన్నాయి.అయితే రాజస్థాన్ రాయల్స్, చెన్నై సూపర్ కింగ్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ మాత్రం ఏడు మ్యాచ్‌ల్లో కేవలం రెండే విజయాలతో పట్టికలో దిగువన నిలిచాయి. ప్లేఆఫ్‌కు చేరుకోవాలంటే ఈ జట్లు అద్భుతాలు చేయాల్సిందే! ప్రస్తుత సమీకరణాల ప్రకారం చూస్తే.. ఢిల్లీ, పంజాబ్ కాస్త సురక్షితమైన స్థానంలో ఉన్నప్పటికీ, గుజరాత్, బెంగళూరు, లక్నో, కోల్‌కతా, ముంబై మధ్య తప్పదు.

# ఐపీఎల్ లో ఆర్సీబీకి మళ్లీ షాక్..



ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2025లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు-పంజాబ్ కింగ్స్ మ్యాచ్‌లో వర్షం విలన్‌గా మారింది. చాలా సేపు వర్షం పడటంలో మ్యాచ్ జరగ దేమో అనే సందేహాలు వచ్చాయి. అయితే, ఇరు జట్ల అభిమానుల ప్రార్థనలు ఫలించాయి. ఈ మ్యాచ్ 14-14 ఓవర్ల మ్యాచ్ గా జరిగింది. టాస్ గెలిచిన పంజాబ్ టీమ్ బౌలింగ్ ఎంచుకుంది. మొదట బ్యాటింగ్ కు దిగింది ఆర్సీబీ. అయి తే, పంజాబ్ కింగ్ అర్షదీప్ సింగ్ ఆకలితో ఉన్న సింహంలా ఆర్సీబీపై విరుచుకుపడ్డాడు. అలాగే, చాహల్, బ్రార్, జాన్సెన్ రాణించడంతో ఆర్సీబీ వరుసగా వికెట్లు సమర్పించుకుని 95/9 పరుగులు మాత్రమే చేసింది. ఆర్సీబీ ఇన్నింగ్స్ లో టిమ్ డేవిడ్ 50 పరుగుల సునామీ ఇన్నింగ్స్ ను ఆడాడు.ఈజీ టార్గెట్ తో సెకండ్ బ్యాటింగ్ కు దిగిన పంజాబ్ టీమ్ కు మంచి ఆరంభం లభించింది. నేహల్ వధేరా 33 పరుగుల అజేయ ఇన్నింగ్ తో 12.1 ఓవర్లలోనే పంజాబ్ కింగ్స్ 5 వికెట్లు కోల్పోయి 98 పరుగులతో విజయాన్ని అందుకుంది.అర్షదీప్ సింగ్ 2019 సంవత్సరంలో తొలిసారి పంజాబ్ కింగ్స్ తరపున అరంగేట్రం చేశాడు. పంజాబ్ తరపున ఆడుతూ కేవలం 6 సంవత్సరాలలోనే అతను చరిత్ర సృష్టించాడు.


## అద్భుతమైన ఫీచర్లతో హెూండా డియో 125 లేటెస్ట్ మోడల్



హెూండా కంపెనీ తన ఫేమస్ స్కూటర్ డియో 125 2025 వెర్షన్‌ను విడుదల చేసింది. ఈ కొత్త మోడల్ తాజా ప్రమా ణాలకు అనుగు ణంగా ఉండే ఇంజిన్‌తో తయా రైంది. ఇందులో అధునాతన ఫీచర్లు, వినియో గదారులకు నచ్చే ఆకర్షణీయమైన ఫీచర్లు ఉన్నాయి. ఇది యువతకు తప్పకుండా నచ్చుతుంది. డియో 125 ను హెూండా కంపెనీ స్మార్ట్ అనే రెండు స్టైలిష్ వేరియంట్లలో ప్రవేశపెట్టింది. వేరియంట్ ఎక్స్ షోరూమ్ ధర రూ.96,749గా ఉంది. అదే సమయంలో ప్రీమియం స్మార్ట్ ఎక్స్ షోరూమ్ ధర రూ.1,02,144 గా ఉంది.ఈ కొత్త వెర్షన్లు, రోజువారీ ప్రయాణాలలో బాగా ఉపయోగపడతాయి. వాటి పనితీరు, సాంకేతికత నడిపేవారికి చాలా సౌకర్యవంతంగా ఉంటాయి. ఈ స్కూటర్ల స్టైలిష్ డిజైన్స్ లేడీస్, జంట్స్ కి కూడా బాగా నచ్చుతాయి. అప్డేట్ అయిన డియో 125 స్కూటర్ లో 4.2 అంగుళాల డిస్ప్లే ఉంది. ఇది మైలేజ్ రీడౌట్, ట్రిప్ మీటర్, పర్యావరణ సూచిక, రేంజ్ డేటా వంటి రియల్ టైమ్ సమాచారాన్ని అందించే ఫీచర్స్ ఉన్నాయి. ఇందులో టర్న్ బై టర్న్ నావిగేషన్ కూడా ఉంది. స్కూటర్ నడిపే వారికి ఈ ఫీచర్ చాలా బాగా నచ్చుతుంది.హెూండా రోడ్‌సింక్ యాప్ ద్వారా మీరు మీ స్మార్ట్‌ఫోన్‌ను కూడా కనెక్ట్ చేసుకోవచ్చు. దీని ద్వారా కాల్, ఎస్ఎంఎస్ నోటిఫికేషన్స్ కూడా పొందవచ్చు. ఈ స్కూటర్లో స్మార్ట్ కీ సిస్టమ్, టైప్ సి ఛార్జింగ్ పోర్ట్‌లు కూడా ఉన్నాయి.

125 ఐదు అద్భుతమైన రంగుల్లో లభిస్తుంది. అవి మ్యాట్ మార్వెల్ బ్లూ మెటాలిక్, పెర్ల్ డీప్ గ్రౌండ్ గ్రే, పెర్ల్ స్పోర్ట్స్ యెల్లో, పెర్ల్ ఇగ్నియస్ బ్లాక్, ఇంపీరియల్ రెడ్. ఇవి రోజువారీ ప్రయాణానికి స్టైలిష్ లుక్‌ను జోడిస్తాయి.

# టెన్షన్ వద్దు.. లావాదేవీలపై లేదు




రూ.2,000 కంటే ఎక్కువ లావాదేవీలపై విధించడంపై చాలా చర్చ జరుగుతోంది. ఈ వార్త వినియోగదారుల దృష్టిని ఆకర్షిం చింది, సామాజిక మాధ్యమాల్లో ఊహా గానాలు చెలరేగాయి. డిజిటల్ చెల్లింపులపై వసూలు చేయడంపై ప్రభుత్వం స్పష్టత నిచ్చింది. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు డబ్బు చెల్లించడానికి, డబ్బు అందు కోవడానికి సహాయపడుతోంది."రూ.2,000 కంటే ఎక్కువ విధించాలని ప్రభుత్వం భావిస్తోందన్న వార్తలు అవాస్తవం. ప్రస్తుతం అలాంటి ప్రతిపాదన ఏదీ లేదు. కొన్ని సాధనాల ద్వారా వ్యాపారి తగ్గింపు రేటు వంటి ఛార్జీలకు వర్తిస్తుంది. జనవరి 2020 నుండి, డిసెంబర్ 30, 2019 నాటి గెజిట్ నోటిఫికేషన్ ద్వారా వ్యక్తి నుండి వ్యాపారి తొలగించింది. ప్రస్తుతం లావాదేవీలకు వసూలు చేయనందున, ఈ లావాదేవీలకు వర్తించదు" అని పోస్ట్‌లో పేర్కొంది.ప్రభుత్వం డిజిటల్ లావాదేవీలను, ముఖ్యంగా తక్కువ విలువైన లావాదేవీలను ప్రోత్సహిస్తోంది. దీనికోసం 2021-22 ఆర్థిక సంవత్సరం నుండి ప్రోత్సాహక పథకం అమలులో ఉంది:నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా డేటా ప్రకారం, ద్వారా లావాదేవీలు మార్చిలో రూ.24.77 లక్షల కోట్లకు చేరుకున్నాయి.

# రూ.6.83 లక్షల కోట్లు



**ముంబై:** భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) వద్ద ఎంత బంగారం ఉందో తెలుసా..? ఈ ఫిబ్రవరి నాటికి ఆర్‌బీఐ 879 టన్నులు పోగేసింది. ఆర్‌బీఐ తాజా డేటా ప్రకారం.. ఈ నిల్వల ప్రస్తుత విలువ 7,999 కోట్ల డాలర్లు. అంటే, మన కరెన్సీలో దాదాపు రూ.6.83 లక్షల కోట్లు. అంతర్జాతీయ ఆర్థిక అనిశ్చితులు, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల నేపథ్యంలో విదేశీ మారక (ఫారెక్స్) నిల్వలను వివిధీకరించడంతో పాటు మారకం రేటు హెచ్చుతగ్గుల కారణంగా నిల్వల విలువ తగ్గకుండా ఉండేందుకు ఆర్‌బీఐ గడిచిన కొన్నేళ్లుగా పసిడి నిల్వలను వేగంగా పెంచుకుంటూ వస్తోంది. గత ఏడాది చివరి నాటికి మన ఫారెక్స్ నిల్వల్లో బంగారం వాటా 11.4 శాతానికి పెరిగింది. 2019లో ఇది కేవలం 6.7 శాతంగా ఉంది.2024లో 72.6 టన్నులు కొనుగోలుప్రపంచ స్వర్ణ మండలి (డబ్ల్యూజీసీ) డేటా ప్రకారం.. గత సంవత్సరంలో ఆర్‌బీఐ 72.6 టన్నుల బంగారం కొనుగోలు చేసింది. తద్వారా వీటి నిల్వలను మరో 9 శాతం పెంచుకుంది. ప్రపంచ దేశాల సెంట్రల్ బ్యాంక్‌లు 2024లో మొత్తం 1,045 టన్నుల బంగారాన్ని పోగేయగా.. అందులో ఆర్‌బీఐదే రెండో అత్యధిక కొనుగోలు. గత ఏడాదిలోని 12 నెలల్లో 11 నెలలు ఆర్‌బీఐ ఈ నిల్వలను పెంచుకుంటూ వచ్చింది.2023లో పోగేసిన 16 టన్నులతో పోలిస్తే, 2024లో ఆర్‌బీఐ నాలుగు రెట్లకు పైగా బంగారం కొనుగోలు చేసింది.ఇంతక్రితం 2021లోనూ ఇదే స్థాయిలో కొనుగోళ్లు జరిపింది.

ఆ ఏడాది నిల్వలను 77.5 టన్నుల మేర పెంచింది.ఈ ఏడాదిలోనూ మొదటి రెండు నెలల్లో (జనవరి, ఫిబ్రవరి) 2.8 టన్నులు కొనుగోలు చేసింది.ఆర్‌బీఐ సహా ప్రపంచ దేశాల సెంట్రల్ బ్యాంక్‌లన్నీ పసిడి నిల్వలను భారీగా పెంచుకుంటున్నాయి. గత మూడేళ్లుగా ఏటా 1,000 టన్నులకు పైగా కొనుగోళ్లు జరిపాయి.

# మళ్లీ ట్రూజెట్ విమాన సర్వీసులు




**హైదరాబాద్ :** హైదరాబాద్ కేంద్రంగా ఉన్న ప్రాంతీయ విమానయాన సంస్థ 'ట్రూజెట్' మళ్లీ తన విమాన సర్వీసులు ప్రారంభించేందుకు సిద్ధమవుతోంది. ఇందుకోసం తన నిరభ్యంతర పత్రాన్ని (ఎన్‌ఓసీ) పునరుద్ధరించాలని కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వ శాఖ (ఎంఓ సీఏ)కు ట్రూజెట్ దరఖాస్తు చేసినట్లు తెలిసింది. ఎంఓసీఏ ఇందుకు ఆమోదం తెలిపితే పౌర విమానయాన శాఖ డైరెక్టర్ జనరల్ (డీజీసీఏ) నుంచి కంపెనీ తన పాత ఎయిర్ ఆపరేషన్స్ పర్మిట్ (ఏఓపీ)ను పునరుద్ధరించుకోవాల్సి ఉంటుంది. వీటికి తోడు కంపెనీ బోర్డులోని సభ్యుల నియామకాలకూ కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ అనుమతి అవసరం. ఈ అనుమతులన్నీ పూర్తి చేసి ఈ ఏడాది ఆగస్టు లేదా సెప్టెంబరు మధ్య కాలంలో హైదరాబాద్ నుంచి మళ్లీ కొద్దిపాటి ఏటీఆర్ టర్బో విమానాలతో ప్రాంతీయ విమాన సర్వీసులు ప్రారంభించాలని ట్రూజెట్ భావిస్తోంది.,రూ.100 కోట్ల పెట్టుబడి: విమాన సర్వీసుల సమాచారం.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# 300కోట్ల సినిమాతో దుమ్ములేపి ఇప్పుడు ఇంటర్నెట్‌ని షేక్ చేస్తున్న హీరోయిన్



తెలుగు అమ్మాయి అయిన ఐశ్వర్యా రాజేష్ కోలీవుడ్‌లో సెటిల్ అయ్యింది. అక్కడే హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది. హీరోయిన్‌గా నిలబడింది. స్టార్ ఇమేజ్‌ని సొంతం చేసుకుంది. ఆ తర్వాత తెలుగులోకి వచ్చింది. ఇక్కడ బాగానే సినిమాలు చేసింది. నాలుగైదు చిత్రాల్లో హీరోయిన్‌గా నటించింది. కొన్ని కీలకపాత్రలు పోషించింది. ఇద్దరు ముగ్గురు పిల్లలకు తల్లిగానూ చేసింది. నటనకు ప్రయారిటీ ఇస్తూ సినిమాలు చేసుకుంటూ వెళ్తుంది. ఐశ్వర్యా రాజేష్ ఇటీవల సంక్రాంతికి సంక్రాంతికి వస్తున్నాం చిత్రంలో మెప్పించిన విషయం తెలిసిందే. ఇందులో వెంకటేష్‌కి జోడీగా భాగ్యం పాత్రలో నటించింది. తనదైన కామెడీతో నవ్వులు పూయించింది. ఈ చిత్రం మూడు వందల కోట్లకుపైగా కలెక్షన్లని సాధించింది. దీంతో ఐశ్వర్య 300కోట్ల మూవీలో భాగమైందని చెప్పొచ్చు. ఇంతటి భారీ కలెక్షన్లని సాధించిన తన తొలి మూవీ ఇదే కావడం విశేషం. సక్సెస్ జోరులో ఉన్న ఐశ్వర్య అభిమానులకు ట్రీట్ ఇస్తుంది. ఆమె గ్లామర్ ట్రీట్‌తో ఆకట్టుకుంటుంది. తాజాగా ఆమె సోషల్ మీడియాలో పంచుకున్న ఫోటోలు వైరల్ అవుతున్నాయి. నెటిజన్లని కట్టిపడేస్తున్నాయి. ఫ్యాన్స్ కి విజువల్ ట్రీట్ అని, వీకెండ్ ట్రీట్ అని చెప్పడంలో అతిశయోక్తి లేదు. వయిలెట్ కలర్ కోట్ లో ఐష్ లుక్స్ చూస్తే మతిపోవాల్సిందే. ఈ సందర్భంగా ఐశ్వర్యా రాజేష్ పోస్ట్ పెడుతూ, ఎప్పుడూ సంతోషంగా ఉండాలని, నిత్యం ప్రకాశించాలని, మీలా మీరు ఉండాలని పేర్కొంది. ఆమె పోస్ట్, ఆమె ఫోటోలు నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి. నెటిజన్లని కనువిందు చేస్తున్నాయి. ఐశ్వర్య రాజేష్ ప్రస్తుతం మూడు తమిళ చిత్రాలు, ఒక కన్నడ చిత్రంలో నటిస్తుంది.

# సినిమాని ఖూనీ చేసి పైశాచిక ఆనందం పొందుతున్నారు.. నెగటివ్ ప్రచారంపై విజయశాంతి మాస్ వార్నింగ్



లేడీసూపర్ స్టార్ విజయశాంతి చాలా కాలం తర్వాత మళ్లీ సినిమాలు చేస్తున్న విషయం తెలిసిందే. ఆ మధ్య సరిలేరు నీకెవ్వరు చిత్రంలో నటించిన ఆమె ఇప్పుడు అర్జున్ సన్నాఫ్ వైజయంతి మూవీలో నటించింది. కళ్యాణ్ రామ్ హీరోగా తెరకెక్కిన చిత్రమిది. శుక్రవారం విడుదలైన ఈ మూవీకి మిశ్రమ స్పందన లభిస్తుంది. అయితే ఆడియెన్స్ నుంచి పాజిటివ్ టాక్ వస్తుందని టీమ్ శనివారం సక్సెస్ మీట్‌ని ఏర్పాటు చేసింది. ఇందులో విజయశాంతి నెగటివ్ ప్రచారం చేస్తున్న వారికి మాస్ వార్నింగ్ ఇచ్చింది.

సినిమాని ఖూనీ చేయాలని కొంత మంది దుష్ట శక్తులు పని చేస్తున్నాయి..కొంత మంది సినిమాని డిస్టర్బ్ చేయడానికే ఉంటారు. అది వాళ్ల సంస్కారం, దానికి మనం ఏం చేయడానికి లేదు. అది వాళ్ల సాడిజం అంటారో, ఇంకేమంటారో నాకు తెలియడం లేదు. సినిమాని ఖూనీ చేయాలని కొంత మంది దుష్ట శక్తులు ప్రయత్నిస్తు న్నారు.వాళ్లందరికి వార్నింగ్ ఇస్తున్నా. దయజేసి ఇలాంటివి ఆపండి. ఇది మంచి పద్ధతి కాదు, ఏ రూపంలోనైనా మీరు వస్తున్నారు, డిస్టర్బ్ చేస్తున్నారు. థియేటర్‌కి వెళితే ఆడియెన్స్ అద్భుతంగా ఉందంటున్నారు, పాజిటివ్‌గా చెబుతున్నారు. వెళ్లి వాళ్లకి చెమ్మా గిరి చేసుకోండిః విజయశాంతివారిలాగే మీరు కూడా మనస్ఫూర్తిగా ధీవించడం నేర్చుకోండి. మీకు ఎవరైనా వెనకాల గెలుకుతూ, ఏదో ఎక్కిస్తూ మైండ్ వాష్ చేస్తుంటే వాళ్ల వద్దకు వెళ్లి చెమ్మా కొట్టుకోండి. కానీ సినిమాని నాశనం చేసేలా ఎలాంటిది రాయొద్దు. ఏ సినిమా అయినా కొన్ని కోట్లు ఖర్చు పెట్టి తీస్తారు, హీరోలు, హీరోయిన్లు, టెక్నీషియన్లు ఇలా టీమ్ అంతా ఎంతో కష్టపడి, ఖర్చు చేసి తీస్తారు.అలాంటి వాళ్లని, ఆ సినిమాని ఇబ్బంది పెట్టడమే అవుతుంది కదా, ఇలా అందరిని బాధ పెట్టడం సరైనది కాదు. వాంటెడ్‌గా కొన్ని చేస్తున్నారు, నేను కూడా చూస్తున్నాను. వింటున్నాను, ఇది మంచి పద్ధతి కాదు. ఏ సినిమా అయినా, ఏ హీరోమూవీ సినిమా అయినా ఇలా చేయడం సరికాదు. చిల్లర పనులు మానుకోండి.. ఇండస్ట్రీని బతకనివ్వండి..బాగున్న సినిమాని బాగాలేదని, బాగలేని మూవీని బాగుందని చెప్పడం, నెగటివ్ ప్రచారం చేయడం ఏంటిది? ఇలా చేస్తే కొన్ని జీవితాలు పోతాయి. మేమంటే ఎప్పుడో వచ్చాం, నలభై ఏళ్లుగా ఉన్నాం, ఎన్నో దాటేసి వచ్చాం. కానీ ఇప్పుడున్న జనరేషన్ ఎన్ని హోప్స్ పెట్టుకుంటారు. సినిమానే లైఫ్‌గా ఉన్నారు, వాళ్ల జీవితాలతో ఆడుకోకండి.అలాగే కోట్లు పెట్టి సినిమాని తీస్తున్న దర్శక, నిర్మాతలు, హీరోలు, హీరోయిన్ల జీవితాలను నాశనం చేయాలనుకుంటున్నారే మిమ్మల్ని మాత్రం క్షమించకూడదు. దయజేసి కంట్రోల్‌గా ఉండండి, ఇలాంటి చిల్లర పనులు మానుకోండి, సినిమా ఇండస్ట్రీని బతికించండి అని తెలిపింది విజయశాంతి.

అర్జున్ సన్నాఫ్ వైజయంతి సక్సెస్ మీట్‌లో తనదైన స్టయిల్లో రెచ్చిపోయింది. నెగటివ్ ప్రచారం చేసేవారికి అదిరిపోయే వార్నింగ్ ఇచ్చింది విజయశాంతి.

# బిగ్ బాస్ లవర్స్ కు బ్యాడ్ న్యూస్, ఈసారి సీజన్ లేనట్టే, కారణం ఏంటో తెలుసా




ఫ్యామిలీ ఆడియన్స్ కు బాగా దగ్గరైన రియాల్టీషో బిగ్ బాస్. హాలీవుడ్ లో బిగ్ బ్రదర్ గా స్టార్ట్ అయ్యి.. ఇండియాలో బిగ్ బాస్ గా కంటిన్యూ అవుతోన్న ఈ షో.. మన దేశంలో కూడా అన్ని భాషల్లో పాపులర్ అయ్యింది. బిగ్ బాస్ హిందీలో ఇప్పటికే 18 సీజన్లు కంప్లీట్ చేసుకోగా.. కన్నడాలో 11 సీజన్లు కంప్లీట్ చేసుకుంది.ఆతరువాత తెలుగు, తమిళ భాషల్లలో 8 సీజన్లు కంప్లీట్ అయ్యాయి. ప్రతీ భాషలో బిగ్ బాస్ సూపర్ హిట్ అయ్యింది. తెలుగులో కూడా కింగ్ నాగార్జున హోస్టింగ్ లో బిగ్ బాస్ తెలుగు రియాల్టీ షో సూపర్ సక్సెస్ సాధించింది. అయితే తాజా సమాచారం ప్రకారం బిగ్ బాస్ కు బ్రేక్స్ పడబోతున్నట్టు తెలుస్తోంది. అయితే ఆగిపోబోతున్నట్టు ప్రచారం జరుగుతున్నది తెలుగు బిగ్ బాస్ కాదు, హిందీ బిగ్ బాస్. హిందీ బిగ్ బాస్ ను అన్ని సీజన్లు సల్మాన్ ఖాన్ హోస్టింగ్ చేశారు. బిగ్ బాస్ కు వెళ్ళిన చాలామంది బాలీవుడ్ లో మంచి కెరీర్ ను కొనసాగిస్తున్నవారు ఉన్నారు.ఇంత సక్సెస్ అయిన బిగ్ బాస్ హిందీ ఎందుకు ప్రాబ్లమ్స్ లో పడిందంటే.ఈ షోకు సబంధించిన బినిజయ్ ఆసియా, ఎండేమోల్ సంస్థలతో కలర్స్ టీవీ కి గత రెండు నెలల నుండి విబేధాలు వచ్చినట్టు తెలుస్తోంది. దాంతో బిగ్ బాస్ షోతో పాటు ఈ సంస్థల నుండి ప్రసారమయ్యే 'ఖత్రోమ్ కి ఖిలాడీ' ప్రోగ్రామ్ కూడా రద్దు చేసే ఆలోచనలో ఉన్నారట టీమ్. అయితే ఈ విషయంలో అఫీషియల్ ఇన్ ఫర్మేషన్ లేదు, ఈ సంస్థల నుంచి అధికారిక ప్రకటన కూడా రాలేదు. అయితే ఇండస్ట్రీలో మరో కొత్త వాదన వినిపిస్తోంది. ఈ షోలు కంప్లీట్ గా రద్దు కావడంలేదు, ఇప్పుడు కాస్త బ్రేక్స్ పడ్డాయి అంతే.. ఈ షోల డేట్స్ వాయిదా పడుతున్నాయని కొంతమంది అంటున్నారు.మరి ఈ విషయంలో వినిపిస్తున్న వార్తల్లో ఎంత నిజముందో చూడాలి. బిగ్ బాస్ రియాలిటీ షో ని ఇండియా వైడ్ అన్ని భాషల్లో నిర్వహిస్తున్నది ఎండేమోల్ సంస్థనే.

# మే నెలాఖరులో నికితా రాయ్




ప్రముఖ బాలీవుడ్ నటి సోనాక్షి సిన్హా ఇప్పటికే పలు దక్షిణాది చిత్రాలలో నటించింది. అయితే తొలిసారి ఆమె తెలుగులో 'జటాధర' చిత్రంలో నటిస్తోంది. సుధీర్ బాబు హీరోగా ఈ పాన్ ఇండియా మూవీ తెరకెక్కుతోంది. 'జటాధర'లో వైవిధ్యభరితమైన పాత్రను చేస్తున్న సోనాక్షి సిన్హా మరో హిందీ చిత్రంలోనూ డిఫరెంట్ క్యారెక్టర్ చేస్తోంది. 'నికితా రాయ్' పేరుతో తెరకెక్కుతున్న ఈ సినిమాలో సోనాక్షితో పాటు పరేశ్ రావెల్ అర్జున్ రామ్ పాల్ సుహైల్ నయ్యర్ కీలక పాత్రలు చేస్తున్నారు. ఈ సినిమాను మే 30న విడుదల చేయబోతున్నట్టు మేకర్స్ తెలిపారు.ఎన్.వి.బి.ఎఫ్. సమర్పణలో నిర్మితమౌతున్న 'నికితా రాయ్' మూవీని సోనాక్షి సిన్హా సోదరుడు కుశ్ ఎస్. సిన్హా డైరెక్ట్ చేశాడు.

మెయిన్ స్ట్రీమ్ హిందీ సినిమాలు టచ్ చేయని అంశాలను 'నికిత రాయ్' మూవీలో చూపించబోతున్నామని, ఈ సస్పెన్స్ థ్రిల్లర్ తప్పకుండా ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని నిర్మాతలు నిక్కీ భగ్నాని, విక్కీ భగ్నాని చెబుతున్నారు. ఈ మూవీకి పవన్ కృపలాని రచన చేశారు.

# మోహన్ బాబు కాలర్ పట్టుకుని, గెట్ అవుట్ అన్న సీనియర్ హీరో ఎవరో తెలుసా



టాలీవుడ్ లో కాంట్రవర్సీ స్టార్ అంటే వెంటనే మోహన్ బాబు గుర్తుకు వస్తారు. మోహన్ బాబు మాత్రమే కాదు ఆయన ఫ్యామిలీకి కూడా వివాదాలు కొత్త కాదు. ట్రోలర్స్ ఎక్కువగా టార్గెట్ చేసేది కూడా మోహన్ బాబు అండ్ ఫ్యామిలీనే. ఈ కుటుంబంలో మంచు మనోజు తప్పించి మిగతా ముగ్గురు స్టార్స్ పై విపరీతమైన ట్రోల్స్ రావడం అందరికి తెలిసిందే. వారు ఏం మాట్లాడినా.. అందులో పాయింట్స్ తీసుకుని మీమ్స్ చేస్తుంటారు.మంచు ఫ్యామిలీ మీమ్స్ విషయంలో కేసులు కూడా పెట్టారు . ఇక రీసెంట్ గా మంచు మనోజ్, విష్ణు మధ్య ఆస్తి గొడవలు, పోలీస్ కేసులు, చూస్తునే ఉన్నాం. ఇలా మంచు ఫ్యామిలీ అంటే టాలీవుడ్ లో వివాదాలకు కేరాఫ్ అడ్రస్ గా ఉన్నారు. మొదటి నుంచి మోహన్ బాబుకి కోపం ఎక్కువ అని టాలీవుడ్ అంత తెలుసు. కొన్ని విషయాలు ముఖం మీదనే చెప్పెయ్యడం, ఆవేశంతో ఊగిపోవడం, చిరంజీవితో గొడవలు ఇలా చెప్పడానికి ఆయన గురించి చాలా ఉన్నాయి. అయితే మోహన్ బాబు ఓ సారి టాలీవుడ్ లో సౌమ్యుడిగా పేరున్న సీనియర్ హీరో, క్యారెక్టర్ ఆర్టిస్ట్ మురళీ మోహన్ తో కూడా గొడవపడ్డాడని మీకు తెలుసా? మురళీమోహన్, మోహన్ బాబు చాలా క్లోజ్ గా ఉంటారు, బావా.. బావా అని పిలుచుకుంటుంటారు. అయితే ఓ సందర్భంలో మాత్రం మాట మాట పెరిగి కాలర్ పట్టుకునే వరకూ వచ్చిందట. ఓ సారి సెలబ్రిటీ క్రికెట్ లీగ్ జరపాలని నిర్ణయించుకున్నారట మా టీమ. అప్పుడు మా అధ్యక్షుడిగా మురళీ మోహన్ ఉన్నారు. అప్పటికి మోహన్ బాబు వారసులు విష్ణు, మనోజు ఇండస్ట్రీకి రాలేదు. అయితే ఈ మ్యాచ్ లో విష్ణు, మనోజ్ లు కూడా ఆడాలని మోహన్ బాబు అన్నారట. కాని దానికి మురళీ మోహన్ ఒప్పుకోలేదు. ఇది ఇండస్ట్రీలో ఉన్నవారు ఆడేది. మీఇద్దరు కొడుకులు ఇండస్ట్రీలోకి రాలేదు కదా అని అన్నారట. మోహన్ బాబు వెంటనే కుదరు ఆడాల్సిందే. అవన్నీ నాకు తెలియవు అని సీరియస్ అయ్యారు. సౌమ్యుడిగా పేరున్నము రళీమోహన్ కు కూడా కోపం వచ్చింది. ఇద్దరు మాట మాట అనుకుని కాలర్ పట్టుకునేవరకూ వెళ్లిందట విషయం. మోహన్ బాబు చొక్క పట్టుకుని గెట్ అవుట్ అన్నారట మురళీ మోహన్. ఈ విషయాన్ని మురళీ మోహన్ ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. ఆతరువాత కొన్ని రోజులకు దాసరి నారాయణ రావు కూతురు పెళ్ళికి వెళ్ళి వస్తూ..ఫ్లైట్ లో ఇద్దరి మధ్య మాటలు కలిశాయని ఆయన అన్నారు. మోహన్ బాబు నా దగ్గరకు వచ్చి సారి బావ.. అని చేయి పట్టుకుని అడిగారు. నేను కూడా సారి చెప్పి.. ఇవన్నీ మామూలే అని నవ్వుకుంటూ మాట్లాడాము అని మురళీ మోహన్ అన్నారు. మోహన్ బాబు కోపిష్టి అని అంతా అంటారు కాని.. మనసు మాత్రం చాలా మంచిది అన్నారు మురళీమోహన్.

# కొత్త కారు కొన్న ఏ.ఆర్.రెహమాన్ కాస్ట్ ఎంతో తెలుసా




సంగీత దర్శకుడు, గాయకుడు, గీత రచయిత, సంగీతకారుడు, ఇలా మల్టీ టాలెంట్ తో ఆస్కార్ రేంజ్ కు వెళ్ళిన వ్యక్తి ఏ.ఆర్. రెహమాన్. భారతీయ సినిమాతో పాటు ప్రపంచ సినిమాలో కూడా పేరు గాంచిన వ్యక్తి. ఇండియాన్ సినిమాతో పాటు అంతర్జాతీయ సినిమాల్లో అడుగుపెట్టారు రెహమాన్.ఒక సినిమాకి ఏ.ఆర్. రెహమాన్ సంగీతం అందిస్తున్నారంటే ఆ పాట మాత్రమే కాదు, సినిమా కూడా సూపర్ డూపర్ హిట్ అవుతుందని చాలా మంది దర్శకులు, నిర్మాతలు నమ్ముతారు. 'రోజా' సినిమా నుండి 'థగ్ లైఫ్' సినిమా వరకు ఎన్నో సినిమాలకు సంగీతం అందించారు. భార్యతో విడిపోతున్నట్లు ప్రకటించి పెద్ద వివాదాన్ని సృష్టించారు. జూన్ 5న విడుదల కానున్న థగ్ లైఫ్ సినిమాకి ఏ.ఆర్. రెహమాన్ సంగీతం అందించారు.ఈ సినిమాలోని 'జింగుచా' అనే పాట, మొదటి సింగిల్ ట్రాక్‌గా విడుదలై సోషల్ మీడియాలో అభిమానుల నుండి మంచి ఆదరణ పొందింది. కొద్ది రోజుల క్రితం, తమిళ నూతన సంవత్సర వేడుకల సందర్భంగా తమిళ భాషకు ఒక స్మారక చిహ్నాన్ని నిర్మించనున్నట్లు రెహమాన్ ప్రకటించారు. తమిళ భాషపై అంత ఇష్టం కలిగిన వ్యక్తి ఏఆర్ రెహమాన్.

తాజాగా రెహమాన్ తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక ఫోటోను పోస్ట్ చేశారు. ఈ పోస్ట్ లో కొత్త కారుతో ఆయన కనిపించార. కొత్త ఎలక్ట్రిక్ కారును తను కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు. ఎరుపు రంగులో ఉన్న ఈ కారు ధర 30 లక్షల వరకు ఉంటుందని అంచనా.

# నేనే అమ్మాయినైతే కమల్ హాసన్ ని ప్రేమించి పెళ్లిచేసుకుంటా

## – స్టార్ హీరో



కన్నడ సూపర్ స్టార్ శివరాజ్ కుమార్ గురించి తెలుగు ప్రేక్షకులకు పరిచయం అక్కర్లేదు. ఇప్పటి వరకు తెలుగులో సినిమా చేయకపోయినా డబ్బింగ్, రీమేక్ చిత్రాలతో ఆయన ఇక్కడ మంచి గుర్తింపు పొందారు. రజినీకాంత్ జైలర్ సినిమాలో ఆయన ఏ ఎంట్రీ నెక్స్ట్ లెవెల్ అని చెప్పాలి. అయితే శివరాజ్ కుమార్, రియల్ స్టార్ ఉపేంద్ర కలిసి నటించిన మోస్ట్ అవైటెడ్ మూవీ '45' రిలీజ్ కి రెడీ అవుతోంది. ఆగస్టు 15న పాన్ ఇండియా లెవెల్లో దీన్ని రిలీజ్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ సినిమాతో ప్రముఖ సంగీత దర్శకుడు అర్జున్ జాన్య దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈ చిత్రాన్ని ఎస్పీ స్వరాజ్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. రీసెంట్ గానే చెన్నైలోని పీవీఆర్ సత్యం థియేటర్‌లో ఈ చిత్ర తమిళ టీజర్‌ను విడుదల చేశారు. ఈ ఈవెంట్‌లో హీరోలు శివరాజ్ కుమార్, ఉపేంద్రతో పాటు దర్శకుడు అర్జున్ జాన్య, నిర్మాత రమేష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శివరాజ్ కుమార్ మాట్లాడుతూ చేసిన కామెంట్స్ ఫుల్ వైరల్ గా మారాయి.ఆయన మాట్లాడుతూ.. చెన్నై తన జీవితానికి చాలా స్పెషల్ ప్లేస్ అని చెప్పుకొచ్చారు. తాను ఇక్కడే పుట్టాను, పెరిగాను, చదివాను అని తెలిపారు. తనకొచ్చిన మొదటి అవకాశం ఇక్కడి నుంచే అని.. ఎన్నో మధుర జ్ఞాపకాలు ఈ నగరంతో ఉన్నాయని చెప్పుకొచ్చారు. తాను ఎప్పుడూ హీరో కావాలని కోరుకోలేదని, తనకు హీరో అంటే కమలహాసన్, అమితాబ్ బచ్చన్ లాంటి వాళ్లే అని, వాళ్లే తన ఫేవరెట్స్ అని చెప్పారు.ముఖ్యంగా కమలహాసన్ గురించి మాట్లాడుతూ, "ఆయనంటే నాకు ఎంత ఇష్టం అంటే, నేను అమ్మాయినైతే ఆయనను ప్రేమించి పెళ్లి చేసుకునేవాడిని" అని హాస్యంగా వ్యాఖ్యానించారు. అంతే కాకుండా నటుడిగా ఎన్నో విజయాలు, అపజయాలను ఎదుర్కొన్నానని వెల్లడించారు. కానీ వాటిని ఎప్పుడూ తలకెక్కించుకోలేదని.. జీవితంలో పెద్ద సవాళ్లు ఎదురయ్యాయని వాపోయారు. తల సర్జరీ, క్యాన్సర్ వంటి అనుభవాలనూ దాటి వచ్చానని చెప్పారు.

# ఆకట్టుకునేలా జింఖానా మూవీ ట్రైలర్



తెలుగువారి ముందుకు 'ప్రేమలు' చిత్రంతో వచ్చాడు నస్లెన్ అతని తాజా చిత్రం 'అలప్పుళ జింఖానా' మలయాళంలో చక్కని విజయాన్ని అందుకుంది. 'ప్రేమలు'కు తెలుగులో లభించిన ఆదరణను దృష్టి పెట్టుకుని నస్లెన్ లేటెస్ట్ మూవీని 'జింఖానా' ఎరుతో విడుదల చేయబోతున్నారు. ఈ స్పోర్ట్స్ యాక్షన్ ఎంటర్ టైనర్ లో లుక్మాన్ అవరన్, గణపతి, బేబీ జీన్, సందీప్ ప్రదీప్, ఫ్రాంకో ఫ్రాన్సిస్, శివ హరిహరన్ ఇతర కీలక పాత్రలను పోషించారు. ఖలీద్ రహ్మాన్ దర్శకత్వంలో దీనిని ప్లాన్ బి మోషన్ పిక్చర్స్, రీలిస్టిక్ స్టూడియోస్ బ్యానర్స్ నిర్మించారు.ఏప్రిల్ 25న తెలుగులో విడుదల కాబోతున్న 'జింఖానా' మూవీ ట్రైలర్ ను ప్రముఖ దర్శకుడు అనిల్ రావిపూడి శనివారం విడుదల చేశారు. బాక్సింగ్ నేర్చుకునేందుక సిద్ధపడ్డ కొద్ది మంది కుర్రాళ్ళ కథ ఇది. బాక్సింగ్ ను సరదాగా నేర్చుకోవాలనుకున్న వీరి జీవితాలను ఆ క్రీడ ఎలా మార్చేసిందన్నదే కథ. బాక్సింగ్ అంటే కేవలం పంచ్ లు ఇవ్వడం కాదు... క్రమశిక్షణ కూడా అనేది వారు తెలుసుకుంటారు. సరదాగా మొదలెట్టిన బాక్సింగ్ క్లాసెస్ వారి జీవితాలను ఊహించని మలుపులు తిరుగుతుంది. అవేమిటనేది తెర మీద చూడాల్సిందే అంటున్నారు దృకుడు ఖలీద్ రహ్మాన్. విష్ణు విజయ్ సంగీతాన్ని అందించగా, జిమ్షీ ఖలీద్ సినిమాటోగ్రఫీ విజువల్ ట్రీట్ గా ఉండబోతోందని ఖలీద్ తెలిపారు.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861